

కృష్ణకిషోర్ ప్రొడక్షన్స్
మమత
కథ, నిర్మాత
కె.సి. శేఖర్
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం
పి. చంద్రశేఖరరెడ్డి B.A.
పాటలు: ఆత్రేయ, అప్పలాచార్య
సంగీతం కె.వి. మహదేవన్
సెప్టెంబర్
6
విడుదల!
శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్
జయలక్ష్మి పిక్చర్స్
మూవీలాండ్ మూవీస్

జ్యోతి
సెప్టెంబరు 1973
సచిత్ర మాస పత్రిక సంపుటి 11; సంచిక 8.

విషయ సూచిక

ముఖచిత్రం ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్‌వారి 'పల్లెటూరి బావ' లో నాగేశ్వరరావు, లక్ష్మి

సంస్థాపకులు — శ్రీ శే. వి. వి. రాఘవయ్య
మేనేజింగ్ ఎడిటర్ — శ్రీమతి వి. లీలావతి రాఘవయ్య

చిరునామా జ్యోతి, 7 A శివాజీ స్ట్రీట్, టి. నగర్, మద్రాసు-17
సంవత్సరం చందా రు 12/-, (ప్రత్యేక సంచికతోసహా) రు 15/-

బ్రతుకు బాటను పూలబాటగా మార్చుకుని జీవితాలకు ఒక లక్ష్యం సమన్వయంతో
సిద్ధింప చేయాలని ఆకాంక్షించిన జీవితాలకు అడుగడుగునా అడ్డుతగిలే నేటి
సామాజిక వ్యవస్థను సమూలంగా తుడిచి పెట్టె యాత్రికి





జయప్రద ఆర్ట్ పిక్చర్స్

గాంధీ పుట్టిన దేశం

కథ Dr ప్రభాకరరెడ్డి MBBS స్క్రీన్‌ప్లే దర్శకత్వం పి. లక్ష్మీదీపక్

మాటలు మల్లిపట్లసూరి సంగీతం కోదండపాణి ఫోటోగ్రఫీ

KE 9

తొలిమాట

పెరిగే ధరల గురించి ఎందరో ఎన్నో విధాలుగా గగ్గోలు పెట్టడం జరుగుతోంది. గోలతోపాటు ధరలూ పెరిగిపోవడమూ జరుగుతోంది. నూనె, బెల్లం, చింతపండూ వగైరా నిత్యావసరాల పెరిగే ధరలు సామాన్య మానవుడి జీవితాన్ని ఎలా కాటు వేస్తున్నాయో మనందరికీ తెలిసున్న విషయమే. మాకు సంబంధించినంతవరకూ ధరల పెరుగుదల విషయంగా ఒక చిన్న ఉదాహరణ- జ్యోతి ఖరీదు రూపాయి చేసిన సంవత్సరంలో పత్రికలకు వాడే మ్యాప్‌ప్రింటు ధర రీము పదమూడు రూపాయలుండేది. ఇప్పుడది రీము ఇరవై అయిదు రూపాయలుందట. ఇంకా పెంచబోతున్నామని ప్రభుత్వం సెలవిస్తోంది. పెరిగే ధరలతో దినమొక యుగంలా కాలంగడుపుతున్న సామాన్య మానవుడికి మేం పంచి ఇచ్చే సానుభూతిలో కొంతభాగం మేమూ తీసుకోవాల మరి!

మొగుడు లేక నిస్సహాయంగా మోడువారిపోయే ఆడబ్రతుక్కి తోడుగా నిలబడే మొగాడొక్కడూ లేకపోయినా ఉద్దేవా చేసి, కట్టడిపెట్టి సంకెలు వేయడానికి, గుంపుగా కాకుల్లా పొడవడానికి, చుట్టూచేరి లొట్టలు వేయడానికి బోలెడంతమంది మగాళ్ళు, జాలిచూపించే నెపంతో ఆడదాని హృదయంలో [illegible] రేపే మగాళ్ళు, నిజాన్ని చెప్పినా నమ్మక ఆడది గనుక అబద్ధమే ఆడి వుంటుందని రంకువేసే మగాళ్ళు - రసవత్తరమైన ఘట్టాన్ని చేరుకొన్న "మరో ప్రేమకథ" సీరియల్‌లో [illegible] అనుభవించిన ఒక యువతి ఆక్రోశం ఇది. చూ పే. 43

[illegible]

ప్రేమ కథ సీరియల్ మాకు ఎంతగానో నచ్చింది. అమ్మ మనస్సు కథ మా కందించిన, వాసిరెడ్డి సీతాదేవిగార్కి మా ధన్యవాదములు.

—కందిగట్ల ప్రభాకర్,
మరియు మిత్రులు
జనగాం.

పద్మశ్రీ యన్. టి. ఆర్. కృష్ణ ముఖ చిత్రంతో ఆగస్టునెల జ్యోతి సంచిక చూడ ముచ్చటగా యున్నది. ప్రతి నెలా ముఖ చిత్రం ఇంత అందంగా వుంటే చాలా బాగుంటుంది. విజయనిర్మల దర్శకి విజయం ఇంటర్వ్యూ బాగుంది.

—యస్. యస్. రాజు,
కోడూరుపాడు.

చాలా కాలంగా నేను మీ 'జ్యోతి'ని చదువుతున్నాను. కథలు, సీరియల్స్‌లో మీ ఎన్నిక బాగుంటుంది. కవితలు, కనీసం మూడైనా యికనుంచీ ప్రచురిస్తారను కుంటాను. కార్టూన్ల విషయానికొస్తే మీ ఎన్నిక చాలా వరస్ట్ అని చెప్పాలి.

—కృష్ణమోహన్,
తిరుపతి.

నోటీసు

ఆంధ్రప్రదేశ్ పోలీస్ వెల్‌ఫేర్ ఫండ్ రాఫిల్

25-3-1973 తేదిన నిర్ణయింపబడిన పై రాఫిల్ డ్రా తేదీని అనివార్య కారణాలవల్ల 31-3-1974 వరకు వాయిదా వేయడమైనది.

25-3-73 డ్రా తేదీకి ఉద్దేశింపబడిన అన్ని టిక్కెట్లు ది. 31-3-1974 న జరిగే డ్రాకు చెల్లుబడి జరుగును.

ఆంధ్రప్రదేశ్ పోలీస్ వెల్‌ఫేర్ ఫండ్
రాఫిల్ కమిటీ



ఉత్తరాలు

ఆగస్టు నెల జ్యోతి 78వ పేజీలోని మూగ కార్టూనుకు, 108 పేజీలో వ్యాఖ్య మమ్మల్ని కడుపుబ్బ నవ్వించిందండి. వ్యాఖ్య చదవక ముందు ఈ మూగ కార్టూన్‌ను అర్థం చేసుకోలేక మహా ఇదయిపోయాం. వ్యాఖ్య చదివింతర్వాత నవ్వాపుకోలేదంటే నమ్మండి.

—యస్. కిషన్‌రావు,
పోచంపాడు ప్రాజెక్టు.

నటరత్న శ్రీ ఎన్. టి. రామారావు కృష్ణగార్లతో 'దేవుడు చేసిన మనుషులు' ముఖ చిత్రంతో బాపుంది. వాసిరెడ్డి సీతా దేవిగారి 'అమ్మ మనస్సు'లో ఒకో తల్లి ప్రేమ బిడ్డలపై ఎలా వుంటుందో - తల్లి ప్రేమ ఏమైనా చేయగలదని, చాలా మంచిగా వ్రాసారు రచయిత్రి మీ పత్రిక ద్వారా నా అభినందనలు తెలుపండి "జ్యోతి"లోని ప్రతి అక్షరం వెలుగును చూపాలి. నెల నెలాభివృద్ధి కాంక్షిస్తూ.

—పూతి ఇల్లపరెడ్డి,
వాల్తేరు.

ఆగస్టు జ్యోతిలో 78వ పేజీలో వున్న కార్టూనుకు వ్యాఖ్య 108వ పేజీలో అడుగున వేశారు ఇది మంచి సస్పెన్సులా ఉంది. "జ్యోతి" ముందు ముందు మంచి మంచి కథలూ కార్టూనులతో పాఠకులకు కటిక చీకటిలో కాంతిరేఖలా కానరావాలని ఆశిస్తున్నాను.

—పెన్నెట్టి సత్యనారాయణ,
గోపాలపట్టణం.

ఆకర్షణీయమైన ముఖ చిత్రంతో ఆగస్టు నెల 'జ్యోతి' విశేష ఆంధ్ర జనావళి హృదయాల్ని ఆకట్టుకొంది. చలసాని గారి కబుర్లు ఈసారి సంచికకే ఒక హైలైట్

—కె. వి. యస్. విద్యాసాగర్,
—వంగారెడ్డి,

ఆంధ్రుల అభిమాన అగ్ర శ్రేణినటుల (ఆగస్టు 78) ముఖ చిత్రముతో వెలువడిన జ్యోతి ఆకర్షణీయముగా యున్నది. మీ 'తొలిమాట'లోని రాజకీయనాయకుల స్వార్థ చింతన గురించి మీ ఆవేదన నన్నెంతో కలచి వేసినది, వాసిరెడ్డి సీతా దేవిగారు అమ్మమనసు నవనీతమని, క్రొవ్వొత్తియని నిరూపించారు.

—కె. సోమయ్య,
గురజాల

ఆగస్టు 'జ్యోతి' యన్. టి రామారావు, కృష్ణ వీరిద్దరి ముఖ చిత్రంతో ఎంతో ఆకర్షణీయంగా వుంది. మరో

దీపావళి ప్రత్యేక సంచిక

1973

హితశ్రీ, ద్విభాష్యం రాజేశ్వరరావు, భమిడిపాటి రామగోపాలం, కామ్మూరి వేణుగోపాలరావు, యం రామకోటి, శీలా వీర్రాజు, ఆరుద్ర, పురాణం సుబ్రహ్మణ్యశర్మ, మధురాంతకం రాజారాం, పోలాప్రగడ సత్యనారాయణ, ఆదివిష్ణు, డి. కామేశ్వరి, ద్వివేదుల విశాలాక్షి, వాసిరెడ్డి సీతాదేవి, బీనాదేవి, పవని నిర్మల ప్రభావతి, మాదిరెడ్డి సులోచన, ఐ.వి యస్. అచ్యుతవల్లి, సి ఆనందారామం, కె రామలక్ష్మిల రచనలతో, మీ అభిరుచుల కనుగుణమైన మరెన్నో ఆకర్షణలతో జ్యోతి దీపావళి ప్రత్యేక సంచిక వేగంగా తయారవుతోంది.

దీపావళి పండుగకు ముందే మీ చేతుల నలంకరించే ఈ ప్రత్యేక సంచిక ముఖచిత్రం ఆకర్షణీయమైన రంగులతో చిత్రించినవారు ప్రముఖ చిత్రకారులు బాపు

మామూలు సైజుకు రెట్టింపు
సైజులో రెండు వందల పేజీ
లతో వెలువడే ఈ ప్రత్యేక
సంచిక వెల 4 రూపాయలు.

ప్రజ్వరిల్లు

రామా చంద్రమౌళి

దిగంతాలు దద్దరిల్లేలా భీకర శంఖారావంతో
ప్రచండ రూపంలా, ప్రభంజనంలా
ఉరుములా, ఉప్పెనలా చొచ్చుకుపోతుంది క్రొత్త తరమని కలలుగన్నాను.
కాని – నిర్వీర్యతని నింపుకున్న ఈ నాగరికతని పూసుకుని
గుడ్డెద్దు చేనులో పడినట్లు వేస్తోంది వికృతంగా అంటె
నివురు కప్పుకున్న ఈ నిప్పు – తిరిగి
ప్రజ్వలితమౌతుందా – ఆరిపోయి బూడిదగా మిగులుతుందా? సందిగ్ధం
గమ్యంలేక   గమనశీలతను కోల్పోతున్న ఈ తరం
స్థానికంగా అక్కడక్కడే పొర్లుతూ
వెకిలిగా, వెర్రిగా వెర్రి తలలు వేస్తున్నది—చరమ గీతిలా
ఈ స్తబ్దతని విడిచి చరులనొరుసుకుంటూ
హోరెత్తి సంచలితమై సజీవ చైతన్యంతో రాగ స్రవంతియై
దిక్కులు పిక్కటిల్లేట్లు ఉరకాలి
చేతులు ముడుచుకుంటూ రేపటి గురించి కలలుగనే ఆశావాదం ఒట్టి నిర్వీర్యత
ఎప్పుడో — ఎక్కడో శుక్తిలో ముక్తావళి దొరుకుతుందని
చేతులు చాచి కూర్చోవడం నిస్సత్తువ
స్వశక్తితో సాగర గర్భాంతరాలను ఛేదించి, శోధించి
రత్నరాసులను పొందే ధీరతని ఉద్దీపించుకో లోపల
ఒగరుస్తూ అర్ధ సుషుప్తిలో తూగుతున్న ఈ మత్తుని వదిలి
ఆవలించి, [illegible]ని ఝళిపించి
అంతర్జ్వాలా ప్రభవంతో ఆరని నెగడువి కావాలి
చీకటిలో కూర్చుని నిరాకారంగా
కన్నుల్లో నిశిధారలను ఒత్తించుకోవడంమాని
ఒళ్ళంతా రక్తజీరలను పులుముకుని మండడం నేర్చుకో
నిశిని సానబట్టి సాంద్రమయూఖాలను సమీకరించి
కాలరాత్రిపై కాంతి మలాము చెయ్యి
ఏ శక్తికో వాహకం కావాలనే తత్వాన్ని వదిలి
స్వయం ప్రకాశితమై అగ్నిలా ప్రజ్వరిల్లు.


ఆనంద
గీతమ్
వి.ఎ.కె.
రంగారావు

ప్రభూ!

శిలయందు, సుందర సైకత స్థలియందు, మనోహర పరిమళాన్వితమైన సుమ మందు మలయానిల లాలితమైన వనియందు, గతస్మృతి రాగాంకితమై సురుచిరమైన యేకాంతమునందు, విర్సర శబ్ద సందోహముతో ఘూర్ణిల్లు జన సమూహమునందు, వెచ్చని వేదన కలిగించు వెన్నెలయందు, ఏదో తాపము తలపునకు దెచ్చు గ్రీష్మ భానుని వేడిమియందు, అకాల వర్షజనిత ఝరీ ప్రవాహమునందు, నిర్మలోదక పూరిత మైన విశ్వాల సరోవరమునందు నీ రూపమే తోచు.

మోహనా!

కలను, నిదురను, జాగ్రదవస్థను - తలచినను, తలపకున్నను, నీ గాథ వశీ కృతాంగ తేలలో విరామ చిహ్నములైన చిక్కని నిట్టూర్పులే మదిని కలతపెట్టు

స్వామీ!

జుంటి తేనియనైనా, మధిరనైనా, ఇక్షురసమునైనా, శర్కరా కలశమునైనా అనిమిషేంద్రుని అమృతమ్మునైనా నీ పెదవుల రాగమే చవులూరించు.

మాధవా!

ఏ పేరు నుడివినా, యే నామము తలచినా, యెవని స్మరించినా అది నీ దేయను భ్రాంతితో యెడద పులకించు.

గోపాలా!

మయూర పింఛములో, మందార పుష్ప మృదు గర్భములో, నదుల అలలపై వడిలో తిరిగే సుడిలో నీ కన్నులే కనిపించు.

వనమాలి!

మింట వెలిగే తారల జిలుగు **చంద్రిక**నాస్వాదించు చకోరముల, **వెండి దారాలుగా కురిసే వర్షధారల తెలి కాంతులలో నీ చిరునగవుల సుమ వింతలేవలుకరించు.**

మురారీ!

శార్దూల శ్రేష్ఠముల క్రౌర్యపు గోళ్ళల్లో నీ మృదుపంజి గోటులే తోచించు.

మురళీధరా!

అమని కోకిలల మంజుల గానములలో, లాయంచల కూజితములో, మానవ వీణియందు నిత్యము నీకై వలుకు లాలన రాగాలాపనలలో నీ వంశీనాదమే ప్రతి

ధ్వనించు సంధ్యారుణుని అరుణిమలో నీ చెక్కిలి రంగు భాసించు అల్లిబిల్లిగా అల్లుకు నోయిన మాలతీ-మాధవీ లతల తొంపములలో నీ కోరిక బిగి తెలియు వనరాజాం క్రౌర్యములో నీ తమికి విలువ చెలగు

ఎటు చూచినా, యేది వినినా, యేమి తలచినా, యేమని అనినా నీవే!


ప్రియా!


ఈ తీయని బాధ యెంతని సహించగలను!

ఒక క్షణము, ఒకే ఒక్క క్షణము ఆ తేనెకోత నుండి [illegible]ది దీర్ఘకామనలకు నీవు లేని ప్రదేశము చూపు నిన్ను తలపించని భావము యీ మనసులో కలిగించు, నీ నామము ధ్వనించని శబ్దము వినిపించు

అది నీకూ సాధ్యముకానిచో సర్వకాల సర్వావస్థలయందును సన్నెదబాయకయే, నా చెంతనే, నా యందే నిలువుము నా వాంఛావల్లరిలో వికసింపుము నా లోని కోర్కెవే నీవై పొమ్ము! నాకీ విముక్తినిమ్ము!

బొమ్మల్లో తేడాలు చూడండి





1. గోడమీద క్యాలెండరు లేదు, 2. ఫోటోలో అమ్మాయి కన్ను మూసుకొంది. 3. కోటుకి జేబు లేదు 4. అమ్మాయి జడలో పువ్వులు లేవు 5. అమ్మాయి పమిటకు బోర్డరు లేదు 6. తలుపుకి గడ లేదు.



మహా మనిషి

కె. రామలక్ష్మి

(గత సంచిక తరువాయి)

"రావుగారికి సంగతి తెలిస్తే తప్పక ఓ దారి చూస్తారు. వారు తెలిసి ఎవరికీ అన్యాయం చేస్తారనుకోను. అందుకే నేను స్వర్ణముఖిని చూడాలను కుంటున్నాను" అంది.

"ఎందుకు ఆమెని చూట్టం."

"తన పిల్లవాడిని గురించి చెప్తే ఆమెకో ఏ మాత్రం మాతృ హృదయం వున్నా కొంచెం మేల్కొందా?" అడిగింది వసంత.

స్వామీజీ లాభంలేదన్నట్టు తలూపారు. మన ఆశ్రమంలో యింతమంది అనాథలు వుండే వారా? నువ్వనుకుంటున్న మాతృ హృదయం అందరాద వాళ్ళకి వుంటే!" ఆలోచనలో పడింది వసంత.

అవును. తల్లులకి ప్రాణం వుంటే యింత మంది అనాథలకి తావెక్కడ వుంటుంది. అందరూ తల్లి ఒడిలో ఒదిగి వుండరా. నిట్టూర్చింది వసంత.

"ఆలోచించుకో వసంతా, రావుగారి తల్లికోసం, తల్లి లేని రావుగారి పిల్లల

సీరియల్

కోసం నువ్వు ఆలోచించకు. నీ కోసం ఆలోచించుకో. ఇంతటి చరిత్రకల వ్యక్తి మారిపోతాడా? మారినా ఎన్నాళ్ళలా నిలబడ కల్గుతాడు?"

"మీరు రావుగారితో మాట్లాడుతారు కదా సాయంత్రం. ఆ తరవాత ఆయన వ్యక్తిత్వం ఎలాంటిదో చెప్పండి స్వామీజీ. నేనుమటుకు – ఒకటే చెప్ప దల్చుకున్నాను. ఈ సూర్యం భవిష్యత్తు ఏమిటి? తేలితేగాని పెళ్ళి చేసుకోను. ఒక వేళ...." ఆగింది వసంత.

"రావుగారు వీడు తన కొడుకు కాదంటే?"

"చూస్తే—ఎప్పుడూ చూసేటట్టుకాదు. స్వర్ణముఖి కొడుకని తెలిశాక చూస్తే వీడిని గుర్తించకుండా వుండడం అసంభవం. అప్పుడు వీడెవడో తెలియదు అంటే..." ఆగింది వసంత.

"అంటే? అప్పుడు?" ప్రశ్నించాడు

"ఇప్పుడిక వారికీ నాకూ సంబంధం వుండదు స్వామీజీ. సూర్యంతో పాటు నేనూ యీ అనాథ శరణాలయంలోనే తలదాచుకుంటాను." వస్తూన్న దుఃఖాన్ని దిగమింగుకుంటూ తోటలోకి గబగబ నడిచి వెళ్ళిపోయింది వసంత.

స్వామీజీ వసంతకేసి చూస్తూ వుండిపోయాడు.

వసంత తోటలోకి వెళ్ళి ఒక సిమెంటు అరుగుమీద కూర్చుంది.

దూరంలో పరుగులు పెట్టి పిల్లలు ఆడుకుంటున్నారు. వారితో కలిసిపోయి కేకలు వేస్తూ ఆడుతున్నాడు సూర్యం. వాడిని చూస్తే వసంత మనస్సు జాలితో బాధతో తెలియని ఆప్యాయతతో నిండిపోయింది.

"ఇంత హాయిగా వుండగలిగిన వాడు, అక్కడ ఎంత క్రుంగిపోయి బ్రతుకుతున్నాడో" అన్నది జ్ఞాపకం వచ్చింది వసంతకి.

'తప్పదు. వాడి భవిష్యత్తుకీ – నా సుఖానికీ ముడి పడి వుంది. అది తేలితేనే గాని నాకు లక్ష్యం అయే స్వర్గంలో చోటుకి అర్హత లభించదు. ఈ విషయంలో ఎవరితో ఘర్షణ వచ్చినా నేను ఎదుర్కోక తప్పదు' అని తన నిర్ణయాన్ని తిరిగి దృఢపరుచుకుంటూ, ధైర్యం తెచ్చుకుని ఆడుకుంటున్న పిల్లలకేసి నడిచింది.

వసంత రాకతో ఆట ఆగింది.

"ఏం ఆగిపోయారు ఆడండి," అంటూ వారితోపాటు తనూ ఆటల్లో మునిగిపోయింది. ఎటు చూస్తున్నా, ఏం ఆడుతున్నా .... సూర్యం కళ్ళు వసంత మీదా, వసంత కళ్ళు సూర్యం మీదా వుంటున్నాయి ఇద్దరికీ ఇద్దరిమీదా ఏదో ఆకర్షణ. అప్పుడు వసంత సూర్యం యిలా రా, అంటూ సిమెంటు బెంచిమీద కూర్చుంది.

వాడు కొంచెం దూరంలో నిలబడ్డాడు. పరుగెత్తి ఆడడేమో ఆయాసపడుతున్నాడు. ముఖం మీద చెమటలు

పోశాయి. అపలే యిష్టం వచ్చి నట్టుండే వాడి ఉంగరాల జుట్టు ముఖంమీద పడి - నుదురంతా కప్పేసింది. మాసివున్న బట్టల్లో కూడా వాడు అందంగా వున్నాడు.

"ఏడికెక్కడ బాగుందా?" అంది వాడి చెయ్యి అందుకుని తన పక్కనే కూర్చో పెట్టుకుంటూ.

బాగుందన్నట్టు తలూపాడు.

"ఇంటాయన యిక్కడే?" అడిగింది.

కొంచెం ఆలోచించాడు వాడు

"అమ్మా నాన్న వున్న వాళ్ళెక్కడ వుండరన్నారు." అన్నాడు.

"ఎవరు చెప్పారు?"

"అదిగో వాళ్ళే" అంటూ ఆడుతున్న పిల్లల్ని చూపెట్టాడు.

వసంతకి ఏమి చెప్పాలో తెలియలేదు.

"మా అమ్మ ఒప్పుకోదు. నాన్న కొడతాడు నేను పెద్దయ్యాక పారిపోతాను" అన్నాడు సూర్యం గర్వంగా.

"పారిపోవడం ఎందుకు?" ఆశ్చర్యంగా అడిగింది

"నేనక్కడ ఉండను." గట్టిగా అన్నాడు.

వాడిని దగ్గరగా తీసుకుంది వసంత. వాడికి ధైర్యం చెప్పాలనిపించింది.

"చూడు సూర్యం, నువ్వలా పారిపో కూడదు. నీకు చదువు సంధ్యలు చెప్పించి పెద్దవాడిని చేసే ఏర్పాటు చేస్తాను. నిన్ను ఎంతో ప్రేమతో పట్నంలో వుంచి పెంచే తల్లిని చూస్తాను వుంటావా?" అడిగింది.

"నన్నుంచు కొంటారా?" అనుమానంగా అడిగాడు.

"ఎందుకు ఉంచుకోరు. ఎంతో ప్రేమతో కన్న కొడుకులా చూసుకుంటారు నీ కిష్టమేనా?"

అప్రయత్నంగా వాడి చెయ్యి నోటి దగ్గరికిపోయింది. నెమ్మదిగా గోళ్ళుకొరకడం ప్రారంభించాడు. "నువ్వే చూస్తూ ఉండు. అన్నీ ఏర్పాట్లు చేసిగాని నిన్ను నేను వదలను. ఇది నా ఒట్టు" అంటూ వాడి చిన్న చేయి విప్పి తన చేయి వేసింది.


వాడా చేయి గట్టిగా పట్టుకున్నాడు. ఆ స్పర్శలో ఎంతో నమ్మకం, ఎంతో ఆనందం కనిపించింది వసంతకి.

"నువ్వు ఆడుకో. నేను రేపు వెళ్ళి [illegible] మీ నాన్నతో మాట్లాడి మళ్ళీ వచ్చేద్దాం" అంటూ వాడిని పంపించేసింది.

చాలాసేపు అక్కడే కూర్చుంది వసంత. ఎండ బాగా తగ్గింది అయినా చెట్ల నీడన చల్లగా వుంది. గాలి జోరుగా వీస్తుంది.

"సాయంత్రం రావుగారొచ్చాక గాని మా ఆలోచన అంతటికి అంతు వుండదు" అనుకుంది. 'ప్రేమకి కూడా బలం అయిన బాధ్యతలు వుంటాయి. వాటిని ఎదుర్కొని పరిష్కరించుకోకపోతే - అవి జీవితాంతం కృంగదీస్తాయి. అటువంటి బాధ్యతే యీ సూర్యం' అనుకుంది.

శేషం



రావుగారికి కుర్రవాడు తన వాడని చెప్తే ఏమంటారు? అసలు నమ్మగలరా." ఒప్పుకుంటారా? వాడికీ మన పెళ్ళికీ ఏమిటి సంబంధం అని తేలికగా తోసేస్తే ఒక దాని వెనక ఒకటి—వాన రాక ముందు చెలరేగే యీసళ్ళలా ఆలోచనలు కమ్ముకుంటున్నాయి వసంతని. వాటిని తప్పించుకుని రేపటి తన విజిట్ గురించి ఆలోచించాలని ప్రయత్నించింది వసంత.

రావుగారి [illegible] ఆకట్టుకొని తిప్పుకొన్న ఈ స్వర్ణముఖి ఎలా వుంటుందో అని ఊహించసాగింది

• • •

సాయంత్రం ప్రార్థనా సమయం అయింది ఆశ్రమంలో. పెద్దగా గంట మోగింది. ఎక్కడెక్కడి పిల్లలూ ఖాళీ స్థలంలో బారులు తీర్చి నిలబడుతున్నారు. చూస్తుండగానే ఆశ్రమంలో హాజరయి పోయారు తనను మూసురుకుంటున్న ఆలోచనలను తోసిరాజని వసంత కూడా అక్కడికి నడిచింది. అంతమంది పిల్లలు ఏక కంఠంతో పాడుతుంటే ఆ తోటా, దొడ్డి కూడా పరవశించి వింటున్నాయా అనిపించింది. ప్రార్థన ముగిశాక నెమ్మదిగా బారులు తీర్చి కుర్రవాళ్ళు భోజనశాలకేసి నడుస్తున్నారు.

సరిగ్గా అప్పుడే రావుగారి కారు ఆశ్రమం గేటులోకి ప్రవేశించింది. కారు ఆఫీసుముందు ఆపుతూ, "స్వామీజీ, ఈ పూట అందరికీ వడ్డిస్తారని మామిడి పళ్ళు తెచ్చాము" అన్నాడు- పై మెట్టుమీద నిలబడిన స్వామీజీని చూసి.

"సంతోషం నాయనా, యిప్పుడేపిల్లలు భోజనానికి కూర్చుంటున్నారుకూడా. రా. వచ్చి లోపల కూర్చో" అని రావుగారిని ఆహ్వానించారు స్వామీజీ.

డిక్కీలోని పళ్లబుట్టలను తోటవాళ్లు దింపారు. వాళ్లే వాటిని భోజనశాలకేసి మోసుకుపోయారు.

"వసంత అందరికీ వడ్డిస్తుందిలేదాబాబూ, మనం కూర్చుని మాట్లాడుకుందాం" అంటూ ఆఫీసుగదిలోకి దారితీశారు స్వామీజీ.

రావుగారాయన్ని అనుసరించారు.

కొద్ది క్షణాలపాటు ఆ గదిలో నిశ్శబ్దం తాండవించింది.

చివరికి రావుగారే గొంతు సవరించుకొని "మీకు వసంత చెప్పే వుంటుంది" అన్నారు నెమ్మదిగా.

"చెప్పింది. కాని మీరు చెపితే వినాలని యీ ముసలివాడికి కుతూహలంగా వుంటది. లో తప్పులేదుకదా?" అన్నారు స్వామీజీ, తేలికగా నవ్వేస్తూ.

"స్వామీజీ. మీకు మా కుటుంబం గురించి బాగా తెలిసేవుంటుంది. కాని నాగురించి తెలిసే అవకాశంలేదు, అందుకే నేను ముందు నా గురించి చెప్పాలనుకుంటున్నా. నా భార్య పోయింది. అప్పటినుంచీ మళ్ళీ పెళ్ళిచేసుకోమని నా తల్లి కోరడం సహజమేగాని నేను సుముఖంగా లేను. కారణం ఒకటే. ఎవరైనా నన్ను పెళ్లిచేసుకుంటుకు సిద్ధపడినా అందుక్కారణం నా మీద ప్రేమా, పిల్లలమీద ప్రేమా కాదు. నా కున్న ఆస్తి, అంతస్తు, హోదా. అటువంటి స్త్రీ ఆ యింట్లో ప్రవేశిస్తే అందరికీ మనస్తాపమే మిగులుతుందని భావించిన నేను పెళ్ళి చేసుకోదలచుకోలేదు. కాని" క్రాపు సవరించుకున్నారు రావుగారు.

"చెప్పు. నువ్వు చెప్పదలచుకున్న దంతా విన్నాకగాని నేనేం చెప్పలేను" అని ప్రోత్సహించారు రావుగారిని.

"ఇంట్లో వంటి అమ్మకి తోడు మా చుట్టాల పిల్ల— అందరిళ్ళలోనూ నాకు తగిన పిల్లలున్నారనే గొడవ. పిన్నిటికీ మాటంగా వుండాలని పట్నంలోనే ఎక్కువగా కాలక్షేపం చేయడం ప్రారంభించాను. నేనంటే గౌరవమే కాదు, అభిమానం కూడా వుంది వాళ్ళకు. అందుకే వ్యవసాయం పనులు ఏమీ చెడలేదుగాని కష్టాలు ఎక్కువయ్యాయి. ఎప్పటికప్పుడు వాటిని నా స్నేహితుడు ప్రభాకరరావు చక్కదిద్దుతూనే వున్నాడు. ఆ విషయంలో కూడా నా కు తోడునీడగా పట్నంలో నాకు వ్యాపార రీత్యా యెందరో చాలామంది స్నేహితులున్నారు. అలాంటివారిలో ఒకాయనే నా కొలువులో [illegible] చేరాడు. ఆమె స్నేహమయి. అన్నివిధాలా యింటికి దూరమైన నేను స్నేహమయి అనురాగాభిమానాలలో తలమునకలయ్యాను. పట్నంలో నా వునికికి స్నేహమయే కేంద్రం అయిపోయిందన్నా తప్పులేదు. ఇల్లూ వాకిలీ అన్నీ ఏర్పాటు చేసి నేను అక్కడే వుంటున్నాను. మా

జ్యోతి

ఆఫీసు కార్యక్రమాలకవి క్రింది భాగం ఆఫీసుగా సుబ్బారావు వాడుకాడు. నా జీవితంలో ఈ అధ్యాయం- నా సెక్రటరీకి పూర్తిగా తెలుసు. మీదగ్గిర నేనీవిషయం దాచదలచుకోలేదు. కానీ యథాలాపంగా నేను పల్లెవెళ్ళడం సౌమ్యమూర్తి అయిన వసంతను చూడటం జరక్కపోతే నేనిలా మీదగ్గర కూర్చునిలా నిలబడి నా జీవన క్రమం చెప్పుకోవలసిన పనిలేక పోను. నేను వసంతని చూడగానే ఆకర్షితుడ నయ్యాను. నేను తొలి చూపులో ప్రేమించడం ఏమిటి అందరికీ నవ్వుగా వుండొచ్చు. కాని, వసంతని చూశాక, నా గత జీవితాన్నొకసారికాదు వందసార్లు తిరగేసి చదువుతున్నాను. నా జీవితం అన్ని విధాల అందరి దృష్టిలో పతనం అయింది. నేను వ్యభిచారిని. త్రాగుబోతుని తల్లికి మనశ్శాంతి లేకుండా చేసిన వాడిని. నాకీ పవిత్రమైన రోజా పుష్పంలాంటి వసంతని ప్రేమించే హక్కు లేదనుకున్నాను. కాని మానవ హృదయమే ఆశల పుట్టకదా. వసంతకి దూరం అయినప్పటికీ నా

ముద్రా రాక్షసుడు

1. బారవ (ఆరవ) భారత స్వాతంత్ర్య దినోత్సవము
2. వాత (మాజీ) మంత్రి ముకుందరావు
3. ఒక్కడు మూత్రము (మాత్రము) హాజరయ్యాడు
4. తవ (కవ) కి పులెందరు
5. వెనకబడిన తెగం (తెగల) సమావేశం
6. నటుడు అతిథులుగా వచ్చిన వారందరికీ పవతి (వసతి) గృహాలు కల్పించేరు
7. అమెరికానుండి యుద్ధనౌకలు నాలుగు నూనె వాన (నావ) లు వచ్చేయి
8. బహిరంగ వేదికలో ముఖ్యమంత్రిగారు పాలుకొనెదరు (పాలుగొనెదరు)

—కామ్రావు, వరకాం

జీవితం ఎంత ముచ్చి బంగారంగా చెలామణి అవుతుందో తెలిసివచ్చింది. నన్ను ఆదరించింది స్వర్ణముఖి. దానికి నే నామెకు బాకీ పడుకాలేదు. ఆమె ఆదరణకి డబ్బు ప్రధానం. డబ్బు పుష్కలంగా కలిగిన నేను - అది లేదన్ననాడు మాసిన బట్టని తీసివేసినట్టు నన్నూ తీసిపార వేస్తుందని తెలుసు." తేలికగా నవ్వేస్తూ, తను చెప్తున్నదెలా గ్రహిస్తున్నారోనన్నట్టు కుతూహలంగా స్వామీజీ ముఖంలోకి చూశారు రావుగారు.

స్వామీజీ పట్టును, తన అరిచేతులు రెండూ చేర్చి పట్టుకుని గడ్డం దిగువ ఆన్చుకుని వాటి మొనకేసే తీక్షణంగా చూస్తూ, శ్రవణేంద్రియాలను పట్టుకునే రావుగారికి అప్పగించారు.


"నేను చాలా ఆలస్యంగా మేల్కొన్నాననిపిస్తుంది. కాని వసంత నా హృదయంలో చోటు చేసుకున్నట్టు, వసంత హృదయంలో నేనూ స్థానం సంపాదించుకున్నానని తెలిసినప్పుడు ఎంత సంతోషించానో అంతగానూ భయపడ్డాను. భయం ఎందుకంటారా? ఆమె నన్ను గురించి తెలియక నేడు హృదయంలో ప్రేమించిందని. సంతోషం - నా కోసమే. వసంతతో నేను సంగతులన్నీ చెప్పాను, కాని, తండ్రిలేని వసంతకి మీరు తండ్రి కంటే ఎక్కువ. అందుకే మీతో నేను స్వయంగా నా జీవితాన్ని గురించి చెప్పాలని నిశ్చయించుకున్నాను. వసంత జీవితం సాఫీగా జరగాలనీ, ఆమెతో ముడి పడబోయే నా జీవితంకూడా ప్రాశస్త్యం కావాలని నేను ఏర్పాట్లన్నీ చేస్తున్నాను. నాతో యిన్నాళ్లు జీవితం పంచుకున్న స్వర్ణముఖికి యిక పై చౌకబారుగా బ్రతకక్కర్లేని ఏర్పాట్లు చేశాను. ఇక పై ఆమె యిష్టం. మీరు నేను మారానని నమ్మకల్గితే - మా వివాహానికి అనుమతించండి. లేదు మీరింకా నిరీక్షించమంటే నేను నిరీక్షించడానికి సిద్ధం. కొత్త జీవితానికి నాంది పలకాలన్న ఉద్దేశ్యంతో - మారుతాను, ఏదేదో చేస్తాను - అని చెప్పి మీ ముందు నిలబడేకంటే అలా మారి, మీ ముందు నేడు నిలబడ్డాను....." ఆగారు రావుగారు. నుదుట పట్టిన చెమటను రుమాలుతో తుడుచుకుంటూ దీర్ఘంగా నిట్టూర్చారు. ఆత్రంగా స్వామీజీ ముఖంలోకి చూశారు.

స్వామీజీ కళ్ళు మూసుకుని అలాగే కూర్చున్నారు.

"నాది తప్పని తోస్తే నిస్సందేహంగా చెప్పండి," అన్నారు రావుగారు.

స్వామీజీ లేచి వచ్చి రావుగారి భుజంమీద చేయి వేసి గట్టిగా నొక్కారు.

"వసంత చెప్పింది నిజమే నాయనా. వసంత ఏమందో తెలుసా, 'మీరు రావుగారు మాట్లాడినప్పుడు వినండి. మీరే వారి వ్యక్తిత్వానికి అంచనా వేసుకోండి' అంది. నీవు నిజంగానే మంచి మనస్సు. కొంతకాలంపాటు కొడికట్టిన దీపంగా



మారిపోయిందంటే. కాని నాకు - ఒక సందేహం ఈ స్వర్ణముఖి ద్వారా ఉత్తరోత్తరా - మీ జీవితాలకి మీ సంతానానికి ముప్పురాదు కదా?"

రావుగారు స్వామీజీ అనుమానానికి నవ్వారు. "మీరు స్వర్ణముఖిలాంటి ఆడవారిని చూసి వుంటారు స్వామీజీ. వారికి అనుబంధాలూ, అనురాగాలూ - డబ్బు ముందు బలాదూరు. మనం వారిపట్ల యిలాంటివి పెంచుకున్నా వారికిష్టం వుండదు" అన్నారు నెమ్మదిగా.

"మీ యిష్టం మీ కష్ట సుఖాలు మీవి. కోరి కష్టాలు తెచ్చుకోకుండా హాయిగా సాగనివ్వండి. మీ తల్లిగారికి యిష్టం అయితే - నాకూ వసంత నిన్ను వివాహం చేసుకోవడం యిష్టమే," అన్నారు.

రావుగారు వంగి స్వామీజీ పాదాలకి నమస్కరించారు,

"సుఖంగా ఉండు బాబూ" అంటూ మనసారా దీవించారు

భోజనాదులు ముగించుకొని అప్పుడే అక్కడికి వచ్చింది వసంత. రావుగారక్కడ ఉండడం చూసి వెనక్కి తగ్గింది. "రామ్మా, రావుగారే, పై వాళ్ళెవరూ లేరు," అని వసంతని లోపలికి పిలిచారు స్వామీజీ,

వసంతని చూస్తూనే "మన వివాహానికి స్వామీజీ అంగీకరించారు వసంతా" అన్నారు ఆనందంగా.

స్వామీజీ దగ్గరగా వెళ్ళి నిలబడింది వసంత. ఆమె తలపై చేయివేసి నిమురుతూ "అవునమ్మా, మత గురువు దగ్గర చెప్పినంత నిజాయితీగా రావుగారు తన హృదయాంతర్గత విషయాలను చెప్పారు. మనిషి నిజంగా మారదలచుకోవాలేగాని -

ఆ మార్పుని ఎవరూ అరికట్టలేరు, నేను మనసారా కోరుకుంటున్నాను మీరు దంపతులు కావాలని'' అన్నారు.

''నా పనులన్నీ యిక్కడ ఈ రాత్రితో ముగిసిపోతాయి రెండు రోజులు పట్టవచ్చు ననుకున్నాను రేపు ఉదయం మేం పల్లెకు తిరిగి వెళ్ళిపోతాం స్వామీజీ. నేను మళ్ళీ వచ్చి మిమ్మల్ని మా వివాహానికి తీసుకు వెడతాను'' అంటూ లేచి నిలబడ్డారు రావుగారు.

''అలాగే కానియ్యండి కాని దేనికీ తొందర పడవద్దు'' అని హెచ్చరించారు.

రావుగారూ వసంతకూడా ఒకేసారి తలెత్తి స్వామీజీ ముఖంలోకి ఆశ్చర్యంగా చూశారు.

స్వామీజీ చిరునవ్వు నవ్వుతూ చాలా ప్రశాంతంగా ''అవును. తొందరపాటువల్ల అనర్థాలుంటాయి. ఒకరినొకరు చెప్పుకోవలసిన అవకాశాలకి తావు ఏర్పడవచ్చు. అంతేత హెచ్చరిస్తున్నాను'' అన్నారు.

రావుగారు సెలవు తీసుకొని మెట్లు కేసి నడిచారు. వసంత వారి వెనునే నడిచింది. కారు తలుపుమీద చేయివేసి నా మనస్సు యిప్పుడు తేలికగా వుంది వసంతా! రేపు ఉదయం మనం హాయిగా వెళ్ళిపోదాం, అమ్మకో చెప్పి త్వరలోనే వివాహం ఏర్పాటు చేయిస్తాను. నీకు పూర్తిగా సమ్మతమే కదూ'' వసంత ముఖంలోకి చూస్తూ అడిగారు.

వసంత తలూపిందేగాని నోరు తెరచి ఏమీ చెప్పలేదు.

''నీకింకా ఏదైనా సంకోచం మిగిలిపోతే చెప్పు వసంతా! పూర్తి విశ్వాసం మీద, పూర్తి నమ్మకం మీదనే మనం యిద్దరం ఒకటి కావాలి,'' అన్నారు.

''అబ్బే, అదేం లేదండీ. నేనేదో ఆలోచిస్తూ అలా వుండిపోయాను, మీరు అన్నట్టు రేపే వెళ్ళిపోదాం లెండి'' అంది.

రావుగారి ముఖం క్షణంపాటు వికసించింది. ''మరి నేను వస్తాను ... నాకీ ప్రశాంత వాతావరణం అదీ చూస్తుంటే చిన్నప్పుడు చదువుకున్న శాకుంతలం జ్ఞాపకానికి వస్తోంది. కణ్వాశ్రమం ఇలాగే వుండేదని కాబోలు'' అవునా నవ్వుతూ కారు తలుపు తెరుచుకొని డ్రయివరు సీటులో కూర్చున్నారు.

కారు స్టార్టుచేశారు. ఆ చప్పుడులో వసంత నవ్వుతూ అన్నమాట వినపడలేదు. కారాపి తిరిగి చూస్తూ ''ఏమిటీ వసంతా అన్నావు'' అన్నారు.

''మీరు దుష్యంత మహారాజు కాకుంటే చాలు అన్నాను'' అంది నవ్వుతూ

ఒకచేత్తో నుదిటిమీద పడుతున్న జుట్టు వెనక్కు తోసుకుంటూ నవ్వుతూ నిలబడ్డ వసంతకేసి క్షణంసేపు రెప్ప వేయకుండా చూశారు రావుగారు.

''ఏమిటి అలా చూస్తున్నారు!'' అంది వసంత.

''నా మనస్సులో నీ యీ చిత్రప

ముద్ర నిలుపుకుంటున్నావు వసంతా!" అంటూ కారు స్టార్టు చేశారు రావుగారు.

చేయి వూపి, కారు కాంపౌండు దాటే దాకా అక్కడే నిలబడింది వసంత. తరవాత స్వామీజీ ఆఫీసు గదిలోకి వెళ్ళింది. ఓ అరగంటసేపు ఆశ్రమ విషయాలూ, ఆదాయ వ్యయాలూ, మాట్లాడారు.

'యిక నువ్వెళ్ళి పడుకో వసంతా! రేపు వుదయం చాలా పని పెట్టుకున్నాను" అగారు స్వామీజీ. మళ్ళీ ఆయనే 'నువ్వామెని వెళ్ళి చూడాలా వసంతా? రావుగారామె నీచంగా దిగజారిపోనవసరం లేనంత—ఏర్పాట్లు చేశానని చెప్పారు" అన్నారు.

"ఇకపై ఆమె బ్రతుకు గురించి అడగడానికి కాదు స్వామీజీ నేను వెళ్ళడం నేనామె కొడుకు భవిష్యత్తు ఎలాంటిదో తేల్చడానికే వెడుతున్నాను." అంది ధైర్యంగా.

"నీ ఆశయం మెచ్చతగ్గదేగాని జరుగుతుందా అని అనుమానం కలుగుతోంది వసంతా! అటువంటి స్త్రీలకి యీ బంధాలన్నీ ప్రతిబంధాలే కదా?" తన భయం బయటపెట్టారు.

"ఎంత చెడ్డ మనిషి అయినా ఆమె కూడా స్త్రీయే కదండీ. ఆడదయ్యాక ఎటువంటి పరిస్థితులలోనూ మనసు రాయిగా చేసుకోలేదు. తన బిడ్డ ఎలా బ్రతుకుతున్నాడో చూడాలన్న కుతూహలం ఆమెలో రేకెత్తిస్తే చాలు" అంది వసంత.

"నీ యిష్టం నేనెందుకు కాదనాలి వసంతా వెళ్ళిరా! కాని ఆమెను కలుసుకుని నువ్వెదురు చూసిన పరిష్కారం రాకపోతే - దిగులు పడకు. అదే నాక్కావలసినదే."

"అలాగే స్వామీజీ. మీరూ విశ్రమించండి' అంటూ హస్తాలు భవనంకేసి నడవసాగింది వసంత

(సశేషం)

మహావక్తగాను గంటల కొద్దీ మాట్లాడటం – అందులోనూ వినేవారికి విసుగు కలగకుండా చేసేలా ఉపన్యసించటంలో ప్రసిద్ధుడు. ఆయనకిగల మరో మంచి క్వాలిఫికేషన్ తను ఉపన్యసించవలసిన మైకుకి [illegible] వేదికమీద వుండటం. ఆరోజూ అలాగే జరిగింది. అయితే గంటకు తక్కువగా ఎప్పుడూ మాట్లాడని ఆయన ఆ రోజు కేవలం అరనిమిషంలో ఉపన్యాసం ముగించేశారు. ఆ ఉపన్యాసం 'సోదరులారా ఈ రోజు నేను ఉపన్యసించే స్థితిలో లేను, ఎందుకంటే నే నిప్పుడు వెంటనే వెళ్ళి అగ్నికి ఆహుతి అవుతున్న మా యింటిని కాపాడే బృందానికి సాయపడాలి. మన్నించండి!'

9 అడుగుల ఎత్తుగల మనిషి గురించి ఎప్పుడైనా విన్నారా? అసలున్నాడని తెలుసా మీకు?

ఉన్నాడు, రాబర్టు వాడ్లో అతని పేరు. అతని ఐదో ఏటే అయిదున్నర అడుగుల ఎత్తున్నాడు. పదో ఏటికి ఆరున్నర అడుగులట. అతని జీవితకాలంలో ఒక సమయంలో తను 491 పౌన్లు బరువున్నాడు.

అలాగే ప్రపంచంలోకెల్లా పొడవైన స్త్రీ ఎవరు? బరువెక్కువున్న మనుషులెవరు? ఈ విశేషాలేగాక నమ్మలేని విధంగా వున్న, వివిధ అంశాలలో స్థాపించబడ్డ ప్రపంచ రికార్డుల గురించి తెలుసుకోవడం గొప్ప ఉత్తేజం కలిగిస్తుంది. వచ్చే సంచిక నుంచి జ్యోతి మీకా ఉత్తేజాన్నందించి థ్రిల్లింపజేస్తుంది.



శీర్షిక ద్వారా

నిర్వహణ : 'గోపీకృష్ణ'

పాప్యులర్ పాప్యులారిటీ పోటీ

ప్రవేశ రుసుములేదు — మీరు బహుమతిని పొందగలరు



మొదటి బహుమతి : ఒక స్కూటర్ వెస్పా లేక ఆల్విన్ ఫ్రిజి రేటర్ లేక టెలివిజన్ సెట్. 2 వ బహుమతి ఒక టేప్ రికార్డర్ లేక ఆటోమేటిక్ కెమేరా. 3 వ బహుమతి : (100) రూ. 275/ ధరగల [illegible] జపానీ మోడల్ 3 బాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్స్ సగం ధరకే. ప్రతి పాల్గొనువారికి [illegible] బహుమతి. (చేయవలసినది.) 6 (ఆరు) నుంచి 21 (ఇరవై ఒకటి) వరకు గల అంకెలను నిలువుగా, అడ్డముగా, [illegible] కూడిన 54 (యాభైనాలుగు) వచ్చునట్లు ఒక అంకెను ఒకసారి ఉపయోగించి పై గడులను పూరించవలెను. ఎంట్రీలు [illegible] కూడా తెల్లకాగితము ను ఉపయోగించవలెను.

ఎంట్రీలు పంపు ఆఖరి తేది : 25-10-78   ఫలితములు తే: 27-10-78


[illegible] తేది 30

పోటీ నిబంధనలు : (1) [illegible] (2) [illegible] (3) [illegible] బహుమతి [illegible] (4) మొదటి బహుమతి (1) [illegible] (5) [illegible] బహుమతి (1) [illegible] (100) [illegible] (7) గెలుపొందినవారు సదరు బహుమతులు [illegible] (8) ఫలితములు [illegible] 10 [illegible] (9) [illegible]

MUSIC & SOUND (M J V—54)

POST BOX NO. 1576, DELHI-6

ఇదీ ఒక వింత ప్రపంచం



క్రీస్తు శకం 1821వ సంవత్సరం. వేసవికాలం. వేల్స్‌లోని, మోంట్‌గుమరీషైర్ అనే చిన్న పట్టణంలో, ఒక చిన్న కోర్టులో జాన్ న్యూటన్ అనే ముప్పయి ఏళ్ళ వ్యక్తి, జార్జ్ విన్స్టంట్ అనే ఆయన కుటుంబీకులవంతవర్నీ అమానుషంగా హత్య చేసాడన్న నేరానికి శిక్ష విధించబడింది.

అయితే జాన్ న్యూటన్ మాత్రం తన నేరాలను ఒప్పుకోలేదు. తనకు ఈ హత్యల విషయం ఏ మాత్రం తెలియదనీ తాను నిర్దోషిననీ, తనలాంటి, పట్టిని నమ్ముకున్న ఒక సాధారణ రైతు ఇలాటి పనులకు పాల్పడడనీ గోలు గోలుమని ఏడిచాడు. అతన్ని పట్టుకోవడానికి వచ్చిన పోలీసులను దూరంగా తోసి, "నన్ను నమ్మండి. నేను నిర్దోషిని ....నిర్దోషిని.... మీరు నమ్మరేమో .... నేను నమ్ముకున్న ఈ భూమి నన్ను నమ్ముతుంది. నేను నిజంగా నిర్దోషినే అయితే ... నన్ను ఎక్కడ పాతిపెట్టినా సరే .... నా శరీ రంలో నుండి పచ్చగడ్డి మొలిచి తీరుతుంది. న్యాయమనే పేరుతో చేస్తున్న ఈ త... వరకూ విలివిపి... నా శరీరం .... నా ...మైన నా మనస్సు... స్వామి." అంటూ

అయినా ఎవ్వరి... పెట్టలేదు. పోలీసు... లాక్కు వెళ్ళి అతన్ని జైలుసాలలోకి తోసేసారు. ఆ తరువాత మరో వారం రోజులకి అతన్ని ఉరి తీసేశారు.

ఉరి తీయబడ్డ తర్వాత న్యూటన్ బంధువులు కొందరు శవాన్ని తీసుకుని కులలాంఛనాలతో అతన్ని 'లాండ్ యార్డు' స్మశానంలో సమాధి చేశారు.

సరిగ్గా రెండే రోజులు.

అదేమి విచిత్రమో. మూడవ రోజు ఉదయానికల్లా న్యూటన్ సమాధి మీద, ఒక అడుగు ఎత్తున మిలమిల మెరుస్తున్న పచ్చగడ్డి దట్టంగా మొలిచింది.


నిజానికి ఆ శ్మశానం అంతా రాతి ప్రదేశం. రాళ్లు తప్పితే ఆ చోటంతా ఒక చిన్న మొక్కగానీ, రెల్లుగానీ కనిపించదు. అయినా న్యూటన్ శవాన్ని పూడ్చి పెట్టినంతమేరా చక్కని పచ్చిగడ్డి మొలిచిందంటే ఇక చెప్పేదేమున్నది!

ఆ మహామేధావి సమాధిమీద ఈ విచిత్రం ఊరంతా పాకిపోయింది. ఆ వింతను కళ్ళారా చూడ్డానికి జనం గుంపులు గుంపులుగా శ్మశానానికి వచ్చిపడ్డారు.

విషయం తెలుసుకొని పోలీసులు, న్యాయాధికారిగూడా వచ్చారు. కళ్ళముందు కనిపిస్తున్నా వాళ్లు నిజాన్ని ఒప్పుకోలేరు. శవాన్ని పూడ్చేటప్పుడు న్యూటన్ బంధువులు ఏదో ట్రిక్ చేసి వుంటారనీ, సారవంతమైన ఎరువును మట్టిలో కలిపి వుంటారనీ అనుమానించారు. న్యాయాధికారి కొంతమంది పనివాళ్ళచే వివిధ మొలిచిన గడ్డినంతనీ పీకేయించాడు.

పనివాళ్ళందరూ పని ముగించుకుని వెళ్ళేటప్పటికి సాయంత్రం అయ్యింది. న్యాయాధికారి తృప్తిగా గాలి పీల్చుకున్నాడో లేదో, ఉదయానికల్లా అదే చోట మళ్ళీ అడుగు ఎత్తున పచ్చగడ్డి ప్రత్యక్షమైంది.

న్యాయాధికారికి ఏం చేయాలో తోచలేదు. "నేను నిర్దోషిని.... నిర్దోషిని" అన్న



జాన్ న్యూటన్ కేకలు చెవుల్లో గింగురుమంటున్నాయి. ఈ సారి పనివాళ్ళచేత అతను మొత్తం సమాధినే తొలగింపచేశాడు. గోతిలో శవాన్ని చూస్తూ అతని బంధువులు ఆ మట్టిలో ఏదైనా కలిపివుంటారనే అతని అనుమానం. లేకపోతే శవపేటికలోగానీ పూడిక వల్లనైనా మట్టి చెడిన ఆ నిస్సారమైన మరుభూమిలో అంత పచ్చగడ్డి పుట్టుకొచ్చేటట్టు.

పనివాళ్ళు న్యూటన్ శవాన్ని మరో చోట రాళ్ళగుట్టగా వున్న స్థలంలో పూడ్చారు. న్యాయాధికారి నమ్మకస్థులయిన నలుగురిని శ్మశానం చుట్టూ కాపలా కూడా పెట్టాడు.

మళ్ళీ ఉదయానికి, కొత్తగా పూడ్చిపెట్టిన సమాధి గొయ్యి తప్పిన ఏమో కనులకింపైన పచ్చని గరిక దట్టమైనగడ్డి మొలవడంతో ఎవ్వరికీ నోటి ఆశ్చర్యంతో నోరు తెరిచారు. ఇక న్యాయాధికారి అవస్థ వర్ణనాతీతం. ఎట్టిలో జరిగిన ఈ మిస్టరీ

ఏమిటో అతనికి అంతుపట్టలేదు, నిజంగా న్యూటన్ నిర్దోషి ఏమో అన్న అనుమానం లోలోపలగా మొలకెత్తింది. అయినా, ఒక నిర్దోషి శిక్షింపబడ్డాడనుకున్నా కూడా, అతను తన చావుకు ముందుగా చెప్పిన మాటలు నిజం కావటమేమిటి?

"ఆ న్యూటన్‌గాడు నిజంగా నిర్దోషి. అతని నుంచి తనానికీ నిదర్శనమే ఆ పచ్చిగడ్డి."

"మాయదారి మనిషిగా ఉన్నాలన్నా! శాశ్వతంగా ఏమిటీ చోద్యం? ఇందులో ఏదో మోసమే వుండాలి."

"నిష్కారణంగా శిక్షిస్తే మానైనా పాపమై కరుస్తుందంటా అంటే యిదే నేమో" యిలా రకరకాల వ్యాఖ్యానాలు, సానుభూతులు పత్రికలు ప్రదర్శించాయి నెలరోజులపాటు న్యూటన్ "గుండెల్లో మొలకలు" కేసును గురించి ఆ ఊరికే కాదు మొత్తం వేల్స్‌దేశం అంతా వింతగా చెప్పుకున్నారు రోజులు గడిచేకొద్దీ యింట్రెస్టు తగ్గుతూ, చివరకు అది పూర్తిగా మరుగున పడిపోయింది.

అయితే మొత్తానికి మొత్తం కథ మళ్ళీ ఈ మధ్యనే డిసెంబర్ '72లో వెలుగులోకి రావటానికి కారణం వేల్స్ యార్క్‌షైర్ నివాసి రాబర్ట్ మైకేల్. ఆయన ఒక పెద్ద బిజినెస్ మేగ్నెట్. మోంట్‌గమరీ షైర్‌లో తన నివాసానికని పెద్ద ప్లాట్ కొనుక్కొని ఒక అందమైన భవనాన్ని కట్టించుకున్నాడు. అన్నీ వున్న అతనికి తన భవనం వెనుక ఒక చిన్న టెన్నిస్ కోర్టుకూడా వుంటే కాలక్షేపానికి అనువుగా వుంటుందని అనుకున్నాడు. వెంటనే దానికి తగిన ప్రయత్నాలు ప్రారంభించాడు.

పచ్చగడ్డితో రెల్లు పొదలు, రాళ్ళ రప్పలతో వున్న ప్రదేశాన్ని ఒకరోజు పూర్తిగా క్లీన్ చేయించాడు. చక్కటి ఎర్రమట్టి మైదానం వంక తృప్తిగా చూసుకుని, మరునటిరోజు బుల్‌డోజర్లను రప్పించాడు. మైదానంలోకి వెళ్ళిన అతనికి గుండె గుభేలు మంది. క్రితం రోజు లేని పచ్చిగడ్డి ఆ రోజున ఒకచోట గుబురుగా అడుగు ఎత్తువరకు మొలిచివుంది.

రాబర్ట్ ఆశ్చర్యపోతూ కాలితో పచ్చి గడ్డిని క్రిందకు నొక్కాడు, మెత్తగా సిల్కులా గడ్డి అతని కాళ్ళక్రింద నలిగిపోయింది. బుర్ర బద్దలు కొట్టుకున్నా ఆ పచ్చగడ్డి అక్కడెలా మొలిచిందో అర్థం కాలేదు. సరే లెమ్మనుకొని దాన్నికూడా మళ్ళీ చదును చేయించాడు. పచ్చగడ్డి నేలను గునపాలతో, పారలతో త్రవ్వి మట్టి పెళ్ళగించి, తీసిపారేశారు. ఆ తర్వాత నీళ్ళు చల్లి నేల చదును చేశారు.

అంతా చేసి, మరునాటి దినం చూసే సరికి మళ్ళీ పచ్చగడ్డి ప్రత్యక్షం.

రాబర్ట్ స్వతహాగా భయస్తుడు కాదు. అయినా ఒక్క రోజులో అంత ఎత్తున మొలచిన పచ్చగడ్డి చూసేసరికి అతని గుండెలు గుబగుబలాడాయి. అంతకు

క్రితం రోజున అదే పచ్చగడ్డిని తీసి పారేసిన చోటు దగ్గరకు వెళ్ళి చూశారు ఎక్కడి మట్టిగడ్డలు అక్కడే వున్నాయి. బుర్ర గోక్కుంటూ తిరిగి వచ్చాడు. తనకు ఆప్తులయిన నలుగురైదుగురితో ఆ విషయం చెప్పాడు.

అందరూ తలో మాట చెప్పి నవ్వుతున్నారు కాని చివరకు నాలుగు రోజులు వరుసగా జరిగిన ఆ విచిత్రాన్ని చూసి కళ్ళు తేలవేశారు. చివరకు వారి ద్వారానే ఈ మిస్టరీ అందరికీ తెలిసిపోయింది.

పత్రికలవాళ్ళు, దెయ్యాలన్నా భూతాలన్నా ఏమిటో తెలుసుకోవాలని ఆశించే యువకులు, సైంటిస్టులు - ఒకరేమిటి అందరూ మట్టిలోని మిస్టరీ ఏమిటో తెలుసుకోవాలని ఉబలాటపడ్డారు.

కొందరు పచ్చగడ్డిని, మరికొందరు ఆ నేలను పరిశీలించారు అందులో వారికి ఎలాంటి ప్రత్యేకతా కన్పించలేదు. ఇతర ప్రదేశాల్లో ఎలా వుంటాయో - అవీ అట్లాగే వున్నాయి. మరయితే ఈ విచిత్రం ఏమిటి?

రాబర్ట్సు కుతూహలంకొద్దీ ఒకసారి పచ్చగడ్డి మొలచినంతమేరా ఐదారు అడుగుల లోతున ఒక గొయ్యి తవ్వించాడు. తవ్వించి తీసిన మట్టిలో శవం కాదు గదా, ఆ శవం తాలూకు ఎన్ను ఎముక కూడా కన్పించలేదు. ఆ మట్టిని పారేయించి, గోతి నిండుగా సిమెంటుతో నింపి, పైన సన్నగా చదును చేయించాడు. ఇక అది మొలిస్తే ఈ సిమెంటు స్లాబులో నుండి మొలవాలి "ఐ డోంట్ థింక్ ఇట్ విల్ కమ్. ఐ బెట్ మై హెడ్" అన్నాడు రాబర్ట్సు.

పందెం మాట దేవుడెరుగు గాని మరునటి రోజా పచ్చగడ్డి మొలిచింది. సిమెంటులోనుంచికూడా అది ఎలా మొలుచుకు వచ్చిందన్న ప్రశ్నకు మాత్రం సమాధానం దొరకలేదు.

ఆ విధంగా అనేక ప్రపంచ వింతలై కూర్చుంది. ఆ తర్వాత ఎంతోమంది ఎన్నెన్నో ప్రయోగాలు పరిశోధనలు అన్నీ చేశారు కాని మళ్ళీ మళ్ళీ మొలుచుకు వస్తున్న ఆ పచ్చగడ్డి రహస్యాన్ని మాత్రం ఛేదించలేకపోయారు.

కొందరు అల్ట్రా వయొలెట్ కెమెరాలతో ఫోటోలు తీసి, కళ్ళకు కన్పించని దెయ్యాల లాంటివి ఏవైనా దొరుకుతాయేమో అని ఆశిస్తూ చూశారు. అలాగూ వారికి ఆధారాలు దొరకలేదు

మనిషిని చంద్రమండలానికి పంపించగలిగేటంతటి శక్తి సామర్థ్యాలు మనం సంపాదించగలిగినా, మనకు తెలియని రహస్యాలు, మనం విడదీయలేని చిక్కులు ఇలాంటివి యింకా ఎన్ని వున్నాయో! నిజంగా యిది ఒక విచిత్ర ప్రపంచమే మరి!

కళా వాహిని

మదరాసులోని తెలుగు మహాజన సమాజంకు చెందిన సాంస్కృతిక విభాగం కళావాహిని ఆగస్టు మాసంలో రెండు మంచి ప్రదర్శనలేర్పాటు చేసి కళాహృదయుల కానందం చేకూర్చింది. ఆగస్టు నాలుగో తేదీన శ్రీ ప్రత్యగ్ శ్రీరామమూర్తి విరచితమైన 'పణి' నాటకాన్ని ప్రదర్శించారు. ఉత్కంఠను చివరివరకూ కాపాడేలా ప్రదర్శింపబడిన ఈ నాటకంలోని ప్రధానపాత్రలలో శ్రీ జె. వి. రమణమూర్తి, శ్రీ జె. వి. సోమయాజులు, కుమారి పి. విజయలక్ష్మి నటించారు. శ్రీ పి. జగన్నాథ్ సమకూర్చిన బ్యాక్‌గ్రవుండ్ ఎఫెక్ట్స్ చెప్పుకోతగినవిగా ఉన్నాయి. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో కళావాహిని తన సభ్యులకు అద్భుతగానామృతాన్ని పంచి ఇచ్చింది. కుమారి మండపాక శారద - వయసుకు చిన్నదే అయినా - తన పేరు సార్థకం చేసుకొనేంత మధురమైన సంగీతంతో ప్రేక్షకుల హృదయాలపై చెరగని ముద్ర వేసింది. ('మహాగణపతి' అనే ప్రార్థనతో ప్రారంభమైన ఆనాటి సంగీత కచేరిలో 'కళ్యాణ వసంతం' చారుకేసి రాగాలు, కొన్ని అష్టపదులు, జావళులు కలుపుకొని చివరన ఇటీవల



కుమారి శారద

విడుదలైన కొన్ని తెలుగు చిత్రాలలోని పాటలు శారద అద్భుతంగా గానం చేసింది. మధ్యలో లలిత సంగీతమూ, కొన్ని సినిమా పాటలు పాడి శ్రోతల కానందం కలుగజేశారు ఆనంద్ అనే ఓ యువగాయకుడు. మద్రాసు నగరంలోని తెలుగువారికి ఎనలేని సేవ చేస్తున్న కళావాహిని సంస్థకు ఇటీవల శ్రీ పి. వి. రమణయ్య (రాజా) తన వైవాహిక రజతోత్సవ సందర్భంలో 516 రూపాయలు డొనేట్ చేశారు. ఈ విషయాన్ని ప్రకటించిన కళావాహిని మెంబర్ ఇన్‌ఛార్జ్ శ్రీ పాలగుమ్మి మోహనరావు, శ్రీ రమణయ్య దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతూ, కళావాహిని తలపెట్టిన సత్కార్యం నెరవేర్పునకు 'కళావాహిని భవన నిర్మాణ నిధికి' తెలుగు ప్రజలు ఇతోధికంగా సాయమొనర్చ వలసిందిగా విజ్ఞప్తి చేశారు.

(జనవరి 1974లో ప్రారంభమయ్యే రసవత్తరమైన సీరియల్ వివరాలు వచ్చే సంచికల్లో....)



కె.వి.వి. బ్రహ్మానంద రావు

కొద్ది గంటల క్రితం అమితమైన ఆందోళనతో విశాలను చూడాలని ట్రెయిన్ దిగుతే, ఆ ఆత్రుత, ఆందోళన తీరిపోయి ఆవేదన మాత్రం గుండెలో మిగిలిపోయింది. కళ్ళు అప్రయత్నంగా చెమర్చాయి. ఏవేవో జ్ఞాపకాలు బుర్రలో చొచ్చుకుంటున్నాయి జ్ఞాపకాలను దూరంగా జరిగిపోవాలంటే-యీ ఊరికి దూరంగా జరిగిపోవాలి. మానవుడి మందకొడి తనానికి ప్రతీకగా ట్రెయిన్ లేటు. కారణం లేని ఆమె చావుకు ఆలోచించి, ఆలోచించి మనస్సు చాలా హైరానా పడిపోయింది.

చిన్నప్పుడు నాతోపాటు పిచ్చుల పిట్టగా ఈ పొలాల గట్లు వెంట 'బావా! బావా' అంటూ తిరిగిన విశాల యిక మళ్ళీ జీవితంలో తారస పడదంటే ఏదో విరక్తి, వ్యక్తంగాని బాధ కల్గాయి. ప్లాట్ ఫారమ్ మీద ఫెన్సింగ్‌ను ఆనుకొని పైన ఎగురుతున్న పక్షులవంక చూస్తూ నిలిచాను, గతాన్ని వర్తమానంతో ముడిపెట్టలేక.

ఎవరో నా దగ్గర వచ్చి రొప్పుతూ నిలబడ్డట్టు వుంది. ప్రక్కకు తిరిగి చూసాను. మామయ్య కొడుకు 'రామం'. మొఖంనిండా పట్టిన చెమట, నిలబడే తీరు పరుగెట్టుకు వచ్చాడని చెపుతుంది. కళ్ళతో ప్రశ్నించాను. జేబులోనుండి పర్సు తీస్తూ "యింటి దగ్గర మర్చిపోయావు బావా." అన్నాడు.


మౌనంగా అంది పుచ్చుగొన్నాను.

"బండి లేటా బావా."

"అవునవును – గంట లేటు." రెండు నిమిషాలు నిలబడి "అయితే నేను వెళ్లొస్తాను బావా." వెళ్ళబోయే రాముం కళ్ళలో నీరు. చిన్న కుర్రాడైనా అవ్యక్తమైన బాధ అతని చూపులో వుంది. వెళ్ళిపోబోతున్న రామాన్ని ఆగమని సౌంజ్ఞచేసి నా చేతిలో వున్న పర్సు తీసి పది రూపాయల కాగితం యివ్వబోయాను.

"వద్దు బావా! యిప్పుడు నా కెందుకు" అంటూ వెళ్ళిపోయాడు. మనస్సు ఆర్ద్రత చెందింది. రైలు పట్టాల మధ్య నడుచుకుంటూ పోతున్న రాముం రెండుసార్లు వెనుదిరిగి చూసాడు. అలా చూస్తూ వెళుతుంటే, ఉన్న బంధాన్ని త్రెంపివేస్తున్నట్లు అనుబంధాన్ని త్రోసివేస్తున్నట్లు నాకు అనిపించింది. ఈ లోకపు బంధాలను త్రెంచుకున్న విశాల చావుకు నేనే కారకుడనైనట్టు అందరూ చూసే చూపులో స్పష్టంగా కనిపించింది. యిన్నాళ్ళు పెరిగిన ఆ యింటిలో పరాయి వాడిగా ఆ కొద్దిసేపూ ఫీలయ్యాను. తెలిసిగాని, తెలియకగాని ఏ తప్పూ చేసినట్టు లేదు. చేసిందల్లా ఒక్కటే—పెంచి పెద్ద చేసిన మావయ్య మాట కాదనడం. అయితే దానికి యిప్పటి సంగతికి ఏ విధమైన సంబంధం లేకపోగా అందరి కళ్ళలో వ్యక్తం అయ్యే భావన నన్ను మరీ బాధ పెట్టింది. నన్ను ఏ దృష్టిలో చూసినా నేను కాదనడను కాని చావును మనిమనికోరుకుని వెళ్ళిపోయిన విశాల తిరిగి మాత్రం రాదు. తిరిగి రాని విశాలను ఆఖరుసారిగా చూడలేకపోయాను. నిన్న బండి దిగేటప్పటికి విశాల పరిస్థితి ఏలా వుందో తెలియదు. ఆత్రంతో యిల్లు చేరితే అప్పటిదాకా ఉంచబడ్డ విశాల గమ్యస్థానికి చేరిపోయిందని తెలిసి పిచ్చివాడిలా అచ్చటకు పరుగు పెట్టాను. విశాల శాశ్వతంగా వెళ్ళిపోతుంది. ఇప్పుడుచూడకపోతే జీవితంలో ఎన్నడూ చూడడం సాధ్యపడని మనిషిని ఆఖరుసారిగా చూడలేకపోతాననే బాధ గుండెలో మెలి తిరిగిపోయింది. పరుగువంటి నడకతో చేరి అచట దృశ్యాన్ని చూసి నిలబడిపోయాను. జీవితపు చీకటి వెలుగులలో తోడునీడగా వెన్నంటి నడువగలనని బాసచేసి, అగ్నిసాక్షిగా కట్టుకున్న యిల్లాలి చితికి నిప్పుముట్టించి, కట్టుకున్న దాని హక్కును కాపాడుకుంటున్నాడు మధు.

పరిసరాలను పరికించగా కాలుతున్న కాష్టం మీదకంటే నా మీదే అక్కడ వాళ్ళ దృష్టి నిలిచి వుంది. వాళ్ళ దృష్టిని తప్పించుకునే ప్రయత్నంలో దూరంగా చెట్టుక్రింద నిలబడి శూన్యంలోకి చూస్తున్న మావయ్య కనిపించాడు. ఒక్క అంగలో అక్కడకు చేరాను. నన్ను చూసి "వచ్చావా! బాబూ, విశాల వెళ్ళిపోయింది-తనకు చేసిన అన్యాయానికి కుమిలి కుమిలి ఏడ్వమని వెళ్ళిపోయింది."



అన్నాడు. అసలు అన్యాయం ఏమిటో అంతుపట్టలేదు. జ్వలిస్తున్న చితి నుండి జ్వాలలు పైకి లేస్తున్నాయి. లేచిన జ్వాలా, ఆక్రందనలా వుంది. ఆ ఆక్రందన వినక బలవంతాన చితి పేర్చినట్టు నా హృదయం ఎగిసిపడింది. మనిషిగా పుట్టి ఎన్నో కోర్కెలు అనుభవించి, అనుబంధాలను ఆత్మీయతను అందరికీ పంచి తుదకు మోహావేశాలను త్రెంచుకుని ఎవరికి చెందనట్టు, ఏమీ పట్టనట్టు వెళ్ళిపోయే జీవితం వొట్టి భ్రమ. ఈ జీవి బ్రతుకు అనే మనుగడలో ఏర్పరుచుకునే బంధాలు ఒక నాటికి విచ్ఛేదం కాక తప్పదు. మనిషి ఒక మైనపు బొమ్మ. అది నీటిలో ఉంటేనే స్థిరంగా కొద్దికాలం పాటు వుంటుంది. ఈ నీరు అనే మిథ్య కరిగిపోయి జీవితం మైనపు బొమ్మలా ఎప్పుడో ఒకప్పుడు కరిగిపోక తప్పదు. ఒక అందమైన బొమ్మ పగిలిపోతే మరుక్షణం వద్ద పసిపిల్లాడిలా దుఃఖిస్తున్న మావయ్యను ఎలా ఊరడించాలో చేతకాలేదు. కళ్ళనిండా జారుతున్న కన్నీటి మమతను తుడిచి పెట్టడం ఎవరి తరం కాదు. చితి ముందు నిలబడ్డ మధు నన్ను చూసి వచ్చాడు.

"సారీ మధూ .... యిలా జరుగు .... "

పూర్తిగా చెప్పలేక నా నోరు మూగపోయింది. ముఖంలో చూడలేని నిర్లిప్తత నిర్వేదం నింపి "అంతా దైవలీల" అంటూ వెళ్ళిపోయాడు, వెళ్ళిపోతున్న మధువంక చూసిన మావయ్య కళ్ళలో క్రోధం, హేయభావాన్ని చూడగలిగాను. నా వంక చూసి, "విష్ణూ! ఈ జీవితంలో భగవంతుడు ఎందుకో యింత నిర్దయగా శపించాడోయ్, కాకపోతే అది గుండెల్లో

చిచ్చు రగిల్చిపోతుందా, పచ్చని బ్రతుకును నాశనం చేసుకుంది. ఏమిటో వెధవ జీవితం. నేను అనుకున్నది ఎప్పుడు జరిగిందిలే. నువ్వు ఆనాడు పెళ్ళికి తల ఊపి ఉంటే నాకు ఈ నాడు యిలా జీవితాంతం ఏడ్చే బాధ తప్పిపోను. నువ్వు కాలదన్నినా దాని మనసు మాత్రం నిన్నే కలవరించింది. అందుకే ఆఖరి ఘడియల్లో నీకు టెలిగ్రామ్ యిచ్చాను. బాధపడే యోగం ఉంటే విధిలిఖితాన్ని మార్చుకోవడం మన తరం కాదు." మాటల్లో నిష్పూంత, నిరాశ, నిబిడీకృతమైన వేదన. ఏం మాట్లాడాలో, ఏలా మాట్లాడాలో అర్థంకాని అయోమయ పరిస్థితి. యిద్దరి నడుమ నిశ్శబ్దం నిలబడింది. చితిపూర్తిగా కాలకముందే విశాలతో ఉన్న అన్ని బంధాలను పూర్తిగా త్రెంచేసుకుని ఇంటికి బయులుదేరాం. ఊహ తెలియని వయస్సులో విశాలతో ఆడిన ఆటలు, ఒకే యింటిలో పుట్టి పెరిగిన అనుబంధం, ఆత్మీయత మనస్సులో ముళ్లులా గ్రుచ్చుకుంటోంది. తిరిగి గుమ్మంలో కాలుపెట్టే సరికి అత్తయ్య బావురుమంది. "ఆనాడు కూతురును కాదన్నాడు – మళ్ళీ ఈ రోజు కళ్ళనీరు తుడవటానికి వచ్చినట్టున్నాడు" ఎవరు ఉన్నారో గమనించే స్థితిలో లేను. ఆ యింటి వాతావరణం పాతదే అయినా అప్పటి పరిస్థితి మాత్రం కొత్తగా వుంది. ఓ మూల కూర్చుని మౌనంగా బాధపడే మావయ్య. ఒక ప్రక్క అత్తయ్య ఏడ్పు చూడవచ్చిన వారి పరామర్శలు చూచే సరికి శరీరంలో వణుకు ప్రారంభమైంది. ఆ స్థితిలో, ఆ క్షణంలో వెళ్ళిపోవాలనుకుంటే – ఆ పరిస్థితిలో అంత సబబు గాదనిపించింది. ఉద్యోగరీత్యా మరునాడు వెళ్ళక తప్పలేదు. వీధి చివరిదాకా సాగనంపడానికి వచ్చిన మావయ్య 'యిన్నాళ్ళు నువ్వులేకపోయినా అది వుండేదని సరిపెట్టుకునే వాళ్ళం. అది పోయింది. ఆ ఆశా తీరిపోయింది. నువ్వు దూరంగా వెళ్ళిపోతున్నావు మా రెండు జీవితాలకు యిక ప్రశాంతి లేదు. అప్పుడప్పుడయినా రావటానికి ప్రయత్నించు" మాటల్లో పొర్లుకొస్తున్న కన్నీరు ఉంది. నేను బయలుదేరేటప్పటికి మధు ఎక్కడా కనిపించలేదు. మావయ్యను అడిగాను, "ఎవరికి తెలుసు .... కట్టుకున్న దానిని ఆలనా పాలనా చూడకుండా విలాసాలతోనే దాని జీవితాన్ని నాశనం చేశాడు. కర్మ కాలి యిలాంటి వాడు దొరికాడు." అలా మధు మీద అంత అభాండం వెయ్యటం నాకు నచ్చలేదు. శెలవు తీసుకుని స్టేషన్‌వైపు నడిచాను. ఆలోచిస్తూ నడుస్తున్నాను 'విశాల చావే' విస్మయంగా తోచింది. విశాల చావుకు నా బాధ్యత ఏమైనా వుందా – అనే ఆత్మ పరిశీలనలో గతం గుర్తురాక తప్పలేదు. ఒకరోజు భోజనాల దగ్గిర "5 ఏళ్ళు వచ్చాయి కదూ ముహూర్తం పెట్టించేస్తాను" అన్నాడు మావయ్య.



వడ్డిస్తున్న అత్తయ్యా, తింటున్న మావయ్యాకూడా నా నుండి వెలువడే సమాధానానికి ఆత్రంగా ఎదురు చూస్తు న్నారు. యింత హఠాత్తుగా ఈ ప్రస్తా వన ఎప్పుడో ఒకప్పుడు వస్తుందని తెలుసు. తెలుసుండికూడా ఏం చెప్పాలో ఎన్నడూ ఊహించలేదు. దానికి కారణం యిటువంటి ప్రస్తావన ముఖాముఖీ రావడం యిదే ప్రథమం కనుక. నిమిషాలు కదులు తున్నాయి. కంచంలో నా చేయి కదల లేదు.

"ఏం అంటావు" ఇక చెప్పక తప్ప దనిపించి "నాకు యిప్పట్లో వివాహ ప్రసక్తి లేదు. జీవితంలో ఏం తక్కువో తెలియదు—కాని ఏదో ఉంటే బాగుండు ననే తపన వుంది. నా వయస్సులో వుండే అనురక్తిపోయి విరక్తి భావం ఏర్పడింది. అది ఒక పట్టాన పోదు. మీరుమిక్కిలి విశాలను నేను ఆ దృష్టితో....చూ ...డ ...లే....దు". నా మాటలు వింటూనే అత్తయ్య ఈసడింపుగా గదిలోంచి వెళ్ళి పోయింది. ఎప్పటినుండో కిటికీ దగ్గర

నిలబడ్డ విశాలను అప్పుడే చూశాను. నా చూపును తప్పించుకుంది. బిడ్డలా పెంచి నందుకు వాళ్ళ కోరికను మన్నించి, నేను ఏర్పరుచుకున్న పరిధి దాటి ఈవలకు రాలేకపోయాను. నన్ను పెంచడంలో ఏమైనా కొద్దో గొప్పో స్వార్థం ఉంది ఉంటే అది ఈ విషయంలోనే కావచ్చు. ఆరోజున పెళ్ళిం అలాంటిది కాకపోయినా ఎదిగిన పిల్ల అందుబాటులో వుండడంవల్ల అలాంటి తలంపు కల్గడం అతి సహజం. విశాల అంటే ప్రేమ, అభిమానం వున్నాయి కాని ఆ పవిత్రతను అపవిత్రం చేయలేను. వాళ్ళు ఎప్పటినుండో అనుకొని వుండవచ్చు. ఆ అనుకుని వున్న ఈ విషయాన్ని నేను కాదు పొమ్మంటే వాళ్ళ మనస్సుకు ఏర్పడే ఆవేదన భరింపరానిదే. బాధతో ఆవేశంతో నా గదిలోకి వచ్చి కళ్ళు మూసాను. గదిలో వెలిగిన లైటుకు కళ్ళు చిట్లించి చూడగా ఎదురుగా మంచినీళ్ళ గ్లాసుతో నిలబడ్డ విశాల కనిపించింది. ఆమె వంక చూడాలంటే ఎప్పుడూ లేని భయం గుండెలో ఆవరించి ఏదో నిస్సత్తువ వొంటి నిండా నిండుకుంది. చేతిలో గ్లాసును బల్లమీద పెట్టి నిలబడింది. నిలబడ్డ విశాల ముఖం తెల్లగా పాలిపోయింది. ఆమె అలా నించోవడం ఏదో చెప్తుందనే భ్రాంతిని కల్గించింది. కాని ఏమీ చెప్పలేదు. నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ — "క్షమించగలవా" అన్నాను. ఆ అర్థింపు అసమంజసంగా నాకే తోచింది. "ఎందుకు—బావా నిన్ను క్షమించడం" అంటుందేమో నని ఆశగా చూసాను. అలా అనలేదు, అసలు పెదవే కదల్చలేదు. కాలం ఎంత భయంకరమైందో అప్పుడు అర్థమైంది. గదిలో ఉన్న యిద్దరు మనుష్యుల అంత రంగాలలో మాటలు కొల్లలు. అవి పెదవి దాటి మాత్రం బయటకు రాలేవు. ఇంకా భయపెడుతున్న నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ "నేను రేపు విశాఖపట్నం వెళ్తున్నాను అక్కడ మా స్నేహితుడు ఉద్యోగం చూస్తానంటే..."

"ఏం బావా! భయపడి పారిపోతున్నావా". ఆ మాటలు గుండెల్లో గ్రుచ్చుకొన్నాయి. ఆ మాటకు సరైన సమాధానం ఉన్నట్టు అన్పించక ఏం చెప్పలేక—ఏదో చెప్పాలనే తపనలో "నువ్వు ఎలా అనుకున్నా సరే! ఏలా ఊహించినా సరే....కాని... ఒకటి మాత్రం గుర్తు చేయాలి. నిన్ను నాకిచ్చి కట్టబెడతారనే భయంవల్ల మాత్రం కాదు. చిన్నప్పటినుండి నాతో పెరిగిన నీ స్నేహం నేను మరువలేను. అదివాక తీయని అనుబంధం ఆ బంధం స్నేహబంధంగా కలకాలం నా గుండెలో నిలిచిపోతుంది. నీ జీవితంలో పెనవేసుకున్న ఈ స్నేహ లతను కించపరచేలా ప్రవర్తించి వుంటే నన్ను క్షమించు. ఇంకో మాట వింటానంటే నాకు తెలియని విరక్తి నన్ను ఆవరించి ఈ సంసార సుఖాలకు అతీతంగా బ్రతికేయాలనే వాంఛ నాకెందుకో మనస్సులో


నాటుకొనిపోయింది. ఈ వైరాగ్యం, ఈ వేసులుబాటు జీవితం వెనక కొద్దో గొప్పో ఆధ్యాత్మిక చింతన వుందేమోనని అనుమానం యిప్పుడిప్పుడే కల్గుతుంది. ఎందుకో తెలియని జీవితంలో ఏదో పరమార్థం అన్వేషించాలనే వెర్రి తపనలో వుంటి నీ లాంటి అందమైన జీవితాన్ని నా పిచ్చి ఆలోచనలకు ఎరగా వాడుకోలేను, నీ కంటికి నచ్చిన వాడిని నువ్వు....' చెప్తూ విశాలకేసి చూసాను. కళ్ళనిండా నిండుతున్న కన్నీరు చెంపలమీద ధారాపాతంగా కారుతుంది. కారే కన్నీటిని ఆపుకోలేకో, లేక నా నుంచి దూరంగా జరిగిపోవాలనే సంకల్పంతోనో గది దాటి వెళ్ళింది. ఆమె మనస్సు పడే బాధను తలచుకుంటే హృదయం జాలితో నిండిపోయింది, నన్ను నేను పరిశోధించుకుంటే నావల్ల తప్పు లేదనిపించింది. ఆ కాస్సేపు షాక్‌తో సతమతమైన మనస్సు ఉదయం నిద్రలేచే టప్పటికి కాస్త కుదుట పడింది. ఉదయం లేవగానే మావయ్యకు నా నిర్ణయం చెప్పాను. నేను అనుకున్నంత ఆశ్చర్య పడకపోవడం నన్ను ఆశ్చర్య చకితుణ్ణి చేసింది. సామాన్యంగా అంతుపట్టని మనస్తత్వంగల మావయ్య ఏ కాస్త బాధ పడినా పైకి వ్యక్తం కానీయడు. ఒక రకంగా చెప్పాలంటే పంచకాలు పంచే కొట్టు అయినా మనస్తత్వం. ఇంత మంచి మనుష్యులకు దూరంగా పారిపోవడానికి ప్రయత్నించే నా సంకుచిత మనస్తత్వం నాకే బోధపడని స్థితి అప్పటిది. వచ్చే ముందు విశాల గురించి ప్రత్యేకంగా చూడగా వెనక వరండాలో శూన్యంలోకి చూస్తూ కూర్చుంది. ఆ కళ్ళలోని దైన్యాన్ని దీనత్వాన్ని చూసి పలకరించడానికి భయం వేసింది. ఎదురుగా నుంచున్న నన్ను చూసి నావైపు తిప్పింది. ఆ చూపులో జాలి, ప్రేమ, అనురాగం అంతకన్నా నిస్సహాయత నిండి వున్నాయి. ఏదో భయంకరమైన సుడిగుండాలలో బలాత్కారంగా త్రోయబడే మనిషి రక్షించమని అర్థించే చూపులా వుంది. చూపుకు తట్టుకుంటూ, శక్తిని అంతా కూడదీసుకొని "వెళ్తాను విశాలా"

అని చెప్పగలిగాను.

"ఊ....." ఆ స్వరం ఎక్కడనుంచి వచ్చిందో తెలీదు. కానీ అది అసమ్మతో, సమ్మతో అంతకన్నా తెలియదు. ఏదీ అర్థం కాకుండానే వెనుదిరగబోతూ 'బావా' అన్న విశాల పిలుపు విని ఆగాను.

"అంతమైన మనుష్యం — మనసులు యింత వక్రంగా ఎందుకు ఉంటాయో అర్థం కాదు నాకు. నీ నీడలో కలకాలం నిలిచి పోదామనుకుంటే నువ్వు నా నీడ అంటేనే భయపడి పారిపోతున్నావు. కన్నెగా నేను కన్న కలలు నా కళ్లముందే కడతేరి పోయాయి. ఒక ఆడదాని మనస్సు యిన్నాళ్ళు నువ్వు అర్థం చేసుకోలేదంటే నీ తప్పుకాదు అది కేవలం నా ఖర్మ. నా మనస్సులో మొగ్గగా నీ రూపం పెరిగిన నాడే నువ్వు దాన్ని త్రుంచి వేయవలసింది. ఈనాడు వున్న బంధాన్ని త్రెంచి వేసిపోతూ ఈ క్షోభను, చిచ్చును నా పరం చేసిపోతున్నావు? వెళ్ళు బావా! వెళ్లు. కనీసం అప్పుడప్పుడు రాలేకపోయినా ఉత్తరాలైనా వ్రాస్తూ వుండు" అన్న విశాల మాటలు చురకల్లా తగిలాయి. విశాఖపట్నం చేరుకున్న అనతికాలంలోనే ఉద్యోగం దొరకడంతో కొంతవరకు మనస్సులో చెలరేగే సంఘర్షణను మరచిపోయానే చెప్పాలి. ఆ తర్వాత నెలకే విశాల పెళ్ళి పిలుపు మీద కూర్చుంది. అందగాడు, స్థితిపరుడు, మధును చూసిం తరువాత విశాలకు తగినవాడే అనిపించింది. మధు అన్ని విధాల విశాలను సుఖపెట్టగలడనే భావము కలిగింది. అతని ప్రక్క ఏమీ పట్టనట్టు తనకేమీ సంబంధం లేనట్టు తలవంచుకున్న విశాల మొఖంలో అలసత్వభావం తొణికిసలాడి, ఆశలను వాసలను అమ్ముకున్న మనిషిలా నిర్లిప్తతా, నిలువునా నింపుకుని నిలబడి వుంది. పెళ్ళికూతురులో ఉండవలసిన ఉత్తేజం, ఉత్సాహం రవ్వంతలేదు. సునుసిగ్గు దొంతరులలో తాళి కట్టిన భర్త చేష్టలను క్రీగంట గమనించి పులకించిపోయే కొత్త పెళ్ళికూతురు ఛాయ అంతకన్నా లేదు. రెండు మూడుసార్లు తల ఎత్తిన విశాల. నన్ను చూసి యిష్టం లేనట్టుగా మొఖాన్ని దించేసుకుంది. ఆమె చూపిన చూపులోని అయిష్టతకు మనస్సులో ఏదో ప్రేరణ జరిగి కొంచెం యిబ్బందిగా ఫీలయ్యాను. మావయ్య బలవంతంమీద ఆ నాలుగు రోజులు ఉండక తప్పలేదు.

మళ్ళీ యింతలోనే వూహించని పరిస్థితులలో రావడం, వచ్చి విశాల కనిపించక, ఇంకెప్పుడూ కనిపించని చోటుకు వెళ్ళిపోయిందన్న కఠోర సత్యాన్ని ఎదుర్కొనవలసి రావడం జరిగింది. తాను చచ్చి సాధించింది ఏమిటో అర్థంకాకపోగా అసలు చావుకు కారణం బోధపడలేదు. విశాల చావుకు కారణం పెళ్ళిచేసి తన బాధ్యతను నిర్వర్తించిన మావయ్యా? తాళికట్టి తన దానిగా చేసుకున్న మధా? మావయ్య అనుకోవడానికి అంతకారణం కనిపించదేమ. ఒక వేళ మధు అయితే?




ఏమోకావచ్చు. భార్య పట్ల సరైన ఆదరణ చూపించక-భార్యాభర్తల మధ్య చెలరేగే వివాదం చిలికి చిలికి గాలి వాన అయి ఒక నిండు ప్రాణం బలి తీసుకోడానికి ప్రేరేపించి ఉండవచ్చు. నా ఊహకు అందింది సరైనదే అనిపించి, మధు అంటే మంచి అభిప్రాయం సడలి ఒక న్యూనత భావం ఏర్పడింది. దానికి తగ్గట్టుగా సన్న మావయ్య అన్న మాటల్లోని భావం మరింత నా ఊహను ధృఢపరిచి, మధే పూర్తిగా, స్పష్టంగా, సహేతుకంగా విశాల చావుకు కారకుడని నిర్ణయం చేసేసాను. తెగని ఆలోచనలు ప్లాట్ ఫారమ్ మీద ట్రయిన్ రాకతో విలిచిపోయాయి. కదులుతున్న ట్రెయిన్‌లో కూర్చుని ఊబొలాలు-పొలాల మధ్యనున్న దేవతల గుళ్ళు మళ్ళీ ఎప్పటికి చూస్తానో అనే తలంపు కల్గగానే గుండె అరల్లో పొర్లుకొన్న [illegible]న్నీటికి కళ్లు చెమర్చాయి. ట్రెయిన్ అవుటర్ గేట్ దాకా వచ్చింది, గేటు ప్రక్కనే ఉన్న శ్మశానంలో అందాలన్నీ త్రెంచుకుపోయిన విశాల శేషాలు కడసారి చూడాలనే తలంపు కల్గి కళ్ళతో నిన్నటి ప్రదేశాన్ని వెదుకుతే అక్కడి దృశ్యంచూసి ఉలిపాటు నివ్వెరపోయాను. నిన్నటి ప్రదేశంలో మిగిలివున్న చితా భస్మంముందు ముకుళిత హస్తాలతో నిలబడ్డ మధు నా కంటికి వలుపులా మెదిలాడు. అతనిగురించి నేనుఅనుకున్నది పొరపాటు అని గ్రహించడానికి ఆదృశ్యం చాలు. అయితే విశాల చావుకు కారణం మావయ్యా కాదు మధు అంతకన్నా కాదు. యిక మిగిలింది నేనే. ఏమో, [illegible] ప్రశ్నగానే మిగిలిపోయింది.

❋

అగ్నిని ఉరితీయండి అను జీ. ఓ.

కె. శివారెడ్డి

శవాలయినా
మనిషికొక ఫైర్ ఇంజన్ కాపలా పెట్టండి.
ఎటువంటి నిప్పు ఎక్కడా ఉండరాదు.
మంటనేది పనికిరాదు
ఆకలనేది మంటల్లోకెల్ల గొప్పమంట
ఈ మధ్య పరిశోధనల ద్వారా ఋజువయింది.
ఆకలి వెధవలు దేశద్రోహులు.
ఆకలి మాట వదిలేసి ఆధ్యాత్మికంగా ఆలోచించండి.
మంటే కాదు
వేడనేది పనికిరాదు—ఎక్కడయినాసరే!
చలి, చీకటి మన వారసత్వాలు.
జాగ్రత్తగా కాపాడుకోవాలి మరి.
శవాల్లో అయినా సెగ ఉండరాదు.
ఒకళ్ళకంటె ఎక్కువ ఒక్కడ ఎవ్వరూ గుమిగూడరాదు.
ఎండు పుల్లల్లా—రెండు శవాలయినా రాచుకుంటె
నిప్పు రావచ్చు—నిప్పును నిషేధిస్తున్నాం.
చూస్తున్నాం
సాంప్రదాయకంగా సూర్యుణ్ణికూడా పాతెయ్యాలని.
ఎవ్వరూ తల పైకెత్తరాదు.
సాధ్యమైనంతవరకు కళ్ళు తెరవరాదు.
కళ్ళ రెప్పల్ని కుట్టేయండి.
కళ్లు లేకపోయినా—సత్తలు బతుకుతున్నాయిగా—
ఆనంద ప్రశాంత నిద్ర
ఎక్కువగా నిద్రపోండి.... ఆరోగ్యం—
పగలల్లా నిద్రపోయి—రేత్రి గోగాడండి.
అగ్నికి వారసులయిన రచయితల్ని వెతికి పట్టుకుని ఉరితీయండి.
ఎందుకంటే—తగుచర్యలు—తీసుకున్నా—వాళ్లు
గాలిమీద గీతాలు రాసి—గుండెల్లో—జనం గుండెల్లో ప్రసారం చేస్తారు.
నిప్పు చల్లి పెంచడం వాళ్ళ పని—వృత్తి కాబట్టి
వాళ్ళతోపాటు అగ్నిని ఉరితీయండి.



గణేష్ పాత్రో

"నాకు పెళ్ళయింది. ఇష్టం లేకుండా అయింది. శకుంతల అన్నట్టే అయింది. ఒకడి పవిత్రానికి ముడిపేశారు నన్ను. గాని ఇంత గొప్ప ఆశయాలున్న మీరు – నా మనసు తెలుసుకోడానికి ప్రయత్నించారా? మా అమ్మా, నాన్నా పడుతున్న ఆతృతతో సరిపుచ్చుకున్నారే గాని, నా మాట మీ కెందుకు తట్టలేదు? జబ్బుంది. అది మీకు కావాలి. మీ అమూల్యమైన మంచితనం ఖర్చు కావాలి. అదే ధ్యాస. గాని, పెళ్ళి చేసుకొనే యోగ్యత, జబ్బు పిల్లలకి లేదన్న సమాజం–ప్రేమించే గుండెలు కూడా ఉండకుండా చెయ్యలేదండి! పెళ్ళయిన తర్వాత యంత్రంలాగా మీ వెంట వచ్చేశాను. మీతో సర్దుకోడానికి ప్రతిక్షణం మనసారా కోరుకుంటున్నాను. గాని మీరే చెప్పారా? బావ నిర్దోషని! అతనే పాపం ఎరుగడని? మీతో నేనన్నాను కూడా అప్పటికే. 'అతను నాకు ద్రోహం చేశాడు– అతన్ని నేను ప్రేమిస్తున్నా'నని! అవునా? అయినా మీరతని అమాయకత్వాన్నే బుజావు పర్చి బావమీద నాకు సానుభూతి కలిగేట్టు చేశారు! బావకి నేనక్కర్లేక పోయినంతవరకే

సీరియల్

జడపదార్థాన్ని నేను. గానీ అది అబద్ధమని మీరు తెలియపర్చగానే నాలో తిరిగి జీవం నిండుతుంది. అలా ఎవరైనా చేస్తారండీ? లోకంలో చూడండి. ఎంత ఈర్ష్య? ఎంత కుళ్ళు?! భార్య మరో మగాడి గూర్చి మాటాడినా సహించరే? మరి మీరు నా బావ గూర్చి నాతో అంత హితవుగా మాటాడొచ్చునా? అందరిలాగ ఎందుకు ప్రవర్తించకూడదు? ఎందుకు కర్రనుతీసుకుని కన్నెర్ర చెయ్యకూడదు? తెలివి లేని మంచితనం ఎందుకండీ...?

శ్యామలరావు నివ్వెరపోయి వింటున్నాడు.

"ఇంతెందుకు? లోకం దాకా పోనక్కర్లేదు. మా బావ సంగతి చూడండి! నేను బాగా చిన్నదాన్నిగా ఉన్నప్పుడు, మా నాన్నగారు ఉద్యోగాల కోసం గాలిస్తున్నప్పుడు కొన్నాళ్ళు హౌరాలో ఉండే వాళ్ళమట. నాకు గుర్తులేదు. మా యింటి పక్క బెంగాలీలు చాలా మంచివాళ్ళు. మాతో సరదాగా గడుపుతూండే వారట. వాళ్ళకి సునీల్ అని ఒక కొడుకున్నాడట. ఆ కొడుకుని నా కొడుకని చెప్తుకుంటూ నవ్వుకునే వారట. ఆ పసితనంలో ఊహ తెలియని రోజుల్లో పిల్లలం ఆడుకుంటూ వుంటే ఒంటిమీద బట్టకూడా కట్టుకోవాలని తెలియని మాకు, కట్టుకోని పరిస్థితిలోనే ఒక ఫొటో తీశాడట ఆ సునీల్ తండ్రి! కాపీ మా అమ్మకిచ్చాడు. — ఇంతలో రాజశేఖరం మామయ్య ప్రయత్నించి రెవెన్యూ డిపార్ట్‌మెంట్ లో మా నాన్నకి ఉద్యోగమయ్యేట్టు చూసి, రమ్మని టెలిగ్రాం యిచ్చాడు. మేం వొచ్చేశాం. ఆనాటినుండీ మేం నేటి దాకా హౌరా ఎలా వుందో ఎరగం. మా పొరుగు వాళ్ళేమైపోయ్యారో అంతకంటే యెరుగం...

అనుకోకుండా ఆ మధ్య పాత ఫొటోలు తిరగేస్తుంటే ఆ ఫొటో కింద పడింది. ఇద్దరు పిల్లలు కళ్ళకి ఇంపుగా, చూడ ముచ్చటగా వుండి. ఒక మూలగా ఆడుకుంటూ ప్రపంచంతో సంబంధం లేనంత బిజీగా గడుపుకోవడం — నాకు తమాషాగా కనిపించి 'ఎవరు'ని మా అమ్మనడిగాను. జరిగిన కథ చెప్పిందమ్మ నాకు నవ్వొచ్చింది. గానీ మా బావకో? ఈర్ష్య. తనతో తర్వాత చెప్పినపుడు 'అంత భద్రంగా దాచుకున్నావన్నమాట' అనేశాడండి! నాకు భయం వేసింది. అమ్మకిచ్చేశాను. ఆ వయసులో నాకు మరో ఫొటో లేదు అందులో నేను చాలా ముద్దొస్తున్నాను. ఆ ఫొటో నాకు చాలా ఇష్టం. గానీ అమ్మ దగ్గర్నుండి తీసుకుని చింపిపారేసేవరకూ మా బావ వూరుకోలేదు. చింపేశాను."

ఆగింది సరోజని.

ఏదో ప్రారంభించి మరేదో చెప్తూ పోతున్నట్టు అనిపించింది శ్యామలరావుకి.

"గానీ చింపేయించాకంటే ఎందుక

జరిగిన కథ

శ్యామలరావు, కృష్ణమోహన్ స్నేహితులు. మానసికంగా బాధపడే అమ్మాయిని మాత్రమే పెళ్ళి చేసుకోవాలని శ్యామలరావు ఆశయం. కృష్ణమోహన్ ప్రేమించిన సరోజనికి ఫిట్స్ జబ్బు ఉండడంతో వారి పెళ్ళికి అతని తల్లి ఒప్పుకోదు. శ్యామలరావుకు సౌదరాణి విచిత్రంగా పరిచయమయింది. ఆత్మహత్య చేసుకోబోతున్న సౌదరాణిని ఆ ప్రయత్నంనుంచి విరమించేలా చేశాడు. చిన్న వయసులోనే విధవైన తన చెల్లెల్ని చేసుకోమన్న స్నేహితుడు సాహూ కోరికను నిరాకరిస్తాడు శ్యామలరావు. ఫిట్స్ జబ్బు ఉన్న సరోజను చేసుకోవాలని నిశ్చయించుకుంటాడు. కృష్ణమోహన్ తల్లి ఆడిన నాటకంతో శ్యామలరావు, సరోజల పెళ్ళి జరిగిపోతుంది. సరోజ నెమ్మదిగా కృష్ణమోహన్‌ని మరిచిపోయి శ్యామలరావుని హృదయపూర్వకంగా ప్రేమించసాగింది. కృష్ణమోహన్ తన భర్త స్నేహితుడని, అతనికి తెలియకుండా ఎన్నో నాటకాలాడి తన పెళ్ళి జరిపించాడని తెలిసిన సరోజ కృంగిపోతుంది. కృష్ణమోహన్‌కిచ్చి చేసే ఉద్దేశ్యంతో అతని మేనమామ కూతురు సుజాతను తీసుకొచ్చి తమ యింట్లోనే పెట్టుకొనే నిర్ణయానికి వస్తారు కృష్ణమోహన్ తల్లిదండ్రులు. సుజాత తన చిలిపితనంతో కృష్ణమోహన్‌ని ఆకట్టుకోసాగింది. శ్యామలరావు హైదరాబాదు కాపురం పెట్టాడు. అతనితో పాటు సాహూ అతని చెల్లెలూకూడా వెళ్ళారు. శ్యామలరావుకి సరోజనికీమధ్య కృష్ణమోహన్ విషయంగా ఘర్షణ వచ్చింది.

నంటారు?" మళ్ళీ చెప్పసాగింది, "నా మీద ప్రేమ. నేను పూర్తిగా అతని సొత్తే కావాలని పాపం ఆరాటం. ఆ ఆరాటం ఎందుకుంటుంది? నా అవసరం అతనికెంత గనుక! మీకు తెలదండి!! నేను కాకపోతే మరో జబ్బు మనిషి, మరో ఓటి మనిషి. మరో నిస్సహాయురాలు. అంతే! ఎందుకని ఒకరికొకే అంకితం కావడం వైయక్తికమైన ఆసక్తికి నిదర్శనం! ఎవరికైతేనేం తాను అంకితమైపోతే చాలుననే ఆదర్శం, అనాసక్తమైన ఒక ధర్మం! కాపురాల్లో ఒకరిపట్ల ఒకరు ధర్మాలు అనుసరించడం కంటే, ఒకరిమీద ఒకరు ఆసక్తి పెంచుకోవడమే చాలా ప్రధానమైంది. పెద్ద మాటలు మాట్లాడుతున్నానేమో! అంతేసి మాటలు మాట్లాడే అర్హత నాకు లేదేమో...! కాని ఆ కొరత మీరిచ్చారు. అసలు నేను మాట్లాడుతున్నానా? ప్రకాశంగా ఆలోచిస్తున్నాను. వినండి. మీ ధర్మం నాకు గౌరవనీయమైందే. కాని ప్రేమాస్త్రం

కాలేదు. నేను చాలా మామూలు మనిషిని. ఈర్ష్యలేని ప్రేమ ప్రేమే కాదని మా బావ నాకు సమ్యక్ం ఏర్పరచేశాడు అది నిజం కూడా! ఎందుకు నిజమో తెలుసా? ఇప్పుడిప్పుడే మిమ్మల్ని నేను ప్రేమిస్తున్నాను గనుకనే, మీకూ కుముదినికీ సంబంధం వుందని తెలియగానే ఈర్ష్య పడుతున్నానండీ నేను. బాధ పడుతున్నాను."

శ్యామలరావు ఆశ్చర్యపోయాడు.

"ఏమిటి?" అడిగాడు.

"ఏం కాదు? ఇంతవరకూ మీరు నాకీ నిజం చెప్పలేదు. నిజాన్ని దాయడం అబద్ధం ఆడటం కంటే పెద్ద తప్పు. అలాంటి తప్పులు మీలాంటి వారు చెయ్యకూడదు." ప్రయత్న పూర్వకంగా నవ్వింది సరోజిని.

"లేదు. నిజాన్ని దాయడమేం లేదు. గానీ మా మధ్య సంబంధం ఏం లేదు" నిజాయితీగా జవాబు చెప్పాడు శ్యామలరావు

"అదిగో, అబద్ధం కూడా ఆడేశారు." మళ్ళీ నవ్వింది. "అక్కర్లేదండీ! అబద్ధం కొన్నిచోట్ల గౌరవంతో ఆడతాం. మరికొన్నిచోట్ల పిరికితనంతో చెప్తాం! గానీ ఈ రెండూ మీకు నా వద్ద వుండక్కర్లేదు. మీ యిద్దరికీ ఏ సంబంధం వుంటే నాకేం? కట్టించుకునే దాన్నయితే మీరు అసంకల్పితంగా కుముదినికి స్నానం చేస్తున్నప్పుడు ఎదురుపడడం, ఆ క్రీడలుగా చిత్రించుకోవాలి. అపద్ధర్థంగా మీ తోటలో అనుకోవడం, అవసరంగా మీరు పూనుకున్నారనుకోవాలి. మీ ఇద్దరిమీదా అనుమానంతో రగిలిన భర్త గుండె ఆగి మరణించినట్టు తెలిసి. నేను నెత్తి బాదుకుని ఏడవాలి. అన్నకి మెతుకులు కంచి పెట్టడంకోసం కుముదిని మనతో ప్రయాణం కడితే, అది మీ పన్నాగమనుకుని నేను మీతో యుద్ధం చెయ్యాలి. గానీ ఇవేవైనా చేస్తున్నానా? లేదు. నా కెందుకు? మీరు నాకు నీడ నిచ్చారు నా మెడలో తాళి కట్టారు. ఆ సౌభాగ్యం కోరవడుతుందనేగా మీ జాలి? తాళి బొట్టుకోసం తపించి పోతున్నాననేగా మీ బాధ? అది తీరిపోయింది."

"సరోజనీ! నువ్వు ఎప్పుడూ లేనంత ఎక్కువగా, ఎక్కువ క్రూరంగా మాటాడుతున్నావు. సరోజనీ! ఇవన్నీ నీకు కుముదిని చెప్పిందా?" ఆవేదనతో శ్యామ్రావడిగాడు.

"ఏం, ఇప్పుడు కుముదినిమీద నిందు మపు పడతారా నెళ్ళి? పాపం ఆ పిల్ల చెప్పాలని చెప్పలేదు. అమాయకంగా మరింట్లోంచి మీ ఫోటో ఒకదానిని ఎత్తుకుపోతూ నాకు పట్టుబడిపోయింది. ఎందుకనడిగితే ఏడ్చింది. దబాయిస్తే నిజం చెప్పింది. చెప్పింతర్వాత నేనేమీ అనలేదు సుమండీ కుముదినిని! ఓదార్చాను. బుజ్జగించాను. బాధ పడొద్దని చెప్పి, నా కథకూడా చెప్పాను. చివరికి నవ్వించాను కూడా! ఈ నేరం



పెట్టుకొని యింటికి రావడం మానే యొద్దని మరీ మరీ చెప్పాను. అయినా రావడం మానేసింది లెండి.''

ఇంత కథ తనకు తెలియకుండా ఎప్పుడు జరిగిపోయిందో— శ్యామలరావు ఆశ్చర్యపోయాడు.

సరోజని పెద్దదానిలాగ, వేదాంతిని లాగ నవ్వింది.

''ఎందుకండీ అలాగ కంగారు పడతారు? ఇద్దరం ఒకరికొకరం సరిపోయాం కదా? దొందుకు దొందే...?

“కాదు సరోజనీ!” శ్యామలరావు ఖండించాడు. “నీ పరిస్థితికి సరైన కారణాలున్నాయి. నిన్ను నువ్వు చులకన చేసుకోకు. నీ మీద నాకు ఇప్పటికీ ఏలాంటి దురభిప్రాయం లేదు. గాని నన్ను గూర్చి నువ్వు హీనంగా అనుకోవడంలోనే నాకు బాధగా వుంది. కుముదినికి నాకూ మధ్య సంబంధం అంటూ ఏం లేదు సరోజనీ! ఆ అమ్మాయిమీద జాలిపడ్డాను. ఆవిడ బ్రతుకు నాకే కాదు, ఎవరికైనా జాలి గొలుపుతుంది. జాలి ప్రేమంటావా? ఒక పరిస్థితిలో కుముదినిని పెళ్ళి చేసుకోవాలనుకున్న మాట నిజమే! గానీ అది ప్రేమతో కాదు.''

''కరెక్ట్!'' సరోజని అందుకుంది. ''ప్రేమతో కాదు, జాలితో! అంతేనా? 'జాలి ప్రేమంటావా' అని అడిగారు. నేనే మిమ్మల్ని అడుగుతున్నాను. జాలి ప్రేమంటారా? కాదు! మరి నన్ను జాలితోనే కదూ మీరు చేసుకున్నది? గాని నాకు జాలి అక్కర్లేదండీ! ప్రేమ కావాలి! మమత కావాలండీ! ఒకరి జాలికి

బ్రతికేదెం నా కిష్టం లేదండీ! నన్ను ప్రేమించే మనిషి ఈ భూమ్మీదనే, నాలోనే జీవిస్తూ వుండగా నేను మరొకరి చాకిరీలో జీవితాన్ని కైంకర్యం చేసుకోవలసిన అవసరమేమిటి చెప్పండి?" మళ్ళీ సరోజని జాలిగా ఏడవసాగింది.

శ్యామలరావుకి కంగారు వేసింది.

"కాదు సరోజనీ, నేను నిన్ను ప్రేమిస్తున్నాను."

"అబద్ధం! నా డబ్బును ప్రేమిస్తున్నారు. లోకంలో అనేకులు, పెళ్ళాల డబ్బును ప్రేమిస్తారట! గానీ మీరు ఇటీవల నా డబ్బును ప్రేమిస్తున్నారు. నా మీద జాలి పడుతున్నారంతే. కానీ ఈ పని కౌముదిని పట్టి బావుండేది కదండీ? అతనికైన మీ జాలి చాలా అవసరం కదా? నా కవసరమా?"

సరోజని వేసిన ఆ ప్రశ్నతో తండ్రి చెప్పిన న్యాయబద్ధ ఉదాహరణ స్ఫురణకు వచ్చింది శ్యామలరావుకు. అయితే తాను చెప్పుకోలేదా? శ్వర్గపుచ్చారా మందిలాకోలేన్నా?

"మీరు కోలుకోలేని ఆరోగ్యాన్ని నా కోసం ఖర్చుపెట్టారు." అదే మాట సరోజనిది. "కోమాలో సరోజని బ్రతుకుతుందని, జాలిపడి పీకేసి ఇంట్లో పెట్టుకున్నారు. మీరు కాదు, అమ్మాయిని పెంచుతున్నారు. గానీ మా అమృతమంతా మట్టిపాలు. మీకు మిగిలేది నష్టాలు, కష్టాలు! ఈ సరోజని ఇలాగే నేలపాలు!" వెర్రిదాని లాగ నవ్వుతూ అక్కడినుండి కదిలి వెళ్ళింది సరోజని.

శ్యామలరావు అవాక్కై కూర్చున్నాడు. అన్యాయం చేసిన పాపంతో పాటు, అవసరం లేనిచోట ఖర్చుచేసిన నష్టమొకటి. రెండూ వెనక్కి తీసుకునే వీలుపడని నేరాలు చేశాడు తను. అయితే తన జీవితం అసంపూర్తిగానే కడవరకూ మిగిలి పోతుందా? తను సరే, సరోజని మాటేమిటి?

నెమ్మదిగా బయటకు నడిచాడు.

కౌముదికి బుద్ధిలేదా? కౌముదివల్లనే ఈ అసంబద్ధమయిన ప్రతిష్టంభన తమ సంసారంలో కలిగింది. ప్రేమించడం నేర్చుకుంటున్న సరోజని, తనను నిశ్చయంగా ప్రేమించి, మోహన్‌ని మరచిపోయే క్షణం దేది. తానే మరిపించేవాడు. గానీ వీలులేకుండా చేసింది కౌముదిని. కౌముదికి తనేం ద్రోహం చేశాడు. తానుగా ఏమీ ఆశలు కల్పించ లేదు కదా? తన నెందుకు ఇరికించింది?

సాహూ వుంటున్న ఇంటివైపు వడివడిగా నడవసాగాడు, శ్యామలరావు. అదొక నాలుగిళ్ళ వాకిడి. ఇరుకు గదులు ఇరుకు జీవితాలు. అందులోనే సాహూని వుండమన్నాడు శ్యామలరావు. గానీ తండ్రికి ఇచ్చిన మాట నిలబెట్టాడు సాహూ.

తలుపు తోసి లోపలి కెళ్ళబోయేసరికి గది భీభత్సంగా వుంది. ఒక మూల కౌముదిని ముడుచుకొని వెక్కి వెక్కి ఏడుస్తోంది. సాహూ వెర్రివాడి

లాగా గదంతా చిందులు తొక్కుతున్నాడు.

"పారేస్తాను. ఏడిచావంటే నరికేస్తాను. చేసిన పని చాలనట్టు ఇంకా ఏడుపొకటా? వెంటనే బయల్దేరు. మనూరు బస్ దొబ్బేస్తాను. అసలు నాన్నకీ ఈ విషయం తెలిస్తే ఏం చేస్తాడన్న భయమేమైనా వుందే నీకు?" చివరి వాక్యంలో ఆవేశ మెచ్చిందేమో, ఒక్క ఉరుటున వెళ్ళి కౌముదిని జుట్టు పట్టుకున్నాడు సాహూ. ఆ వూపులో గోడకేసి బాదేసే వాడేగానీ శ్యామలరావు అడ్డుకున్నాడు. 'మతి పోయిందా?' అంటూ వెనక్కి లాగి మంచంమీద సాహూను కూర్చోబెట్టాడు. అతని పక్కనే తనూ కూర్చున్నాడు.

"పోతోంది శ్యామలరావ్! మతి పోతోంది. చిన్నప్పటినుండీ ఒకేచోట కలసి మెలిసిన చెల్లెలు, మనసు తెలిసిన చెల్లెలు, నా సొంత చెల్లెలి కంటే ఎక్కువగా చూసుకుంటూన్న చెల్లెలు నాకు దగా చేస్తే మతి పోదూ?" ఉస్సురని తల పట్టుకున్నాడు.

"ఏం జరిగింది సాహూ?" నెమ్మదిగ అడిగాడు శ్యామలరావు.

"అదెవడితోనో ప్రేమ లేఖలు..." వాక్యం పూర్తి కాకుండానే సాహూకి కోపం వచ్చింది. మంచంమీద నుండి

చెయ్యెత్తి లేచిపోయాడు. శ్యామల రావు మరొకమారు అడ్డుకున్నాడు. "ఇది మాలో తప్పు ఘటించింది శ్యామా. మొగుడుంటుండగానే నిన్ను ప్రేమించింది. మొగుడు చచ్చిన మూడో రోజున నిన్ను పెళ్ళి చేసుకుంటానంది. నువ్వు సుఖంగా మరొకరితో కాపురం చేసుకుంటున్నా కూడా-ఇంకా నువ్వంటే దీనికి బులపాటం తీరలేదు. ఆ దేదో చాలా గొప్ప పవిత్రమైన ఆరాధన అనుకొని జాలిపడుతుంటే, మరి ఈ రంకు తెద్దినం వేంటి? దీన్ని సగానికి చీరేసినా తప్పుందా? నా జాలిని అవ్వసంగా వాడేసుకుంది కదా! పాతేస్తే పాపంవా—? ఇందాకా నాతో ఈ పురోచ్చిందా?"

కుముదిని మరి నిభాయించుకోలేక పోయింది. ఏడస్తూ నేలకి తల బాదుకో సాగింది. "ఒద్దు, ఒద్దు, అన్నయ్యా! అంతలేసి మాటలనొద్దు. చంపేస్తే చంపెయ్యి ఒక్కమారే! నేనే పాపం ఎరగను. భగవంతుడే సాక్షి. నీ పాదాల సాక్షి, అన్నయ్యా! నేనెప్పుడైనా నీతో అబద్ధం చెప్పానా? ఎంత తుచ్ఛమైన బలహీనతైనా దాచేనా? నేనేం ప్రేమలేఖలు రాయలేదు. నేనెవ్వడితోనూ రంకు వేషాలు వెయ్యలేదు. ఆ ఉత్తరాదే రాత్రి చుట్టి విసిరాడు కాగితం. అది ఉత్తరమని గాని, ఒకరు విసిరేరని గాని నాకు తెలిసే తెలీదు. ఊరికే మడత విప్పి చూశాను. చదవగానే కాళ్ళు వణికి పోయి, నాకు తెలీకుండానే తల ఎత్తి చూస్తే ఎదురుగా వాడు నవ్వుతూ కనిపించాడు. నేనన్నదేం లేదన్నయ్యా! వాడే నవ్వాడు. ఇంతలో నువ్వొచ్చావు. అంతే! దేవుడు తోడు. నీతోడు." చేతనైనన్ని ప్రమాణాలు చేసి అన్నని ఒప్పించడానికి ప్రయత్నాలు చేసి అలిసిపోయింది కుముదిని. తల రెండు చేతులతో పట్టుకొని ఏడవసాగింది.

"అంతే అయితే, నేనడిగే దాకా ఎందుకు చెప్పావు కావు?" అడిగాడు సాహూ.

"ఎలా చెప్పాలో తోచలేదు. చెప్తే నువ్వు వాడ్ని నరికేస్తావు. అందుకని జడిచాను" జవాబు చెప్పింది.

"జడిచేవు నువ్వు! నీ జడుపు అలుసుగా తీసుకుని వాడు నీ దగ్గరికి వస్తాడు. అప్పుడూ జడిసిపోతావు. ఇక అంతే! నువ్వు చచ్చేదాకా జడవాల్సిందే. ఇలాంటివి వెంటనే చెప్పాలి కుముదినీ!" చెప్పుకొదిగా శ్యామ్రావన్నాడు.

"ఛ ఛ! దాని మాటలు నమ్ముతావేం శ్యామ్రావ్? నీవు మిత్రా? రంకు నేర్చి నమ్మక, బొంకు నేర్వదా...?"

"అన్నయ్యా," కుముదిని అరిచింది, "పనిమాల్ని రంకు. రంకని అనకండి. ఏం చెప్తుంటే నీకెక్కదా? నీకు నమ్మకం లేకపోతే, పద ఆ ఉత్తరాడినే అడుగుదాం పద!" అంటూ నీరసంగా వాలిపోయిన్న కుముదిని, ఒక్కమారు పులిలాగ లేచిం

సాహూ నివ్వెరపోయాడు.

"ఏంటిది, రచ్చపడతారా?" వారించాడు శ్యామలరావు.

"పరవాలేదు. పదిమార్లు అన్న చేత కులటననిపించుకోవడంకంటే పది మంది ముందు వేశ్యనయిపోయినదాన్నని ఋజువు కావడమే మేలు. పదండి."

"నోర్ముయ్!" సాహూ చిరాకు పడ్డాడు. "ఎదురుగా పరాయి మగాడు నిలబడివుంటే ఏమిటా రంకెలు?"

"మగాడా?" దెబ్బతిన్న పులి పిల్లలాగ ముందుకొచ్చింది.

"ఏం మగాడు? ఇతనూ మగాడే! నువ్వూ మగాడివే! అందరూ మగాళ్ళు, మగాళ్ళు, మగాళ్ళు! లోకంనిండా లెక్కలేనంత మంది మగాళ్ళు. పొంగులేక, నిస్సహాయంగా, పోడుబారిపోయే ఆడబ్రతుక్కి తోడుగా నిలబడే మగాడొక్కడూ లేకపోయినా—నన్ను ఎద్దేవా చేసి, నాకు కట్టడి బెట్టి, నామీద నిందలు వేయడానికి; నన్ను గురిచూసి రాళ్ళు పాడవడానికి, చుట్టూ చేరి లొట్టలు వేయడానికి కోలెడంత మంది మగాళ్ళు. నా మీద జాలిపరిపించే తమాషా నెపంతో గాలో మునతలు రేపే మగాళ్ళు, నా స్త్రీ నోరూ తెంత్తువని నిజం చెప్పినా, ఆడముండని గనక అబద్ధమే అనుకుంటానని రంకెలు గట్టే మగాళ్ళు—ఆవేశపడి ఆక్రోశిస్తే, రంకెలెయ్యొద్దు అసహ్యించుకుంటామనీ జడిపించే మగాళ్ళు. ఛీ మగాళ్ళు!!" గయ్యాళిలాగ విరుచుకు పడిన చెల్లెల్ని చూస్తే సాహూకి చెప్పరానంత జుగుప్స కలిగింది.

పగిలిపోయిన అగ్నిపర్వతంలాగ కుముదిని సెగలు కక్కుతూ ఎదురుగా నిలబడుంటే శ్యామలరావుకి మొత్తం కంగారు వేసింది.

తన రెండవ పరాజయం! కాదు. తన పరాజయం రెండవ వైపు. అటూ యిటూ ఓడిపోయిన తనని, ఆశయం వెక్కిరిస్తోంది మనసులో! సరోజని బ్రతుకులో తన ఆదర్శం పరిహసిస్తోంది. కుముదిని పరిహాసంలో తన గొప్పతనం ముక్కలై పోయింది.

కుముదిని నేదో అడగాలని వచ్చిన శ్యామలరావు, కుముదిని అడిగిన దానికి జవాబులేక అప్రతిభుడైపోయాడు.

మాటాడకుండా బయటికి కదిలాడు శ్యామలరావు.

మాటాడలేక కూర్చుండిపోయాడు సాహూ.

మాటలేమీ లేక మౌనంగా నిలబడింది కుముదిని. (సశేషం)

---

* "నిజాయితీ అంటే ఏమిటి నాన్నా?"

"నిజాయితీ అంటే—నువ్వూ, నీ స్నేహితుడు కలిసి బ్యాంకుకు వెళ్ళావనుకో! అక్కడ కాషియర్ నీకు 50 రూ. ఇవ్వబోయి 60 రూ. ఇచ్చాడనుకో పొరపాటున. అప్పుడు నువ్వు ఆ ఎక్కువిచ్చిన 10 రూ.ల్లోను నీ స్నేహితుడికి 5 రూ. వాటా ఇవ్వాలి! అది నిజాయితీ అంటే......"

—రంకిరెడ్డి రాము, కాకినాడ-3.

వస్తు విశేషములు

సుగుణ

ఉప్పు

"ఉప్పే సర్వ రుచుల కెల్ల" అన్నారు పెద్దలు. కారం, పులుపు లోపించినా పదార్థాలు తినగలం గాని ఉప్పు లేకుండా తినలేము. అంతేకాకుండా వైద్య విధానాల్లో కూడ ఉప్పు ఉపయోగపడుతుంది.

గొంతు నొప్పి చేసినప్పుడు మెత్తని ఉప్పు (టేబిల్ సాల్ట్) ఒక టీ స్పూను తీసికొని వేడి నీళ్లలో వేసుకుని 5, 6 సార్లు పుక్కిలిపడితే నోరు, గొంతుక శుభ్రపడి శ్లేష్మము, నొప్పి తగ్గుతుంది. దంతాలవాపు, పళ్లనొప్పి వచ్చినపుడు ఉప్పు వేడిచేసి గుడ్డలో వేసి కాపడం పెడితే తగ్గుతుంది.

వేసవికాలంలో నిమ్మరసంలో చక్కెరకు బదులు చిటికెడు మెత్తని ఉప్పు నీళ్లలో కలిపి తాగితే వడదెబ్బ తగలదు. వేసవి కాలంలో చెమటద్వారా శరీరంలోని ఉప్పు బయటకు పోతుంది. అందువల్ల ఆ రోజుల్లో ముఖ్యంగా, ఉప్పు కొంచెం అధికంగా తీసుకోవడం అవసరం. చంటి పిల్లలకు చల్లటి నీళ్లలో చిటికెడు మెత్తని ఉప్పు వేసి ఎండాకాలంలో రోజుకు 2, 3 సార్లుగా స్పూనుతో తాగిస్తూంటే వడదెబ్బ తగలదు. నీరసం రానివ్వదు. తలనొప్పి, కడుపులో నులినొప్పి వచ్చినపుడు ఒక గ్లాసు నీళ్లలో ఒక చెక్క నిమ్మరసం పిండి, అర టీ స్పూను ఉప్పు వేసుకు తాగితే నొప్పి తగ్గి సేదదీరినట్లుంటుంది. కొబ్బరి నీళ్లలో (ముఖ్యంగా బొండాలలో) శరీరానికి ముఖ్యమైన పొటాషియం సాల్టు ఉన్నది. కాబట్టి జ్వరం వచ్చినప్పుడు, డయేరియాకు జాండీస్‌కు కొబ్బరి బొండాల నీళ్లు ఎక్కువగా తీసుకుంటే మంచిది. కలరా వచ్చినప్పుడు, ఆపరేషన్ తరువాత రోగి నీరసించినప్పుడు, డాక్టర్లు ఉప్పు నీటినే సెలైన్, పేరుతో రక్తనాళాలద్వారా రోగి శరీరంలోకి ఎక్కిస్తారు.

చిన్న చిన్న దెబ్బలను, గాయాలను, కురుపులను కూడా ఉప్పు నీటితో కడిగి శుభ్రపరచవచ్చును. (డెట్టాల్‌కు బదులుగా ఉపయోగించవచ్చును.) పిప్పి పన్నుకు ఉప్పు కొంచెం కలిపి మెత్తగా నూరి పెడితే బాధ తగ్గుతుంది.

సహాయం అర్థిస్తున్నట్లు మానేజరువంక చూశాడు రమేష్. ఒక్క-సారి అతనివంక అదోలా చూసి-అంతలోనే దృష్టి మరో వైపుకి మరల్చుకున్నాడు మానేజరు.

రమేష్‌కి అతని భావం అర్థమైపోయింది

ఆశ అణగారిపోగా - పరాజితుడిలా తలవంచుకున్నాడు.

కస్టమర్ తాలూకు పాదాలు అతి స్పష్టంగా కనిపిస్తున్నాయి.

రమేష్ కన్నుల ముందు - జీవితం ఒకసారి భయంకరమైన కోరదాని ఝళిపించి బెదరించినట్లయింది.

"సైజు సరిపోతుంది. లేసులు బిగించు." కుర్చీలో విలాసంగా కూర్చున్న కస్టమర్ అధికారం చలాయిస్తూ ఆజ్ఞ జారీచేసి-పాదాలను మరింత ముందుకు జంపాడు.

రమేష్ గుండెలు జలదరించాయి.

ఒక్క-సారి గట్టిగా కళ్ళు మూసుకున్నాడు.

ఆ పాదాలు....వాటిని తను ముట్టుకోవాలి!

ఆవేశం ఆపుకుని-మనసుకి కళ్ళాలు వేసి గట్టిగా బిగించి-ఎలాగో కర్తవ్యం నిర్వహించాడు.

"నైస్....థాంక్యూ" కస్టమర్ హుందాగా అడుగులు వేస్తూ కౌంటర్ వద్దకు నడిచాడు.

మానేజర్ దూరంగా జరిగిపోగా-విధి లేనట్లు బిల్ బుక్ అందుకున్నాడు రమేష్.

ఎభై రెండు రూపాయల ఎనభై పైసలు!

సేల్స్ పూర్తయ్యాక - సేల్స్‌మెన్ పెదవులపై నర్తించే కృతజ్ఞతాపూర్వక మందహాసం రమేష్ పెదవులపై వికసించ లేదు.

"మీ పేరు" యాంత్రికంగా అడిగాడు.

పాడుపడిన నూతి అడుగునుంచి-జీవి



తప్పు అట్టడుగు మెట్టుమీదనుంచి వస్తున్నట్లు రమేష్ కంఠం చాలా అసహజంగానూ బలహీనంగానూ వుంది.

గర్వంగా బదులు చెప్పాడు కస్టమర్. అతను మాత్రం విజయం పొందినట్టు నవ్వుతున్నాడు.

ఓడిపోయిన మనిషిలా నీరసంగా బిల్ అందించి డబ్బు తీసుకొని కౌంటర్‌లో వేశాడు రమేష్.

పెద్ద సేల్ ముగించిన సంతోషం అతని ముఖంలో ఛాయా మాత్రంగా అయినా లేదు. రాబోయే కమిషన్ అంకె అతని కన్నులను కొంచమయినా కాంతివంతం చేయడం లేదు. అతని ముఖంలో కనీసం ఆశతాలూకు చిహ్నాలుకూడా లేవు.

జీవితంలో అతి ముఖ్యమైన దేమిటో కోల్పోయినట్లు; చేదు నిజాలు ఆకళింపు చేసుకుంటున్నట్లు, విలువలు కోల్పోతున్నట్లు-దీనంగా చూస్తూ అక్కడే నిలబడిపోయాడు.

ఆ కన్నులలో శ్రావణ మేఘాలవంటి దట్టమైన అసంతృప్తి. అతని శరీరం - వేలకొలది గొంగళి పురుగులు ప్రాకుతున్నట్లు జలదరిస్తోంది.

ఏమిటీ బ్రతుకు?

రమేష్‌కి దుఃఖం వచ్చేస్తోంది.

"కంగ్రాట్స్....మంచి సేల్ కంప్లీట్ చేశావు" మానేజర్ అభినందించాడు.

పుండు మీద కారం జల్లినట్లనిపించింది రమేష్‌కి.

"చాలా డిప్రెస్ అయినట్లున్నావ్.... వెళ్ళి టీ తీసుకురాకూడదూ?"

సానుభూతి చూపుతున్నట్లున్నాడు మానేజర్.

కనీసం - కృతజ్ఞతలయినా చెప్పలేదు రమేష్. అసహాయతలోంచి వచ్చే ఆవేశంతో అక్కడినుంచి బయటపడ్డాడు.

అడుగులు-విసురుగా, కోపంగా.

ఆ కోపం-మానేజర్ మీద కాదు.

కస్టమర్ మీదకూడా కాదు.

తనమీద!

తన జీవితం మీద!!

కొన్ని క్షణాలక్రితం జీవితం తనపై ఆడిన అతి దారుణమైన ఆటమీద!!!

ఏం బ్రతుకిది?

ఎందుకొచ్చిన బ్రతుకు!

అలవాటుగా సాగుతూంది నడక.

మనసునిండా కోలాహలం.

మెట్లెక్కుతూ - హఠాత్తుగా ఆగిపోయాడు.

సరిగ్గా ద్వారంపైన-అట్టే పెద్దదికాని అట్టమీద అతి స్పష్టంగా, అందవికారంగా అక్షరాలు.

'అంటు రోగులు లోపలికి రాకూడదు'

ఎందుకో మళ్ళీ చదివాడు.

దెబ్బతిన్నట్లు అటూ ఇటూ చూసి-నేరస్తుడిలా నడుస్తూ లోపలకు వెళ్లాడు.

ఖాళీగా వున్న కుర్చీలో కూలబడ్డాడు.

పరిచితుడైన సర్వర్ పిలవకుండానే పరుగెత్తుకు వచ్చాడు.

కర్ణకఠోరమయిన తినుబండారాల దండకంతో రమేష్ ప్రాణాలు తియ్యకుండా- మృదువుగా అడిగాడు. "ఏం కావాలి సార్?"

"ఓ గ్లాసెడు వేడినీళ్ళు."

మొహం చిన్నబుచ్చుకుని వినయంగా అన్నాడు సర్వర్. "నిన్న - టీ మాస్టర్ శలవు. అందుచేత టీ పాడై ఉండవచ్చు. కొత్తవాడికి ఏమీ చేతకాదు. ఇవాళ నేను స్వయంగా వేసి తెస్తాను. మీరే చూస్తారుగా? స్పెషల్ టీ...."

"మిస్టర్— నాకు టీ కావాలి. కాని- విడిగా వేడినీళ్లు కూడా కావాలి. ప్లీజ్."

ఓసారి చిత్రంగా చూసి వెళ్ళిపోయాడు వాడు.

మనసులోని ఆలోచనా వాహినికి ఆనకట్ట వేయాలని ప్రయత్నిస్తున్నట్లు నలువంకలా దృష్టి సారించాడు రమేష్. నిజానికి తనా హోటల్‌కి చాలా అలవాటు పడిపోయిన వాడే. కాని-యివాళ అతనికి అంతా కొత్తగా కనిపిస్తోంది.

గోడకి తగిలించిన అద్దంమీద సున్నంతో వ్రాయబడిన 'టు డే స్పెషల్' వింతగా వెక్కిరిస్తున్నాయి.

ప్రక్కన గోడమీద నాలుగు క్యాలెండర్లు. రెండు ప్రకృతి దృశ్యాలు. ఒకటి ఏ మహనీయుడో, నిజంగా నిర్వచించలేనంత అందమైన భంగిమకి చిత్రకారుడు తీర్చిదిద్దిన తమాషా అయిన నమూనా, నాలుగవ క్యాలెండర్‌లో స్త్రీ వస్త్రధారణ విషయంలోనూ, శీలరక్షణలోనూ స్త్రీ ఎంత పొదుపుగా వుండవచ్చునో తెలుపుతూంది అన్నట్లు-ఆ సినీ ఎక్స్ట్రా. కప్పుకున్న గుడ్డపేలికలు తరిగిపోయిన సిల్కువి కావడాన- ఒంటి వొంపులు ఏ మాత్రమూ దాగడంలేదు. ఆ బొమ్మలోని గుమ్మ— అటు పొదుపుకీ, ఇటు సెక్సపీలుకీ ప్రచారం యిస్తున్నట్లుంది,

"ఇచ్చట తీపి పదార్థములు డాల్డాతోనూ, కారపు సామానులు రిఫండాయిలుతోనూ చేయబడును.. ఓ అడ్వర్టయిజ్‌మెంట్— విలాసంగా, హాయిగా బ్రతకాలంటే వాడండి దర్బార్ బత్తి.'

'సినీ తారలు మెచ్చుకునే సిగరెట్' విజాతీయ చలన చిత్ర తారామణి.

ఆ మూల....మళ్లీ 'అంటు రోగులకు ప్రవేశము లేదు'

త్రుళ్లిపడ్డాడు రమేష్.

ఆ బోర్డు గేటుముందుంటే చాలుగా? మళ్ళీ యిక్కడ దేనికి?

అయినా - తిండి తినే హాలులో యీ వెధవ బొమ్మలూ అడ్వర్టయిజ్‌మెంట్లూ ఏమిటి? హాయిగా ప్రశాంతంగా ఉండనీయక

ఇన్నాళ్ళూ తను వీటిని పట్టించుకోలేదు.

అప్పుడు. ఓపక్కనుంచి మెల్లగా యీస్తటిక్ సెన్స్ పోతోంది. అంతా మెకానికల్‌గా.

"చలి చంపుతుంటే ఫ్యాను దేని

కయ్యాళ్ళు కట్టియ్యి." ఓ మూలనుంచి కర్కశంగా ఆజ్ఞ.

సర్వర్ వేడినీళ్ళు తెచ్చాడు.

హటాత్తుగా ఏదో ఆలోచన వచ్చి పల్లడిగాడు రమేష్. "మిస్టర్, నువ్వు చదువుకున్నావు కదూ?"

"స్కూల్ ఫైనల్ ప్యాసయ్యాను. ఏదయినా మంచి ఉద్యోగం చూసి పెట్ట మని మీకు చెప్పానుకూడా."

"అవును...సరేగాని....ఆ రోడ్డు.... అదే....అంటు రోగులకు...." నీళ్లు నమిలాడు రమేష్.

"ప్రవేశం లేదు సార్" వింతగా చూశాడు సర్వర్.

"ఎవరయినావస్తే....మాట వరసకి.... ఎవరయినా నీ టేబులు దగ్గరికి వచ్చి కూర్చుంటే...."

"మానేజర్ గేటు ముందరే ఆపు చేస్తాడు కదా?"

"పొరపాటున-మానేజర్ చూడక—ఏ పెద్దమనిషో వచ్చాడనుకో..."

"మర్యాదగా వెళ్ళి పొమ్మంటాను సార్."

"వెళ్ళనంటాడు."

"మానేజర్‌తో చెప్పి పంపించేస్తాను. ఏమిటిసార్ మీరివాళఅన్నీ చిత్రంగా...."

"అంతేకాని నువ్వతనికి సర్వీసు చేయ నన్నమాట."

"సర్వర్లమే అయినా మేమూ మను షులమే. మాకూ ఆరోగ్యమూ శుచి శుభ్రతయూ అవసరమే. మేము మాత్రం మనుషులం కామూ?"

"అబ్బే....ఏమీలేదు. వెళ్ళి స్పెషల్‌గా చేసి టీ పట్రా," వేడినీళ్ల గ్లాసుతో వాష్ బేసిన్ వైపు నడిచాడు రమేష్.

చల్లని వాతావరణంలో వెచ్చని నీరు పడగానే హాయిగా అనిపించింది. శరీ రంతోపాటు మెదడుకూడా క్షణికమయిన సాంత్వన పొందింది.

ఒక్కసారి చేతులవంక చూసుకునే సరికి —

పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. రెండు చేతులూ నరికేసుకోవాలన్నంత ఉద్రేకం కలిగింది రమేష్‌లో. అంత ఉద్రే కాన్ని ఆపుకుని వచ్చి కుర్చీలో కూర్చు న్నాడు.

ఆవిర్లు గ్రక్కుతున్న టీ కప్ తెస్తు న్నాడు సర్వర్.

ప్రాణం లేచి వచ్చినట్లు ఆత్రుతగా ముందుకు వొంగాడు!

ప్రక్క టేబుల్ దగ్గరలో "మసాలా దోశె డబల్‌రోస్టు...అర్జంటుగా రెండిడ్లీ" ఆకలిగొన్న మానవుడి తాలూకు ఆరా టపు కేక.

ఎంత ఆకలి!

జాలివేసింది రమేష్‌కి.

సర్వర్- టీ కప్పు, సాసరూ టేబిలు మీద పెట్టివెళ్లాడు పక్కకి.

ఒక సిప్ తీసుకునేంతలో....పక్క టేబుల్‌దగ్గర సర్వర్ కంఠం. .కర్కశంగా



....ఆవంక చూశాడు.

టీ కప్పు చేతిలోంచి జారినంత పనయింది.

మెల్లగా కప్పుని సాసర్లో ఉంచేసి గట్టిగా కళ్లు మూసుకున్నాడు.

తల తిరుగుతోంది.

కడుపులో దేవుతోంది.

ఇక్కడ ఉండాలనిపించడంలేదు రమేష్‌కి.

పారిపోవాలనుకున్నాడు.

కాని- ఏదో కుతూహలం.

ఈ విషమ పరీక్ష నెలా ఎదుర్కొంటాడు సర్వరు?

కుతూహలంకొద్దీ కూర్చున్నాడు రమేష్.

క్లీనర్‌ని పిలిచి టీ కప్పు తీసెయ్యమన్నాడు.

జరుగుతున్న గలాభాని సర్దివెయ్యాలని కాటోలు మానేజరు వచ్చాడక్కడికి.

"ఈయన?...." సర్వర్ కంగారు.

"అబద్ధం....అంతా వొట్టిది...."

"ఏమీ కాదు. పాసింజర్ చేతులు చూడండి..."

(హోటల్‌కి వచ్చేవాళ్ళని సర్వర్సు పాసింజర్లంటారు)

"అదంతా మీ కనవసరం. నాకు కావల్సింది తిండి. మీకు కావల్సింది డబ్బు అందరిలాగే - కావాలంటే ఎంతకంటె ఎక్కువగానే డబ్బిస్తాను. నాకు ఆకలి వేస్తోంది....'.

మృదువుగా- వ్యాపారస్తునిలా సానునయంగా చెప్తున్నాడు మానేజరు: 'మీరు పెద్దవారు. అన్నీ తెలిసినవారు. మాకు చెప్పవలసినవారేకాని మాచేత చెప్పించుకోదగిన వారు కాదు. మా బాధ మీరు అర్థం చేసుకోగలరు. చుట్టూ చూడండి. టిఫిన్ తినుకునేవాళ్ళందరూ చేతులు కడిగేసుకుంటున్నారు. దయచేసి....''

అందరూ అతనివంకే చూస్తున్నారు.

మానేజరూ, సర్వరూ అతనికి వీలైనంత దూరంలో నిలబడి ఉన్నారు.

క్లీనర్లు హడావిడిగా నాఫ్తలిన్ కలిపిన నూనెలో గుడ్డలు ముంచి టేబుల్సు తుడుస్తున్నారు.

ఫ్యానులన్నీ తిరుగుతున్నాయ్.

నలుమూలలా సాంబ్రాణి పొగలు... అగరు ధూపాలు....

ఒక మనిషినుంచి రక్షణకోసం జరుగుతున్న ఆర్భాటం ఎక్కువగానే ఉంది.

అందరి దృష్టులూ అతనిపైనే. చూడటానికి చాలా ధనవంతుడిలా వున్నాడు. ముఖంలో చాలభాగం దాచుతూ పంజాబీలా గెడ్డాన్ని చుట్టూ పెద్ద రుమాలా, పొడుగు చేతుల చొక్కా! చేతులను టేబుల్ కింద దాచుకుంటున్నాడతను.

రమేష్‌కి అతనిమీద జాలేసింది. ఇటువంటి సన్నివేశంలో ముఖ్యపాత్ర ధరించవలసిరావటంకంటే దారుణమయిన శిక్ష మరొకటేముంది సున్నితమైన మనిషికి,

సర్వర్ గొంతు కఠినంగా ఉంది:

''చదువుకున్నవారిలాగే వున్నారు లోపలా బయటా అంటురోగులకు ప్రవేశంలేదని బోర్డులు కట్టాం- చూడలేదూ? రైటాఫ్ అడ్మిషన్ రిజర్వ్‌డ్ అనికూడా వ్రాశాం. చూడండి.... మీరు మా బిజినెస్‌కి చాలా నష్టం కలిగిస్తున్నారు. మర్యాదగా వెళ్ళకపోతే పోలీసులను పిలువవలసివుంటుంది''

పాసింజర్ కొంచమయినా చలించలేదు.

కుర్చీకి అంటుకుపోయినట్లు కూర్చున్నాడు.

''పోనీ, ఆ స్పెషల్ రూములోకూర్చోబెట్టి కావలసిందేదో యిచ్చి పంపెయ్యకూడదూ?'' సూచించాడు మానేజరు.

సర్వర్ ఖచ్చితంగా చెప్పాడు. ''నేనే కాదు. ఎవరూ సర్వ్ చెయ్యరు, మేమూ మనుషులమే.''

''మీరు మనుషులు కారు: మనుషులయితే యిలాగ ప్రవర్తించరు''

కోపంగా లేచి నిలుచున్నాడు పాసింజరు.

ఇప్పుడతని శరీరంలో కొంతమేర అతి స్పష్టంగా అనాచ్ఛాదితంగా కనిపిస్తోంది.

వొంటిమీద- పొడపాముమీది మచ్చలవంటి మచ్చలు, చెదలు తినేసినట్లున్న చర్మం. చాలా వికృతంగానూ అసహ్యంగానూ ఉందతని రూపం.

ఆ వ్యాధి బహుశా కుష్టుకానీ, బొల్లికానీ అయి వుండవచ్చును.

సిల్కు- చొక్కా, బంగారు ఉంగరాలూ

ఖరీదయిన వాచీ—ఏపీకూడా అతని జుగుప్సాకర రూపాన్ని దాచలేక పోతున్నాయి. ఆ వేళ్ళతో ముట్టుకున్న పదార్థాలు అతనే తినలేడేమో! బహుశా స్పూన్‌తో తింటాడు.

ఆ పాసింజర్ విసురుగా వెళ్ళిపోయాడు.

మానేజరు రమేష్ దగ్గరకు వచ్చి—"సారీసార్. మీరా స్పెషల్ రూములో కూర్చోండి. టీ పంపిస్తాను" అన్నాడు నమ్రత కురిపిస్తూ. అది వ్యాపారలక్షణం.

"అవసరం లేదు!" అని లేచాడు రమేష్. ఇక అతనికి టీ తాగ బుద్ధికాలేదు. విజేతలా నవ్వుతూ ఎదురైన సర్వర్ "అతన్ని పంపించేశానుగా? మీరు కూర్చోండి. మళ్ళీ టీ తెస్తాను" అన్నాడు రమేష్ నుద్దేశించి.

"ఊహుఁ వద్దు" తల పంకించి నడిచాడు రమేష్.

సర్వర్-నువ్వు గెలిచావు అనుకోకుండా వుండలేకపోయాడు - హోటల్ మెట్లు దిగుతూ.

ఇంకా చీకటి పడలేదు.

కోర్టులో అబద్ధపు సాక్షులమల్లె లేని చీకటిని నిరూపించడానికి రోడ్డు పక్క షాపులలో రంగు రంగుల దీపాలు వెలుగుతున్నాయి. అది వ్యాపారం.

గడచిన సంఘటన కొత్త కోణాలలో కనపడుతూంది. సర్వర్ ఘన విజయంలో తన పరాజయం!

త్రుళ్ళిపడ్డాడు రమేష్.

అతని మెదడులో మెత్తని ముడతలు మెల్ల మెల్లగా విడుతున్నాయి.

ఏవో వాడి అయిన శ్రావణాలు (ఫోర్ సెప్స్) మెదడు మారుమూలల నుంచి భయంకరమయిన ఆలోచనలను పైకి లాగుతున్నాయి.

పరిపరివిధాల పోతోంది మనస్సు.

మెదడూ, మనిషీ స్వాధీనం తప్పేలా ఆలోచనలు.

షాపుదాటి వెళ్తూంటే—

మానేజర్ కేక వేశాడు.

రమేష్‌కి అది వినిపించలేదు.

వినిపించినా మళ్ళీ ఆ షాపులోకి

అడుగుపెట్టే ఉద్దేశం ఉన్నట్లులేదు రమేష్‌కి.

రోడ్డు చాలా రద్దీగా వుంది. దేశంలో విపరీతంగా పెరిగిపోయిన జనాభాకి ప్రత్యక్ష నిదర్శనంలా కంట్రోల్ కానంత ట్రాఫిక్. అమితంగా పెరిగిన నాగరికత తాలూకు రొద. కల్మషం, కృత్రిమం....

అన్నిటినుంచి అతి దూరంగా పారిపోవాలనుకుంటున్నట్లు ఆవేశంగా నడుస్తున్నాడు రమేషు.

సప్లయర్ విజయంలో తన ఘోరపరాజయం.

ఎంత క్రూరమైనది జీవితం!

నిర్ణయం కాని గమ్యంవంక నడచి నడచి చీకటి చిక్కపడేసరికి సముద్ర తీరానికి చేరుకున్నాడు రమేషు.

శీతాకాలం కావడాన బీచ్ నిర్జనంగా వుంది.

మున్సిపాలిటీ పొదుపు అవలంబించడం మూలాన విద్యుద్దీపాలు వెలగక—చీకటిగా వుంది.

సూటిగా చెప్పాలంటే – అక్కడి వాతావరణం ఆత్మహత్య కనుకూలంగా వుంది.

రమేషు పరిస్థితికూడా అందుకు ప్రోత్సహిస్తున్నట్లుగానే వుంది.

అతని మెదడు–మరో నరకంలా వుంది.

జీవితం బహుదుర్భరంగా తోస్తూంది.

ఆత్మహత్య చేసుకునేవాడు ఒక్కసారి గతం గుర్తుకు తెచ్చుకుంటాడు.

రమేషు కూడా అదే చేస్తున్నాడు.

బి. ఏ. పాసయ్యాడు తను. అంతా అయిపోయాక తెలిసివచ్చిన నిజమేమిటంటే డిగ్రీకి ఏమయినా విలువంటూ వుంటే విజ్ఞాన పరంగానే తప్ప జీవనోపాధి దృష్ట్యా ఏ మాత్రమూ కాదని.

రెండు సంవత్సరాలు – ఆ నిజం బలపడింది. ఏ డిగ్రీకోసం పగలూ రాత్రీ తను శ్రమించాడో, కుటుంబాన్ని అప్పుల పాలూ యాతనలపాలూ చేశాడో, నాలుగు వేలు తగలేశాడో – ఆ డిగ్రీ ఎందుకూ కొరగాకపోయింది. డిగ్రీ తెచ్చుకున్నాక తను వాళ్ళని అందలం ఎక్కిస్తాడని ఆశపడ్డారు. అమ్మా, నాన్నా, చెల్లెళ్ళూ తమ్ముళ్ళూ. తండ్రిని ఆదుకోవలసిన తను ఇంకా వాళ్ళమీద ఆధారపడవలసి రావడం ఎంత దుస్సహమయిన శిక్ష! ఆ రోజుల్లో నిరుద్యోగిగా గడచిన ఆ రోజుల్లో తల వంచుకుని తిరిగేవాడు.


హేళనలు .... పలుకరింపులు, సానుభూతి వచనాలు, సలహాలు, అన్నీ చేదుగా వినిపించేవి. చదివిన చదువుమీదా, బ్రతుకుతున్న బ్రతుకుమీదా రోత పెరిగిపోసాగింది దేని [illegible].

ఉద్యోగం గగన కుసుమమై పోయింది.

జీవితం దుర్భర శాపం అయిపోయింది.

మండు వేసవి అనంతరం తొలకరిలా వచ్చింది ఉద్యోగావకాశం. మహావరం అనిపించిందా రోజులలో.

నిజానికి ఉద్యోగవరాన్ని ప్రసాదిం



చింది డిగ్రీ దేవత కానే కాదు.

సేల్స్‌మన్ పోస్టుకి ఎస్.ఎస్.ఎల్.సి. చాలు. నిండయిన విగ్రహం, ఇంప్రెసివ్ ఫేస్... మూడు వందల కట్నమూ యివే సంపాయించి పెట్టాయి ఉద్యోగాన్ని. డిగ్రీకి అదనంగా ఓ యింక్రిమెంటయినా యివ్వరు కంపెనీ వాళ్ళు.

ఈ ఉద్యోగం—మెరిసే కత్తి అంచు అని ఏ సూత్రం చెప్పిందు తెలిసినా .... ఉహుం ఆ రోజులు అటువంటివి. రమారమి రెండు వందల జీతం వరంలా తోచింది. అంతేకాని ఆ వరం వెనుక శాపాలు వినిపించుకో గలిగే స్థితిలో లేదు తను.

ఉద్యోగంలో కుదువ పెట్టిన మనసునీ—అణగారిపోయిన అహంభావాన్నీ ఒక్కసారి మళ్ళీ తీసుకుని వ్యక్తిత్వంగల మనిషిలా ఆలోచిస్తే ఏమిటీ ఉద్యోగం?

జోళ్ళ అమ్మడం!

ఉదయం ఎనిమిదిన్నరనుంచీ రాత్రి ఎనిమిదిన్నరవరకూ ఎవరి పాదాలకోసమో నిరీక్షణ.

అబద్ధాలు.

మనసులో లేని మందహాసాలు.

నటన.

రోజుకి పదిగంటల జీవితం ఇలాగే గడుస్తుంది. కంపెనీ రూల్సు ప్రకారం సేల్స్‌మన్‌కి నాలుగు గంటలు విశ్రాంతి. ఎటొచ్చీ ఆ రూల్సన్నీ కాగితాలమేరకు మాత్రమే. రూలు ప్రకారం అయితే సేల్స్‌మన్ ఎవరి పాదాలూ పట్టుకోనవసరం లేదు కాని—

రూల్స్ దారి రూల్సుంది. రొటీన్‌లో రూల్‌కి తావుండదు. అన్నిటికీ అలవాటు పడాలి, కంపెనీకి కావలసింది బిజినెస్. ఎటువంటి మనిషి వచ్చినా ఎవరేవరేయే హిరణ్యాక్షవరాలు కోరినా ఓపికతో విని, మంచితోనో వంచనతోనో ఓ జోళ్ళ జత అంటకడితే అదీ ప్రయోజకత్వం....అదే ఘన విజయం. సేల్ కోసం ఆరాటం. సేల్ మీద ఆశలు.

షాపుకి వచ్చే మనుషులెన్ని రకాలు!

కొనడానికి వచ్చేవారు కొందరయితే కేవలం ఫ్యానుల కింద కూర్చుని విశ్రాంతి తీసుకుంటూ సిగరెట్ కాల్చుకుందుకు వచ్చే వారు కొందరు

కొందరికి బేరాలు చేసి ఏమీ కొనకుండా వెళ్ళిపోవడం సరదా.

పిల్లందరిలో కొనేవాళ్ళకోసం వలలు పన్ని....ఛీ ఛీ...

అంతా వంచన.... ఆత్మ వంచన.

ఏం బ్రతుకిది?

ఎందుకొచ్చిన బ్రతుకు?

ఇలాగ బ్రతక్కపోతే ఏం?

ఉద్రేకంతో లేచాడు రమేషు.

తను చచ్చిపోయాక—తన కుటుంబం గతి ఏమిటి? ఫరవాలేదు.

ఇన్ష్యూరెన్సు ఏజంట్ ధర్మమా అని తన బ్రతుక్కి ఐదువేల రూపాయలు.... కాదూ .... ప్రమాదవశాత్తు చచ్చిపోతే రెట్టింపు విలువ వుంది.. తన విలువ బ్రతికుంటే ఏమీలేదు చచ్చిపోతే పదివేల రూపాయలు! ఈ మొత్తంతో తన కుటుంబం ఒడ్డున పడగలదు. తమ్ముడు అందుకుంటాడు బాధ్యతలను. తను అందుచేత నిరభ్యంతరంగా ఆత్మహత్య చేసుకోవచ్చు.

చీకటి దట్టంగా వుంది. గాలి తడి తడిగా చల్లగా వుంది—నీటి మీదుగా వస్తూండడం మూలాన.

పైన నల్లని ఆకాశం.

ఆకాశంలో క్లియోపాత్రా కన్నీటి బిందువుల్లా మిణుకు మిణుకుమని మెరుస్తున్న నక్షత్రాలు. అతని మెదడులో రేగుతున్న ముళ్ళ పొదల ఆలోచనలు. చివరకు బయటపడిన చేదు నిజం. సర్వర్ జయించాడు; తను ఓడిపోయాడు. తన బ్రతుకులో నైచ్యం, అల్పత్వం నిండిన బ్రతుకు.

ఇదీ ఓ బ్రతుకేనా?

ఇలాగ బ్రతకడంకంటే చావడం మేలు కాదూ?

అవునంది అంతరాత్మ.

అతను ముందుకు సాగుతున్నాడు.

మెత్తని యిసుక...

మెల్ల మెల్లగా అలలు.

చీకటిలో ఏమీ కనిపించడం లేదు.

అడుగులు ముందుకు పడుతున్నాయి తడబడుతూ.

ఆపాదమస్తకం కంపించి పోతున్నాడు రమేషు.

వెనుకెరటం బండరాతికి ఢీ కొని తల

బద్దలు కొట్టుకున్న శబ్దం.

మోకాళ్ళు దాటి తొడల లోతుకి వస్తున్నాయి నీళ్ళు. కొద్ది అడుగులు ... అంతే. యిక అతను నడవ నవసరం వుండదు. కెరటాలే లాక్కుంటాయి తమలోకి.

ముందుకి నడుస్తున్నాడు రమేష.

ఇక ఒక్క అడుగు.

హటాత్తుగా ఎవరో వెనక్కి లాగేరు.

"మిస్టర్! ఏమిటిది?".

రమేష ఏమీ అనలేదు.

అతని బలానికి లొంగిపోతూ వెనక్కి వచ్చాడు.

ఇద్దరూ యిసుకలో కూర్చున్నారు.

చీకటి మరీ చిక్కగా ఉంది.

ఒకరి ముఖం ఒకరికి కనిపించనంత దట్టమయిన చీకటి.

"జీవితం చాలా చిత్రమైనది మిస్టర్! చూడు.... నే నిక్కడికి ఎందుకు వచ్చానో తెలుసా?"

"అనవసరంగా నన్ను రక్షించడానికి."

"కాదు. ఆత్మహత్య చేసుకుందామని."

"ఆ!"

"అవును. నిజంగా నేను ఆత్మహత్య చేసుకోవాలనే యిక్కడకు వచ్చాను. కాని జరిగిందేమిటి? నాలాగే ప్రయత్నిస్తున్న నిన్ను....ఆటంకపరిచాను. సారీ...."

"మీరెందుకు ఆత్మహత్య చేసుకోదలిచారు?" అడిగాడు రమేష కుతూహలంగా.

"ఒక గొప్ప నేరంచేశాను. నిష్కృతి లేని నేరం. అందుకు నన్ను నేనే శిక్షించుకుందామని...."

"మీరు చేసిన ఘోరమైన ఆ నేరమేమిటి?"

"మీది చాలా చిన్న ప్రశ్న. సమాధానం మాత్రం ఓ జీవిత కథ. చెప్పే ఓపిక నాకుంది. నిజానికి నాకథ వినగలిగే మనిషంటూ దొరికితే అంతా చెప్పాలని నేనెన్నాళ్ళనుంచో అనుకుంటున్నాను. ఇప్పుడు - ఆత్మహత్య చేసుకోబోయే

ముందు-నాకోరిక నెరవేరితే అంతకంటె కావలసిందేముంది నాకు?"

"చెప్పండి వింటాను."

"థాంక్స్. ఆశించని అదృష్టంలా దొరికారు మీరు. ఫ్రండ్! ఆత్మహత్యకు అడ్డుపడ్డానని కోపగించుకోకండి. మనుషులు అనేక కారణాలుగా ఆత్మహత్యలకి తలపడుతారు. ఆవేశంలో చెయ్యడంకంటె ఆలోచించి చేయడం దేనికయినా మంచిది. ఏమంటారు?

మిమ్మల్ని ఆపడం నా అభిమతంకాదు. నేను చెప్పబోయే విషయాలు—మీరు శ్రోతలా వినండి. చాలు. తరువాత మనం యిద్దరమూ కలిసి...."

"సరే చెప్పండి."

"ఒక మనవి వినండి. ఇది కథ కాదు. జీవితం. నేను రచయితను కాను. మనిషిని. మామూలు మనిషిని. అందుచేత నేను చెప్పబోయే విషయాలకు ఆకర్షణీయమయిన రూపం యివ్వలేను. చెప్పబోయే విషయాలన్నీ చేదు నిజాలు. వింత నిజాలు."

"ఊఁ."

ఆతను గొంతు సవరించుకున్నాడు.

ఏదో నిర్ణయించుకుని చెప్తున్నాడు.

"ఈ రోజులలో కూడా శాపాలూ శాపగ్రస్తులలా ఉంటారనేందుకు నిదర్శనం నేను.

ఎనిమిదవయేట అమ్మ చచ్చిపోయింది. అమె చనిపోయాక నా పంటి మీద సజీవ స్పర్శ తాలూకు అనుభూతి అనుభవమూ కరువైపోయాయి.

జీవితం చీకటి మయమైపోయింది.

ఒంటరి తనంలో క్రుళ్ళిపోసాగాను.

నా ముఖంలో పాపాలు గూడు కట్టినట్లు ఎవరూ నా ముఖం చూసేవారు కాదు

పాము పడగనీడ నుంచి పసిపాపలు కూడా పారిపోతారు.

పిశాచపు పొడగు - పగవారు కూడా కోరరు.

నా జీవితం అలాగే అయింది.

సమాజం నన్ను వెలివేసింది.

నేనుచేయని నేరానికి నాకు శిక్షపడింది.

కొంచమయినా సానుభూతి చూపకుండా నామీద కసి చూపసాగారు పలుగురూ.

మాతృ ప్రేమ నుంచి దూరమయ్యాను మిగిలినదేమిటంటే—లక్ష రూపాయల ఆస్తి ..

డబ్బుంటే కొండమీది కోతి దిగివస్తుందంటారు.

నా అనుభవాలు ఆ సూత్రానికి వ్యతిరేకంగా ఉన్నాయి. ఆ మేడలో - మారుమూల గదిలో ఒకరిద్దరు నౌకర్ల సాయంతో ఒంటరి జీవితం సాగిస్తున్నాను నేను. మిత్రులయినా బంధువులయినా-పుస్తకాలు మాత్రమే. పత్రికలూ, పుస్తకాలూ అవే నా ఒంటరి జీవితానికీ బాహ్య ప్రపంచానికీ వంతెనలు. అవే నాకు కాలక్షేపం.

నౌకర్లు కూడా నా ముఖం చూడరు.

రోడ్డు మీదకు అడుగుపెడితే - కనుచూపు మేరదూరంలో ఏ మనుషులుండరు.

అందుచేత నాచుట్టూ గిరిగీసుకుని బ్రతకడమే అలవాటు చేసుకున్నాను.

ఒంటరితనం—సంవత్సరాల తరబడి—దశాబ్దాల తరబడి ఒంటరితనం.

విసుగెత్తిపోయింది.

ఒంటరితనపు గూటిలో శాశ్వత ఖైదీగా జీవితం వెళ్ళబుచ్చలేననిపించింది. మానవుల నడుమ తిరుగాడాలనిపించింది.

ఈ ఉదయం ఒక నిర్ణయానికివచ్చాను.

జీవితంలోని భయంకరత్వాన్ని, జుగుప్సనీ, దుర్మార్గాన్ని పరిశీలించి—ఎదుర్కొని గెలిస్తే అలా అవకాశాలూ కనపడక పోతే—ఆత్మహత్య చేసుకోవాలి. అందుచేత యివాళ నన్ను నేనే రకరకాల పరీక్షలకు గురిచేసుకున్నాను"

ఎదురు ప్రశ్న వేయకుండా వింటున్నాడు రమేషు.

అతని ముఖం చూడాలని విశ్వప్రయత్నంచేసి మరీ ఓడిపోయాడు రమేషు.

"అనవసరంలేని మందుకోసం హాస్పిటల్‌కి వెళ్లాను. క్యూలో నిలబడదామని ప్రయత్నించబోయాను. అందరూ పారిపోయి అల్లకల్లోలం చేసేశారు. నాకు దగ్గరలో ఎవరూ మిగలలేదు. ఫలితం—నా వాక్కుడికే స్పెషల్ క్యూ. నాపై గౌరవంవల్ల కాదు. నేనంటే భయపడి కాదు. నన్ను చూసి అసహ్యించుకుని ఉగిసిజం.

నర్సు వచ్చి అవతలకు పొమ్మని కసిరింది. నేను కదలలేదు.

చేసేదిలేక—ఇంగ్లీషులో తిడుతూ వెళ్ళిపోయింది పాపం ఆమెకు తెలియదు—నాకు చదువొచ్చునని. నా అంతట నేనే చదువు నేర్చుకున్నాను పుస్తకాల ద్వారా. ప్రపంచం ఎలా సాగుతూందో పత్రికలూ పుస్తకాలూ నాకు చెప్పేవి.

నర్సు వెళ్లాక డాక్టరు వచ్చాడు.

పల్సు చూడమని చెయ్యి జాపాను.

నా ముఖం చూసి—త్రుళ్ళిపడ్డాడు. తిట్లు మొదలు పెట్టాడు. బాధ నటిస్తూ అరవసాగాను. అతను నన్ను లక్ష్యపెట్టలేదు. కొంచమయినా కరగలేదు. నేను బండలా మొండిగా నిలబడ్డాను అన్నిటికీ తెగించాను.

వార్డుబోయ్‌ని పిలిచాడు డాక్టరు. ఈ రాస్కేల్‌ని అవతలకి గెంటెయ్యి—అంటూ ఆజ్ఞాపించాడు. వార్డుబోయ్‌కూడా నన్ను చూసి విభ్రాంతపోయి—నన్ను ముట్టుకుందుకు అసహ్యించుకుంటున్నట్లు కర్ర తీసుకు వచ్చాడు.

మీరు నమ్మరు. నమ్మలేరు. శవాల తోలు వొలిచే డాక్టర్. సజీవ మానవుడి కండలు కోసి, రక్తం పిండి, పేగులను సవరించే డాక్టర్—నన్ను అసహ్యించుకున్నాడు. సేవకి ప్రతి రూపం అనుకున్న నర్సు నన్ను చూసి అసహ్యించుకుంది.

పేషంట్లకు స్వర్గతుల్యమైన హాస్పిటల్ నా రాకతో అదిరించింది.

గట్టి దుర్గాన్ని చెదిరి కొట్టినట్లు వాళ్ళంతా నన్ను తరిమి కొట్టారు. నేను ధరించిన దుస్తులుకూడా నన్ను కాపాడ

లేక పోయాయి.

కరుణ చూపవలసిన వైద్య సిబ్బంది కర్రపుచ్చుకొని కొట్టారు.

నా కలంలో ఒకటి—కరిగిపోయింది.

మొదటి పరీక్షలో పరాజయం ఎదురైంది. నే నాట్టే బాధపడలేదు. ముందుగా వూహించుకున్న ఫలితం బాధల బరువుని తగ్గించింది.

నాకు తెలుసు. నేను అస్పృశ్యుడి కంటె అల్పుడిని. మనిషి చేత వెలివేయబడిన మనిషిని! ఏ మనిషీ నన్ను రెండవ సారి చూడటానికి ఇష్టపడదు.

నా రూపం అటువంటిది.

నా వ్యాధి అటువంటి జుగుప్సాకరమైనది.

రెండవ పరీక్షకు ఆయత్తమయ్యాను.

రమేష అతనికి దూరంగా జరిగాడు.

అది గమనించనట్లు అతను మళ్లీ చెప్పసాగాడు. 'ఈ సారి నేను—మనిషి గర్వపడుతూ బ్రతుకుతున్న నేటి సమాజంలో—అట్టడుగు మెట్టుమీద అనాధగా బ్రతుకుతున్న వేశ్యముందు నా జీవితాన్ని పరీక్షించదలచుకున్నాను.

వేశ్య- సమాజానికి డస్ట్‌బిన్.

డబ్బుకోసం ఏ క్షణమయినా, శరీరాన్ని పణమునబెట్టి- ఎవరి దేహంలో అయినా పంకిలంనావశానికి సంసిద్ధురాలిగా వుంటుందని చెప్పబడే పణ్యాంగనను పరీక్షించదలచుకున్నాను.

సామాజిక జీవనానికి దర్పణంపట్టే సాహిత్యాన్ని నేనెంతో ఆరాధంగా చదివాను. ఒంటరితనంలో ఉన్నా—వృత్తిరీత్యా ధర్మమూ అని—సమాజానికి దగ్గరగా ఉన్నట్లు అనుభూతి చెందేవాడిని. అందుకనే—చాలా సంవత్సరాలకు—మొదటిసారిగా సమాజంలో అడుగుపెట్టినా—మనుష్యులమధ్య నేను కొత్తవాడిలా ఉండలేదు. అలవాటు పడిన వాడిలానే ప్రవర్తించగలిగాను. సరే .... అసలు విషయంలోకి వద్దాం.

ఊరికవతల——

మురికి కాలువ పక్కన—అతి చిన్న గుడిసెలో-చావలేక బ్రతుకుతున్నట్లు—ఒంటినిండా కప్పుకుందుకు గుడ్డలేక—అర్ధనగ్నంగా బ్రతుకుతున్న ఆ వేశ్య-సివిలైజ్‌డ్ సొసైటీకి డస్ట్‌బిన్ వంటిది. పెద్దవాళ్ళ సంభాషణలో "...". ముఖం చూసి చెప్పెయ్యవచ్చు—మూడురోజుల నుంచి తిండి ముఖం ఎరగదని.

ఆ కట్టెలో—ఆకర్షణంలేదు. అందం లేదు.

స్త్రీత్వం, సౌందర్యం, సౌకుమార్యం-ఏమీలేక-జీర్ణించిన రోగాలకు రూపకల్పన చేసినట్లున్న ఆమెను- ఐదు నిముషాలు అద్దెకు కోరాను. చెల్లించదలచుకున్న మూల్యం ఎదురుగానే ఉంచి చెప్పాను. నాకూ అందానికీ వెయ్యి ఆమడల దూరం. అయినా నా హృదయానికి అందచందాల విచక్షణా జ్ఞానం అలవడింది. నేనెంత వికారంగా ఉన్నా— నా మనసుకి మాత్రం



అందచందాలను బేరీజు వేయగలిగే శక్తి ఉంది,

ఆమె—ఏమీ అందంగా ఉండదనడం కంటె—పరమ అసహ్యంగా ఉంటుందనడమే వాస్తవానికి సమీపంగా ఉంటుంది.

నాకోరిక విని—

శరీరం నిండా ముసురు కుంటున్న ఈగలనూ పురుగులనూకూడా అసహ్యంచుకోకుండా భరించగలుగుతున్న ఆ స్త్రీ నా వంక ఎంత అసహ్యంగా చూసిందనీ!

నన్నొక్కసారి చూసి-కళ్లు గట్టిగా మూసుకుంది.

"ఐదు కాకపోతే యాభై తీసుకో." అన్నాను ఆత్రతగా. ఆమె నన్నంగీకరిస్తే నా జీవితం నిలబడుతుంది. నా బ్రతుక్కి భరోసా దొరుకుతుంది. నన్నుకూడా భరించగలిగే మనిషాకరున్నారన్న తృప్తితో నేను జీవించవచ్చు. ఆమె కూడా తిరస్కరిస్తే-నా ఆశా తంతువు తెగిపోతుంది. నా జీవితం, ఉనికీ నిరర్థకమని నిరూపితమౌతుంది. అందుకే నా కంత ఆత్రత. జీవితంలోఉన్న అతివిచిత్రమయిన లక్షణమేమిటంటే-ఏ చిన్న ఆశాకిరణం కనిపించినా — అన్ని అవరోధాలనూ దాటడానికి ప్రయత్నించే శక్తి ఏర్పడటం.

నా అభ్యర్థనకు సమాధానంగా - నా ముఖంమీదే తలుపులు మూసివేసింది. ఎంత కర్కశమైన తిరస్కృతి!

బాధతో తల వంచుకున్నాను.

రెండవసారికూడా ఘోరంగా ఓడిపోయాను

మెదడుకి పదునుపెట్టి ఆలోచించు మిస్టర్! నేను చెప్పిన వాటిలో అబద్ధాలూ అతిశయోక్తులూ ఏమీలేవు. అన్నీ పచ్చి నిజాలు, వెగటు నిజాలు. నేను చెప్పే

అనుభవాలలోని ప్రధానపాత్ర మీ ముందే ఉంది. నా అనుభవాలకీ, నేను పొందిన బాధకీ చేతనైనంతవరకు వాక్చిత్రంగా తయారుచేసి మీ ముందుంచడమే నా ఉద్దేశం. అక్కడినుండి తిరిగివస్తున్నాను.

ఒక ముష్టివాడు ఎదురయ్యాడు.

మన దేశం ముష్టివాళ్ళకి ప్రసిద్ధి కదూ? ఏదో ఫారిన్ మాగజీన్‌లో చదివాను- భారతదేశం బెగ్గర్స్‌కి ప్రసిద్ధని, ఈదేశం బీదదేశం. అంతకంటె చేదు నిజమే మ్లిటంటే- యీ మనుషులవి మరీ బీద మనసులు।

జాలి కొద్దీ జేబులోంచి పదిపైసల నాణెంతీసి- ఆ ముష్టివాడికి వేయబోయాను.

వాడు నా ముఖం చూశాడంతే.

చెయ్యి వెనక్కి లాగేసుకున్నాడు.

నాణెం నేలమీద పడిపోయింది. వాడు దానివంక అసహ్యంగా చూసి-త్వరత్వరగా వెళ్ళిపోయాడు।

మరొక్క అనుభవం చెప్తాను.

ఉదయంనుంచీ ఊరుమీదే తిరుగుతున్నాను కదా? ఆకలి మండిపోయింది. జేబునిండా డబ్బుంది.

హోటల్లో ఏమయినా తినవచ్చుకదా అని అడుగు పెట్టాను...."

"చెప్ప నవసరంలేదు." అడ్డుదగిలాడు రమేషు.

"ఏం?"

"ఊహించగలను." ఆ సన్నివేశంలో తనూ పాల్గొన్నాడని చెప్పలేక అబద్ధమాడాడు రమేషు — మరి కొంచెం దూరంగా జరుగుతూ.

"సరే....ఇలాగా ఓడిపోయాను నేను. మనుషులు .... నన్ను పిచ్చికుక్కను తరిమినట్లు తరిమారు. నాపైనుండి వచ్చే గాలి తమకు తగిలితే ఏమౌతుందో అన్న భయంతో నానుంచి దూరంగా పారిపోయారు. నేను కలుషితం చేసిన గాలి సోకకుండా ముక్కు మూసుకున్నారు. నా ఆకారం చూడవలసివస్తుందని కళ్ళు మూసుకున్నారు.

మానవులలో నేనూ ఒకడిననీ-కవీనం అలాగ ఆత్మవంచన చేసుకుంటూ అయినా మరో నాలుగు రోజులు బ్రతికే అవకాశం లేకుండా చేసేశారు.

ఇదీ సమాజం। ఇది మానవజాతి?

ఇటువంటి వాళ్ళతో కలసిమెలసి జీవిద్దామని తహ తహలాడిపోయాను. అటువంటి అదృష్టం కోసం ఏళ్ళ తరబడి ఎదురుచూశాను. కాని చివరకు మిగిలిందేమిటి?

నేను చదివినవి కథలే అని నిజ జీవితంలో ఏ ఒకరికీ దయామయుడుకాడనీ; ఎవరిలోనూ మానవత్వం లేదనీ, నావన్నీ కలలే అనీ నిరూపించబడ్డాయి.

ఇంక ఎలా జీవించేది?

ఏదో దేశంలో లెప్పర్స్ నందరినీ బాగు చేస్తామని ఆశపెట్టి, ఎక్కడికో తీసుకెళ్ళి షూట్ చేసి వాళ్ళకీ దేశానికీ విముక్తి కలిగించారట। నేను చదివానలా. అనుక్షణం నరక సదృశమయిన సుదీర్ఘ జీవనంకంటే

ఆకస్మిక మరణమే మేలు. కాని యీ దేశంలో అటువంటి సహృదయులుకూడా కరువే. మా బ్రతుకులిలా తెల్లవార వల సిందే."

రమేషు మరింత దూరంగా జరగ బోయాడు.

అతను వికృతంగా నవ్వి 'భయపడు తున్నావా మిస్టర్? నాది అంటువ్యాధికాదు. నా జబ్బు నాన్ కంటేజియస్. అన్నట్లు... ఒకటి మరిచాను. నేను చేసిన నేరం చెప్ప లేదు. కొంచెం ఓపిక పడితే అదీ చెప్పేసి ఆత్మహత్య చేసుకుంటాను.

అమ్మ చచ్చిపోయాక యిన్నేళ్ళకి ఇన్ని పరాభవాల మధ్య, యిన్ని అపజయాల మధ్య నాకూ గెలుపు దొరికింది, అత నొక పసివాడు. బ్రతుకులోని బాధ చేదూ తెలియని వాడు. సమాజంలో కుళ్లు తెలి యని వాడు నా వొళ్ళు చూసి జాలిపడిన వాడు.

అతను మంచివాడు. అతను దేవుడు. అతను మరో మహాత్మాగాంధి.

అందరిలా అతను నా గుండెలో గున పాలు గ్రుచ్చలేదు. గాయాలు తిని తిని నా హృదయం స్రవిస్తున్న రక్తపుబొట్లు తుడిచి నా మనసుకి మందు వేశాడు.

ఈ శాపగ్రస్తుడిపట్ల అతను దైవంలా కరుణించాడు.

అతను మానవత్వమున్న మనిషి. నిజ మయిన మనిషి. సజీవ మానవ స్పర్శ కోసం సంవత్సరాల తరబడి తహతహ లాడుతూ తపించిపోతున్న నాకు ఆ స్పర్శ సుఖం కలిగించాడతను. ఆ మంచి మనిషి స్నేహహస్తాంతో, ఆప్యాయంగా, ఆదరంగా మొద్దుబారిన నా పాదాలకు రక్షలు తొడి గాడు.

ఆ చల్లని స్పర్శ, దానిలోని మాధు ర్యం, శక్తి...అది నాలో రేకెత్తించిన జీవన వాంఛ. అదంతా మాటలలోచెప్పడం నా తరం కాదు.

చనిపోయే ముందు అతనికి నా కృత జ్ఞతలు తెలుపుకోవాలి.

కాని కుదరలేదు.

అతని వంటి మనిషి అతను తప్ప మరొకడు లేడు...."

ఇక వినలేకపోయాడు రమేషు.

ఒక్కసారి అరిచాడు— "వొద్దు. అతనికంత అర్హత లేదు. అతనూ మామూలు మనిషే. విద్యుక్త ధర్మం నిర్వ ర్తించేందుకు విధిలేక విన్నసహ్యించు కుంటూనే నీ పాదాలకు జోళ్ళు తొడిగాడు. అలా చేయవలసి వచ్చినందుకు జీవితం మీద అసహ్యం పెంచుకుని ఆత్మహత్య చేసుకోవాలని ...." ఒక్క క్షణం ఆగి అన్నాడు. "నీ పాదాలకు జోళ్లు తొడిగిన మనిషిని నేనే. నాలో నువ్వనుకుంటున్న ఔన్నత్యం ఏమీలేదు. నేను నీ మీద జాలి పడి అలా ప్రవర్తించడం జరగలేదు. నువ్వు గెలుపు తీసుకోవడం భరించలేక ఆత్మ హత్యచేసుకుందుకే యిక్కడికి వచ్చాను."

ఇద్దరి మధ్య నిశ్శబ్దం ఆవరించింది.

దాన్ని భగ్నం చేస్తూ సముద్రపు ఘోష.

కెరటాలగలగలలు.

చివరకన్నాడతను "వొద్దు మిస్టర్! నా మూలంగా నువ్వు చచ్చిపోవద్దు. నేరం చేసింది నేను. శిక్ష అనుభవించ వలసింది నేనే, నేను చేసిన నేరానికి నీకు నువ్వు శిక్ష విధించుకుంటే నా నేరం మరీ ఎక్కువవుతుంది.

నేను నీపై తీసుకున్న గెలుపు నాకు వద్దు. నువ్వే తీసుకో.

ఎలాగైనా నా జీవితం చీకటి దీపం. నా కోసం నీ జీవితాన్ని నాశనం చేసుకోవద్దు, నేను వెడుతున్నాని. పాముపడగ నీడని విశాలమైన సుఖాన్ని నాది ఒట్టి నిరర్థకమయిన బ్రతుకు.

పచ్చని నీ జీవితంలో చిచ్చు పెట్టా నన్న భావం నన్ను దహించేస్తూంది. నా కోసం నువ్వు నాశనం గావద్దు.

నీ పట్ల నిజంగా నేను చాలా ద్రోహం చేశాను. అందుకిప్పుడమితంగా పశ్చాత్తాప పడుతున్నాను.

ఒడిసినాథ్ అనే మొక్క తెలుసు కదూ? ఎవరయినా ముట్టుకుంటే ముడుచుకుపోతుంది.

సరిగ్గా వ్యతిరేకం నేను, మనుషుల కోసం తపించిపోయాను. ఎవరూ చేరనివ్వక దహించుకుపోయింది నా బ్రతుకు నా ఆవేశాన్ని అర్థం చేసుకోగలవు కదూ?

ఆవేశంలో ఉచితానుచితాలు విస్మరించాను,

నీమీద గెలుపు తీసుకున్నాను. నీ మనసు విరిచేశాను. నేను చేసిన నేరం తలచుకుంటూంటే పశ్చాత్తాపంతో నా గుండె బ్రద్దలౌతూంది.

నన్ను క్షమించు మిస్టర్, మనసారా నన్ను క్షమించు. నిన్ను ప్రార్థిస్తున్నాను. నన్ను క్షమించవూ?

ఎండిపోయిన నా గుండెలో ఒక క్షణమయినా అమృతం కురిపించిన వాడివి నువ్వే.

నీ మేలుకి ప్రతిఫలంగా నీ జీవితాన్ని బలి చెయ్యడం ఎంత మాత్రమూ నా తరం కాదు. నువ్వు మరే శిక్ష విధించినా సంతోషంగా స్వీకరిస్తాను.

నా బ్రతుకొక చీకటి దీపం. దీని క్రీనీడలు ఎవరి మీదా పడకూడదు. ఈ చీకటి నాతోనే అంతరించిపోవాలి తప్ప మరో జీవితాన్ని ఆవరించకూడదు.

ఈ చివరి క్షణాలలో.... నా చిట్టచివరి చిన్నకోరికను మన్నించడం మనిషిగా నీ ధర్మం. జరిగినదంతా మరచిపో

అదొక పీడ కలగా భావించి మరచిపో

చాలా రాత్రయింది. ఇంటికి వెళ్ళిపో నీ కోసం మీ వాళ్ళు ఎదురుచూస్తూంటారు ప్లీజ్.. మిస్టర్ .... వెళ్ళిపో. నాకు ఏకాంతం కావాలి. చివరి క్షణాలలో నన్ను ఒంటరిగా మిగలనీ."

శిలా సదృశంగా మిగిలిపోయాడు రమేష్.

ఆవేదన

—శారదా అశోకవర్ధన్—

సూర్యుడు ఉదయించాడు.
చీకటిని పటాపంచలు చేస్తూ
వెలుతురిని వెదజల్లుతూ
లోకాన్ని మేల్కొల్పుతూ
ఉద్దాముడై ఉదయించాడు.

నిద్దరలో మునిగిపోయిన
ఆత్మారాముడు మేల్కొన్నాడు
చీకటిలో చిక్కుపడిన
చిక్కని కోర్కెల తీవెలను
ఉదయభానుని కిరణాల
వెలుగులో సవరించుకోవాలనీ
సత్ఫలితాలను పొందాలనీ
ఆశాజ్యోతిని వెలిగించి
అఖండ దీపపు కాంతిలో
ఆశగా చూస్తున్నాడు.

అంతులేని కోర్కెలు చేపపిల్లల్లా
మానస సరోవరంలో ఈతకొడుతూ వుంటే
హృదయపు సీమనుచేరి గజిబిజి చేస్తుంటే
పరుగెత్తి చేపల్ని పట్టుకోవడానికి
తృప్తి అనే గాలం లేక.
అవస్థ పడుతున్నాడు మానవుడు
ఆవేదన అనుభవిస్తున్నాడు

ఉదయభానుడు అస్తమిస్తున్నాడు
తిరిగి చీకటి జడలు కడుతోంది
ఆశ చావని మానవుడు
ఆలోచనలతో అలిసిపోయి
నిద్ర కుపక్రమించాడు
మళ్ళీ తెల్లారేవరకు,
సూర్యుడు ఉదయించేవరకు.



ఆర్. టి. సి. బస్సుస్టాండు. బస్సులు వస్తున్నాయి, వెళుతున్నాయి. దిగేవాళ్ళు దిగుతున్నారు. ఎక్కేవాళ్ళు ఎక్కుతున్నారు. స్కూటర్ ఓ పక్కగా పార్కుచేసి స్టెప్నికి అనుకొని నిలుచొని చూస్తున్నాడో యువకుడు. ఇరవై మూడేళ్ళుండవచ్చు. చక్కని విగ్రహం. అల్ట్రా మోడరన్‌గా డ్రెస్ చేసుకున్నాడు. కళ్ళకు రేబాన్ గ్లాసెస్ ఉన్నాయి. బస్సుల్లోంచి దిగే వాళ్ళని పరీక్షగా చూస్తున్నాడు.

"రెడిక్యులస్! బస్సుల్లో దిగే వాళ్లు ఎవరైందీ ఎల్లా తెలుస్తుంది....? మగ పెళ్ళి వాళ్ళని ముఖాలమీద రాసుంటుందా? పెళ్ళికని వచ్చిన వాళ్లు ఎక్కడికి పోతారు? నోట్లో నాలుక ఉంటే విడిది ఎక్కడో ఎవరైనా చెప్తారు. ఈ పడిగాపులు ఎవరు

కాస్తారిక్కడ వీళ్ళకోసం?" ఆలోచిస్తూ స్కూటర్ స్టార్ట్ చేసి బయలుదేరాడు. బస్సుస్టాండు దాటి మెయిన్ రోడ్డుమీదికి వస్తున్నాడు. ఓ పక్కనుంచి ఓ అంబాసిడర్ హారన్ మోగించుకుంటూ సడెన్‌గా ఆగింది. కాస్తలో తప్పిపోయింది యాక్సిడెంటు! 'ఎటు చూస్తున్నావయ్యా? హారన్ వినిపించటం లేదూ? బ్రేకులు పడకపోతే ఏమయ్యేదీ?' చిరాగ్గా అన్నాడు డ్రైవరు.

'సరాసరి జెయిలుకు వెళ్ళేవాడివి!' సూటిగా చూస్తూ అన్నాడతను.

'ఆ సంగతి తెలుసుకునే దాకా నువ్వెక్కడ వుండేవాడివీ?' అన్నాడు డ్రైవరు.

'ఎక్కువగా పేలావంటే, ఆ అవకాశం ఏదో నీకే లేకుండా చేస్తా, ఇప్పుడు! ఇంత ట్రాఫిక్ వున్నచోట బుద్ధిలేకుండా అంత స్పీడుగా ఎవరు రమ్మన్నారు?' స్కూటర్ స్టాండువేసి, కారు దగ్గరికి నడిచి డ్రైవర్ ముఖంలోకి తీక్షణంగా చూశాడు. డ్రైవరు సమాధానం చెప్పలేదు. తలవంచుకొని వెనక్కు తిరిగాడు ఆ యువకుడు.

'స్థానబలం!దౌర్జన్యం! గొప్పేముందీ?' కారులోంచి వినిపించాయి మాటలు.

ఆడవాళ్ళ గొంతులా వుంది. మాట్లాడకుండా నిలుచున్నాడు.

'కాదు! న్యాయబలం!!' వెనక్కు తిరిగి దీర్ఘంగా చూశాడు కారులోకి. వెనక సీటులో ఓ రెండు జడలమ్మాయి, మరో ఇద్దరు ఆడవాళ్ళు కూర్చొని వున్నారు. ముందు సీటులో డ్రైవరు పక్కన ఇంకో ఆయన ఉన్నాడు.

'పోనీలే బాబూ! నువ్వే కరెక్టు! యాక్సిడెంటు అయ్యేది కదా అని డ్రైవరు కొంచెం గాభరాపడ్డాడు. దానికోసం దెబ్బలాట దేనికీ? చూస్తే చదువుకున్న వాడిలా ఉన్నావు!' సమాధాన పరిచాడు ఆయన.

'సంస్కారం ఉండాలని ఎక్కడుంది నాన్నగారు?' క్విప్ చేసింది ఆ అమ్మాయి. దోరగా వేగిన జీడిపప్పులా అయింది యువకుడి ముఖం.


'క్షమించండి. ఏదో ఆ మోమెంటులో ఆవేశపడ్డాను. స్థానబలానికి, దౌర్జన్యానికి అవకాశం ఏం లేదు! సంస్కారం పోలేదు ఉంది కాబట్టే క్షమాపణ చెప్పుకోడం!!' ఆ అమ్మాయిని క్రీగంట చూశాడు. కింది పెదవి పై పంటితో నొక్కిపడుతూ చూస్తోందామ్మాయి.

'ప్లీజ్ డోంట్ మైండ్! మా అమ్మాయి సరదాగా కామెంట్ చేసింది!' అన్నాడాయన.

'చూడండి సార్! ఈ వూళ్లో ఆనంద రావు గారట! వారిల్లెక్కడో తెలుసా?' అడిగాడు డ్రైవరు. బెదురుతూ చూశాడు యువకుడు. 'తెలుసు....! వారితో ఏం పనీ? తడబడ్డాయి మాటలు.

'వాళ్ళమ్మాయి పెళ్ళికదూ? మగ పెళ్ళివారి తాలూకు బంధువులం. పెళ్ళికొడుక్కి పినతండ్రిని అవుతాను. విడిదిలోకి వెళ్ళాలి,' అన్నాడు ఆయన.

ఆరు నెలల "జ్యోతి" బహుమతి



పై కార్టూనుకు వ్యాఖ్య రాసి 'జ్యోతి' కార్యాలయానికి పంపండి-కార్టూనిస్టు వ్యాఖ్యకు సరిపోయేలాగాని, అతి సమీపంగా ఉండేలాగాని ఉన్న వాక్యకు బహుమతి.

'నేను తీసుకు వెళ్తా రండి' డ్రైవర్ని ఫాలో అవుతున్నాము స్కూటర్ వెనక.

ఏంటో అనుకున్నాంగాని, ఈ వూళ్లో వాళ్ళెంతో మంచి వాళ్లలా కనిపిస్తున్నారు కదండీ నాన్నగారూ?' సాగదీస్తూ అన్నది ఆ అమ్మాయి.

'కాస్సేపు మాట్లాడకుండా వూరుకో అమ్మాయ్' అన్నాడాయన.

'పాపం! పిలిచి వాకా వచ్చి దారి కూడ చూపెట్టవలసి వచ్చింది. స్కూటర్ పెట్రోలు ఖర్చు మనం భరించడం న్యాయం.' వ్యాఖ్యానించింది ఆ అమ్మాయి.

'వాణీ! నీక్కాస్త చెప్పేదీ? ఏమిటా వాగుడు?' తల్లి కాకోలు అన్నది.

కారు విడిది చేరుకోగానే, కారులోంచి అందరూ దిగి విడిదిలోకి నడుస్తున్నారు. అవకాశం చూసి ఓ కాగితపు మడత ఆ అమ్మాయి చేతులో ఉంచి, వేళ్ల నొక్కాడు. ఆ యువకుడు.

'నువ్వనుకున్నంత మంచివాళ్లు కాకపో వచ్చు ఈవూళ్లోవాళ్లు!' అంటూ స్కూటర్ మీద వెనక్కు తిరిగి చూడకుండా వెళ్ళిపోయాడు.

రాణికి వళ్ళు ఝల్లుమన్నది. అతను వెళ్ళిపోయిన వేపు కళ్ళార్పకుండా చూస్తూ నిలుచుంది, 'చాలా డేషింగ్ ఫెలోలా ఉన్నాడే' అనుకొంటూ ఆ కాగితం మడత ఏమిటో విప్పి చూసింది చాటుగా.

'వాణీ...! భగవానుడి సృష్టిలో నీ వొక అద్భుత శిల్పకళాఖండం అంటాను. నా రాణిగా మనుగడ నీకు సమ్మతమైతే చెప్పు!

ఇట్లు,
ఒక శాంతి ప్రియుడు!
లేదా,
అహింసావాది!!"

వాణికి ఒళ్ళు మండింది. 'ఈ రాతి తనం ఏమిటో నేనూ చూస్తాను. ఈ చీటి తీసుకువెళ్ళి నాన్నగారికిస్తే, అంతు తేల్చుకుంటారు. అందుకే శాంతి ప్రియు డ్నని, అహింసావాదినని అఘోరించాడు. రాణి కావాలిట! రాణి! ఎంతవర్లు పొగరో? కవిత్వం కూడ ఒలికపోశాడు వెన్వ్యా్ప! అసలు ఎవరతను? కన్యాదాతగారికి చెప్పి బుద్ధి చెప్పిస్తే...!! విషయం అందరికి తెలిసి అల్లరి పడిపోతాను అనవసరంగా. మళ్ళీ కనిపిస్తే బుద్ధి చెప్పాలి....? పౌక్రంద్రల్!" తీవ్రంగా ఆలోచిస్తోంది వాణి.

• •

కన్యాదాత ఆనందరావుగారిల్లు ఓ అల్ట్రా మోడరన్ ఫ్లాట్. కొత్తగా కట్టి నట్టున్నారు. చాలా బాపుంటుంది పూరుకు చివర కాబట్టి ఇంటికి ఆనుకొని పెరటి వేపుగా పెద్ద పళ్ళతోట వుంది. తోటలో చాలా రకాల పళ్ళ చెట్లు పూల చెట్లు ఉన్నాయి. ఆనందరావుగారి అమ్మాయి, వాణి పెళ్ళి. ఉన్నవాడు కాబట్టి అట్ట హాసంగా చేస్తున్నాడు కూతురి పెళ్లి ఉదయం ఫలహారాలైయ్యాక, పెళ్ళి కూతుర్ని చూడాలనుకొని విడిదిలోంచి ఓ గుంపు కన్యాదాత గారింటికి బయలు దేరింది. వాణికూడా కాబోయే వదినగార్ని చూడ్డానికి వచ్చింది. పెళ్ళికూతుర్ని అలం కారం చేసి పందిట్లో కూర్చోపెట్టారు ఎగ్జి బిషన్‌కోసం! పెళ్లికూతుర్ని చూడ్డం అయి నాక ఆమె అందచందాల్ని గురించి కలో మైటీగా ఇచ్చారు. 'బ్యూటీ క్వీన్' అని కొంతమంది కుర్రాళ్లు. 'రంభ, ఊర్వశి!' అని ఆడ ఖళ్ళు! పాటలు కూడా పాడించి ఆమెను గురించిన వివరాలన్నీ సేకరిం చారు.

పెళ్ళికూతుర్ని చూడ్డం అయిపోయింది. ఈ గుంపంతా కన్యాదాతగారి ఇల్లునాలుగు మూలలూ పరిశీలిస్తున్నారు. ఆగ్రాలో తాజ మహల్ దగ్గిర వెంటపడ్డట్టు, కన్యాదాత గారి తాలూకు బంధువులు 'సెల్ఫ్ ఎప్పాయింటెడ్ గైడ్సు'గా వీళ్ళ వెంట వడ్డారు, ఇల్లు చూపించడానికి. ఒంటరిగా వాణి తోటవేపుకు నడిచింది. తోటను మెచ్చుకుంటూ. తోటలో చెట్లు గుబురుగా పెరిగున్నాయి. కాస్సేపు తోట అంతా తిరిగి చల్లగా ఉంటే ఓ చెట్టు కింద కూర్చుంది. కొంచెం దూరంలో ఏదో అలికిడి అయింది! శాంతి ప్రియుడు సడన్‌గా దర్శనం ఇచ్చాడు! వాణి వొళ్ళు ఝల్లుమన్నది! మెల్లగా లేచింది వెళ్ళిపోవడానికి. దారికి అడ్డంగా వచ్చి నిలుచున్నాడు మిష్టర్

శాంతిప్రియుడు.

"మీ ఏకాంతాన్ని భగ్నం చేసినందుకు అన్యథా భావించకండి!....నా కోసం మీరు వెళ్ళిపో నవసరంలేదు.....ప్రకృతి సౌందర్యాన్ని ఇంకొంచెంసేపు ఆస్వాదించండి!" అన్నాడు.

"మీకోసం ఏంరాలేదు వెళ్ళిపోవడానికి!" రుసరుసలాడింది.

"ప్లీజ్. నాకోసం కూర్చోండి! .... పళ్ళు కోసిస్తాను తింటారా?....ఏం పళ్లు కావాలో చెప్పండి!"

"నో! థాంక్స్!! ....నన్ను వెళ్ళనివ్వండి!" విసురుగా జడ వెనక్కు వేసుకుంది.

"మీరు చాలా కోపంగా ఉన్నారు!.... కారణం తెలుసుకోవచ్చునా?"

"అనవసరం! .... తెలుసుకున్నప్పుడు తెలుసుకుందురుగాని!"

"మీరు కోపంలో ఇంకా అందంగా కనిపిస్తున్నారు!....మీ చెక్కిళ్లు చూడండి. ఎల్లా కందిపొయ్యాయో!!"

"మిస్టర్! అధిక ప్రసంగం చాలించి దార్లోంచి అడ్డులేవండి!" తీక్షణంగా చూసింది.

"కెంపకు చారదేసి ఆ కళ్ళు!... ఎంత అందంగా ఉన్నాయో!! .... దోబూచులాడుతూన్న దోరవయసు! .... ఎంత మత్తెక్కిస్తోందో!" నఖశిఖ పర్వతం పరిశీలిస్తున్నాడు.

"ఆ పొగరంతా మీ తల్లో ఉందని నాకూ తెలుసు!.... మర్యాదగా నన్ను పోనివ్వండి!....లేదా....!"

"ఏం జరుగుతుందో చూడాలనేఉంది!"

"మీ పరువు, మర్యాద, కాపాడుకోటం కష్టం అవుతుంది! ఇల్లా మరెప్పుడూ ప్రవర్తించకుండా పాఠం నేర్పబడుతుంది" .... బెదిరించింది వాణి.

"ఆ పాఠం ఏదో మీ దగ్గరే నేర్చుకోవాలని ఉంది!....ఈ క్షణం నుంచి నేను మీ ప్రియతమ శిష్య పరమాణువును!!" రెండు చెవులూ పట్టుకొని నిలుచున్నాడు.

వాణికి ఏంచెయ్యాలో తోచలేదు. ఏం చెప్పాలో అర్థంకాలేదు. బెదురుతూ అటూ ఇటూ చూసింది.

"ప్లీజ్! దయఉంచి నన్ను వెళ్లనివ్వండి! ఎవరైనా చూస్తే ఏం అనుకుంటారు చెప్పండి?"

"ఓ. అమ్మాయి, అబ్బాయి ఆంతరంగిక విషయాలేవో మాట్లాడుకుంటున్నారనుకుంటారు!"

"నాన్‌సెన్స్ మీకూ నాకూ సంబంధం ఏమిటి, ఆంతరంగిక విషయాలు మాట్లాడుకోడానికి?"

"చూసేవాళ్లకు ఆ విషయం తెలీదుగా? అయినా సంబంధం కలుపుకుందామనే శ్రమపడుతున్నాను!.... నా అంగీకారాన్ని తెలియపరిచానుకూడ!....మీ అభిప్రాయం కోసమే ఎదురు చూస్తున్నాను!"

"కంటికి నచ్చిన ప్రతి ఆడపిల్లని రాణిని చేసుకోవాలనుకోడం సభ్యత,

సంస్కారం అనిపించుకోదు ....మీరంటే ఎలాంటి ఇంటరెస్టులేదు. అది నా అభిప్రాయం....లెట్ మి గో!"

"ప్లీజ్, మీ ఇంటరెస్టు ఎవరిమీదో చెప్పండి!"

"అది మీకు అనవసరం!....ఎవరిమీదా ఇంటరెస్టు చూపించే అవసరం నాకులేదు!"

"ఒక్క శ్రీకాంత్ అనే అబ్బాయి తప్ప!....అందుకే మీ మీద జాలికలుగుతోంది!....వాడి సంగతి మీకు తెలిస్తే ఇల్లా మాట్లాడరు....!" ఆమె ముఖంలో మార్పుకోసం చూస్తున్నాడు.

"ఏమయినా ఫరవాలేదు!....నా మంచి చెడ్డలు చూసే ఆత్మీయులు నాకున్నారు.... నేనేం అనాధని కాదు, మీ లాంటి వాళ్ళ సానుభూతి ఆశించడానికి!"

"అంతమంది ఆత్మీయులు ఉండి, ఓ మల్లెపువ్వులాంటి జీవితాన్ని బలిచేస్తున్నారనే నా విచారం!....కాకి ముక్కుకు దొండపండులా ఆ కర్రి మొద్దుకు మీకు అంటకట్టబోతున్నారని సానుభూతి! అంతే నాకు....మీ మేలుకోరి చెబుతున్నాను. . వాడి చరిత్ర ఎవర్నో ప్రేమించాననుకునే మీకీ విషయం చెప్పడం నా ధర్మం అనుకున్నా!....మాకు అబద్ధాలు ఆడి ఓ ఇల్లు నిలబెట్టడం చాతకాదు. వెయ్యి అబద్ధాలైనా చెప్పి ఓ జీవితాన్ని రక్షించుకోవడం ఉంది పరమార్థం!....ఇంక మీరు వెళ్ళవచ్చు!" జేబుల్లో చేతులుంచుకొని గంభీరంగా ముఖంపెట్టి దోవలోంచి తొలిగాడు.

అడుగులో అడుగువేసుకుంటూ వెళ్ళిపోతున్నాడు.

వాణి, దేన్ని గురించో తీవ్రంగా ఆలోచిస్తోంది.

"ఏమండీ ఆగండి!....ఓ విషయం అడుగుతాను దయచేసి చెబుతారా!" ప్రాధేయపడింది.

"చెప్పవలసిన అవసరం నాకేం లేదనుకోండి! అయినా మీరు రిక్వెస్టుచేస్తున్నారు కాబట్టి....పరవాలేదు అడగండి!" టెట్టు సరిచేశాడు.

"శ్రీకాంత్ మీకు తెలుసా?....కన్యాదాతగారు మీకేం అవుతారు?"

"ఆ సంగతి తెలుసుకపోవడం ఏమిటి! వాడి సంగతి తెలిసినవాళ్ళెవరున్నారు ఈ ఊళ్ళో! కన్యాదాతగారితో పెద్ద బంధుత్వం అంటూ ఏంలేదు! మాది ఆ పక్క ఇల్లే! పసితనం నా కళ్ళముందర పుట్టి పెరిగింది! ఏదో పెళ్ళికి పిలిచారు వచ్చాను, అంతే! మీకూ శ్రీకాంత్‌కి పెళ్ళి నిశ్చయం జరిగిందని తెలిసి తట్టుకోలేకపోయాను. మీకు చూస్తుంటే, ఆ బుద్ధిగా ఉంటారో!"

"మీకేం చేస్తారంటారు?" అని తనలో అడిగింది వాణి.

"కంటికి పచ్చని కామెర్లు కమ్మేస్తే అన్ని కోణాల్లోంచి పరిశీలించి చూస్తుంటారు! ఓ మనిషిని గుర్తించి కూడ చేస్తుందదే!" తన్ను గీరాడు. వాణికి ఒళ్ళు మండింది.

''కృత్రిమ నాగరికత, సంస్కారాలు చాటుచేసుకొని మానసికంగా పతనం అవుతున్నారు। మీరు చేస్తున్నపని అదని ఎంత తొందరగా తెలుసుకుంటే అంత మంచిది। ఈ రౌడీతనం మీ ఒంటికి అంత మంచిదికాదు।। లింకన్ మహాశయుడు ఏనాడో చెప్పాడు। అందర్నీ అన్ని సమయాల్లో మోసం చెయ్యలేమని। ఈసారి నా మీద ఎడ్వాన్సెస్ తీసుకొన్నారంటే.... డాక్టరూ సహాయంచెయ్యలేడు. జాగ్రత్త! చీదరించుకుంటూ వెళ్ళిపోయింది వాణి ఎన్నగా ఈలవేస్తూ నిలుచున్నాడు అత

* * *

శ్రీకాంత్ చెల్లెలు నళిని పెళ్లిసంబంధ కుదిరినప్పుడే వాణిని శ్రీకాంత్‌కు చే కోమని కోరారు. ఈడు జోడు బాగు టుందని బంధుత్వాలు మరింత దగ్గ

తాయని ఆశించారు. వాణి పెళ్ళికాగానే వాణి, శ్రీకాంత్‌లకు పెళ్ళిచూపులు నిర్ణయించారు.

ఆ రాత్రి వాణి పెళ్ళి లక్షణంగా జరిగి తలంబ్రాలు మంగళ సూత్రధారణ అయినాయి. వధూ వరులకు కట్నాలు చదివిస్తున్నారు చదివింపులు రెండుగంటలసేపు పట్టింది. ఆడపెళ్లివారి తాలూకు ఎవరో వచ్చి పురోహితుడి చెవులో ఏదో చెప్పారు.

'అయితే త్వరగా రమ్మనండి! ఆలశ్యం దేనికి?' అంటూండగా పురోహితుడి చేతికి రిజిస్టరు దస్తావేజు అందించారు ఎవరో.

'నీ అన్నగార్లు రమాకాంతు, శ్రీకాంతు గార్లు నీ పాణిగ్రహణ మహోత్సవ సందర్భాన, నిన్ను ఆశీర్వదించి, నీమీది ప్రేమాదరాభిమానాలతో, వారి వివాహాలలో అనగా, అన్నపూర్ణా పిక్చరు పాలెస్‌లో నీకు మూడోవంతు భాగం, షుమారు లక్షన్నర రూపాయల విలువ- చదివించినటువంటి కానుక!' అంటూ దస్తావేజులు పెళ్ళికూతురికి అందించాడు పురోహితుడు. అందరూ ఆశ్చర్యపోయారు.

'ఆ అపూర్వ సోదరులిద్దర్నీ ఒక్కసారి చూపించండి! ఎల్లా వుంటారో చూస్తాం!' అని మగపెళ్ళివారిలోంచి ఓ గొంతు.

మండపంలోకి రమ్మని అన్నదమ్ములిద్దర్నీ కేక వేశాడు పురోహితుడు.

భార్యా సమేతంగా అక్కడే వున్న కన్యాదాతగారి పెద్దకొడుకు రమాకాంత్‌ని చెయ్యి పట్టుకొని పురోహితుడు అన్నాడు.

'అయ్యా! ఇదిగో ఈయనగారే పెళ్ళికూతురు పెద్దన్నగారు; రమాకాంతంటే! ఇదిగో! ఈమె ఆయన సతీమణి శ్రీమతి ఇందిర! .... ఆ! ఏదండీ శ్రీకాంతు గారు? రమ్మనండీ, మగపెళ్ళి వారు చూస్తాం అని ముచ్చట పడుతున్నారు.' అన్నాడు పురోహితుడు.

'మా వాడు కొంచెం సిగ్గుపడుతున్నాడు లెండి! ఫొటో ఒకటి పంపిస్తాం కావాలంటే!' ఆడపెళ్ళి వారిలోంచి ఓ కంఠం పలికింది.

'చెల్లెలికి అంత పెద్ద మొనంగా కట్నం చదివించిన, అయనకు సిగ్గెందుకు? ఖాతె విడుచుకుని రావాలిగాని!' మగపెళ్ళి వారిలోంచి ఓ గొంతు.

తండ్రి పక్కనే కూర్చొని పెళ్లిపందిరంతా పరికించి చూస్తోంది వాణి ఆమె కళ్ళు ఆత్రంగా ఎవరికోసమో వెదుకుతున్నాయి. కన్యాదాతగారి రెండో అబ్బాయి శ్రీకాంత్ ఎల్లా వుంటాడో చూసే అవకాశం వస్తోంది. కాంతిప్రియుడు చెప్పిన దాన్నిబట్టి మనిషి బాగుండడని అర్థం అయింది ఎంత అనాకారిగా వుంటాడో, కాస్త అయినా సరిపెట్టుకొనేలా వుంటాడో లేదో అని ఆందోళన పడుతోంది. ఆమెకు చెమటలు పోస్తున్నాయి. గుండె వేగంగా కొట్టుకుంటోంది.

పందిరి స్థంభానికి కట్టిన అరటిమోదుల

చాటున నిలబడిన వాణి పరిస్థితిని చూస్తూనే వున్నాడు శ్రీకాంత్. చిరునవ్వుతో మంటపంలోకి నడిచాడు పురోహితుడి దగ్గరికి.

'అయ్యా! ఇదిగో. వీరే శ్రీకాంత్ గారంటే! పెళ్ళి కుమార్తె రెండో అన్న గారు. బాగా చూడండి రెండు కళ్ళూ పెట్టుకొని. బ్రహ్మాండమైన సరుకు. ఈ జిల్లాంతా వెతికినా దొరకడం కష్టం,' అంటూ శ్రీకాంత్ బుగ్గ గిల్లాడు పురోహితుడు. అందరూ ఘొల్లుమన్నారు. శ్రీకాంత్‌ని చూడగానే ఉలిక్కిపడింది వాణి. విభ్రాంతురాలై కళ్ళార్పకుండా చూస్తోంది అతనివేపు. వణుకుతూన్న పెదవుల్లోంచి ఓ చిరునవ్వు ఉదయిస్తోంది. వాలుక కళ్ళల్లోంచి ఆనందబాష్పాలు కాబోలు చెక్కిళ్ళమీదుగా జారుతున్నాయి. ఆమె హృదయంలో పన్నీటి జల్లులు వెల్లువలై పారుతున్నాయి. శ్రీకాంత్‌ని తనివితీరా చూస్తోంది. ఆ శాంతిప్రియుడే ఈ శ్రీకాంత్ అని తెలుసుకొంది.

శ్రీకాంత్ వాణివేపు నవ్వుతూ చూశాడు.

'నేను వస్తే కన్సల్టెన్సీ సఫర్ అయ్యే పేషంట్సు ఉన్నారు మీలో. అందుకే రాలేదు!' అన్నాడు శ్రీకాంత్.

'మీరే వైద్య సహాయం చెయ్యొచ్చుగా! వణుకుతోంది అమ్మాయి!' మగపెళ్ళి వారిలోంచి అన్నారు ఎవరో.

'ఆమె ప్రస్తుతం సైకియాట్రిస్టుకు సంబంధించిన కేసు! గైనకాలజీ కిందికి దిగినప్పుడు కేసుని నేనే తీసుకుంటాను,' అన్నాడు శ్రీకాంత్. అందరూ వాణిని చూసి నవ్వుతూంటే ఇంకా అక్కడ ఉండకుండా లేచి పారిపోయింది.

* *

మర్నాడు వాణికీ, శ్రీకాంత్‌కు పెళ్ళి చూపులు జరిగాయి. పెద్దలు తాంబూలాలు పుచ్చుకున్నారు. వాణిని తన రాణిగా చేసుకునేందుకు పెద్దలు అనుమతించి ఇచ్చిన 'ప్రొవిజినల్ లైసెన్సు' ఆ తాంబూలాలు అనుకున్నాడు శ్రీకాంత్.

ఆ సాయంకాలం గుట్టుచప్పుడు కాకుండా వాణిని నది ఒడ్డుకు షికారు తీసుకు వెళ్ళాడు శ్రీకాంత్. అందుకు ఇందిర పర్మిషన్ ఇచ్చింది.

'చీకటి పడకుండా త్వరగా వచ్చెయ్యండి! తెలుస్తే బాగుండదు. పెళ్ళి కాకుండానే ఈ షికార్లేమిటి అంటారు!' హెచ్చరించింది ఇందిర.

ఇసుకలో నీటి ఒడ్డున కూర్చున్న వాణి చెంపలమీద నీరెండ పడుతోంది. ఇంద్రధనుస్సులా మరింత అందంగా కనిపిస్తోంది వాణి.

'వాణీ! నీ ఇంటరెస్టు ఎవరి మీదో ఇప్పుడు చెప్పు,' అన్నాడు శ్రీకాంత్.

జవాబు చెప్పకుండా రెండు అర చేతుల్లో ముఖం దాచుకుంది వాణి.

'ఇల్లా చూడు వాణీ!'

తల అడ్డంగా ఊపింది చూడనన్నట్లు.

'మాటలు రావా నీకు? తోటలో దబా యించావుగా?'

కళ్ళతో చిలిపిగా వెక్కిరించింది.

'నీ ఇంటరెస్టు ఎవరిమీదో చెప్పు. వింటాను.'

'....శాంతి ప్రియుడిమీద,' అన్నది.

'మరి నీ బుగ్గలు అల్లా ఎరుపెక్కాయి దేనికి?'

'శాంతి ప్రియుడి రాణిని కాబోతూ న్నందుకు.'

'అయితే వాడితోనే వెళ్ళిపో. నన్నెం దుకు చేసుకుంటానన్నావ్?'

'....కరి మొద్దుకన్నా నయం కదూ?' చిరునవ్వుతో చూసింది. 'శాంతిప్రియుడు కృత్రిమ నాగరికత, సంస్కారాలు గల వాడు కదూ?' అతని పెదవులకు చూపుడు వేలు అడ్డుపెట్టింది మాట్లాడనీయకుండా.

'ఇంత దొంగనాటకం ఎందుకాడారో ముందు చెప్పండి.'

'నిన్ను అన్ని కోణాల్లోంచి చూస్తే ఎల్లా వుంటావో తెలుసుకుందామని.'

'అల్లాగేం....? నేను కాబట్టి ఊరు కున్నాను. ఇంకోళ్ళయితేనా...'' అన్నది వాణి. వెంటనే వాణిని దగ్గరిగా తీసుకొని ముద్దు పెట్టుకున్నాడు. 'ఇల్లాగే జరిగి వుండేది!' అంటూ,

రాలేదని ఇందిర కారు తీసుకుని బయలు దేరింది. అడుగులో అడుగు వేసుకుంటూ ఇంటివేపు నడుస్తున్నారు ఇద్దరూ. ఇందిర కారు సూటిగా తీసుకు వెళ్ళి ఎదురుగా ఆపింది.

'ఏమ్, అమ్మాయి! చెప్పకుండా చెయ్యకుండా మా మరిదిని ఎక్కడికి తీసుకువెళ్ళావు?'' దబాయించింది యిందిర.

"నాకేం తెలీదు!....ఎవర్ని ఎవరు తీసుకువెళ్లారో మీ మరిదినే అడగండి!'' మళ్లీ దబాయించింది వాణి.

కారు లైట్ల వెలుతురులో శ్రీకాంత్ ముఖంలోకి చూసి నవ్వింది ఇందిర. ఒదిన ఎందుకు నవ్వుతుందో అర్థంకాలేదు అతనికి. వాణి ముఖంలోకి చూశాడు ప్రశ్నార్థకంగా. వాణి అపరిమితంగా సిగ్గు పడిపోయింది.

"ఇల్లా రండి ఓ సారి." అంటూ పమిట చెంగుకు ఆవిరిపట్టి అతని పెదవుల్ని చెంపల్ని తుడిచింది వాణి!!

"ఫరవాలేదులే వాణీ! అంతవరకేగా?'' నవ్వుతూ అన్నది ఇందిర.

"ఛో అక్కా! నీవు మరీను!!'' అంటూ వెళ్ళి కారు ఎక్కింది వాణి.


"ఎంతః రక్తైనా.... వాణి నా రాణేగా!?' అన్నాడు శ్రీకాంత్.

"అయితే ఇంటికి పద! నీ వీపు ఓపేర్ చేయిస్తాను!'' శ్రీకాంత్ చెవి పట్టుకొని కారులోకి తీసుకుపోయింది ఇందిర.

"నేటి పవిత్ర భారతంలోకెల్లా అత్యంత అభినందనీయులైన వారెవరంటే, అతను మన సామాన్య పౌరుడు వినా మరెవరూ గారు. కరువుకాటకాలెన్ని వచ్చినా, పన్నుల బరువులెన్ని పడినా, తిన తిండి కట్ట గుడ్డ లేకున్నా అత్యంత సహనంతో వీటన్నిటినీ భరిస్తూ, సహిస్తూన్న మన సామాన్య పౌరుణ్ని అభినందించక తప్పదు'

ఇవి ఏ నక్సలైట్ రచయితో ఆవేశంతో బల్లగుద్ది వ్యంగ్యంగా ఉద్ఘాటించిన బోడి నిజాలు కావు.

వారికి ముక్కు ఊడినా, మోకాలు చిట్లినా బాగుచేసేందుకు డాక్టరూ లేడు, డాక్టరు ఉండేందుకు ఆస్పటలూ లేదు. అయితే పట్నాల్లో మాత్రం ఘనమైన ఏలినవారి చుట్టపక్కాల్లో డాక్టరీ చదివి నిరుద్యోగులుగా పేకాడుకుంటూ కాలక్షేపం చేస్తున్న వారున్నారు. వాళ్ళలా మెడిసిన్‌లోనూ, సర్జరీలోనూ గాకుండా చతుర్ముఖపారాయణంలో స్పెషలిస్టులుగా తయారవటం చూసి సహించలేని ఏలినవారు మరికొన్ని పల్లెలతోపాటు ఈ పల్లెటూరికి కూడా ఓ ఆస్పటల్ని దాన్ని కాపలా కాసేందుకు



సాక్షాత్తు ప్రధాని ఇందిరాజీయే వాళ్ళ పాదర్నుంచి అరువు తెచ్చుకున్న గద్గద కంఠంతో ఓ సభలో వెల్లడించిన కఠోర సత్యాలివి.

ఈ కఠోర సత్యాన్ని లేదా బోడి నిజాన్ని రుజువు చేసేందుకు మనమేమంతగా కష్టపడనవసరం లేదు. ఆ మహోపన్యాసం వెలువడిన దినపత్రికలోనే అందుకు సాక్ష్యం అనదగిన మరో వార్తకూడా వెలువడింది దాని సారాంశం ఏమంటే:

అనగా అనగా ఓ పల్లెటూరు. అక్కడి తమ బంధువుల్లోని ఓ డాక్టర్ కు ఉద్యోగం శాంక్షన్ చేసేశారు.

(ఈ మహత్తర విషయాన్ని మన పత్రికారాజాలన్నీ ప్రముఖంగా ప్రకటించి దేశ పురోభివృద్ధిని గురించిన మన అల్ప పరిజ్ఞానాన్ని అనల్పం చేసిన విషయం కూడా మనకు విదితమే)

అలా ఆ పల్లెకు దొరికిన ఆస్పటల్‌కు ఓ అద్దెకొంప దొరికింది. అందులో ఓ డాక్టరున్నాడు. కనుక రోగులూ వచ్చేవారు. కానీ, వారికిచ్చేందుకు ఇంజెక్షన్లూ లేవు,

మందులూ లేవు. అవి దగ్గర్లోగల పట్నం లోని అందమైన మందుల దుకాణాల అద్దాలు బీర్వాల్లో భద్రంగా వున్నాయి. అందువల్ల మన నవ, యువ డాక్టర్ రోగు లెల్లరికీ తలా కాసిన్ని సలహాలు ఇచ్చి, తర్వాత వారు కొని, తినవలసి ఉన్న మందుల్ని రాసిచ్చేవాడు.

ఆ విధంగా గరీబీ హటావో స్కీము క్రింద ఓ యువ డాక్టరు గరీబీని హటావో చేసేసిన సదరు ఆస్పిటల్‌కు ఓ సుదినాన ఓ అసలు సిసలు నిరక్షరాస్య గరీబీ వేంచేశాడు. వాడి రోగాన్ని ఇట్టే కనిపెట్టేసిన మన నవ యువ డాక్టర్ తళ తళలాడే మందుల దుకాణం వారి తెల్ల కాగితంమీద ఓ మందు పేరు రాసిచ్చేరు. "ఓరే, గరీబీ! మా పాలిటి కల్పవృక్షుడా! మా పెద్దలకు ఓట్లిచ్చి, వారి ద్వారా మాకు ఉద్యోగాలిప్పిస్తున్న దివ్య పురుషుడా, ఇదిగో ఈ మందును రోజుకు రెండుసార్లు చొప్పున ఎనిమిది రోజులూ కన్నీళ్ళు కలపకుండా మ్రింగు. నీ రోగం జోకర్ను చూసిన ఇస్పేటు రాణీలా పారిపోతుందిగాక!" అని అభయం కూడా ఇచ్చేరు.

సరిగ్గా తొమ్మిదో రోజున సదరు గరీబీ మరలా వేంచేశాడు. "డాక్టర్ సాబ్. తమరిచ్చిన మందు మా కామందుగారి చింత బరికె కన్నా అమోఘంగా పని చేసిందండీ. నా జబ్బు ఈ వారం రోజుల్లోనూ ఎగిరిపోయిందండీ. కానీ, సామీ, రోజూ తిండి ఉండటం లేదు. పొలంలో పనిచేసే ఓపికా రావటం లేదు. దానిక్కూడా ఏదన్నా మందిప్పించండి సామీ." అని వేడుకున్నాట్ట.

మన నవ యువ డాక్టర్ అందుకు చాలా సంతోషించాడు. ఇన్నాళ్ళూ పేకాటలో పడి మందుల పేర్లు మరచిపోనందుకు తన భుజం తనే చరుచుకున్నాడు "సరే. ఏదీ, నేను మొన్న రాసిచ్చిన కాగితం," అనడిగేడు ఆ మందునే కంటిన్యూ చేయిద్దామని.

సదరు గరీబీ తెల్లమొహం వేశాడు. "ఆ కాగితం ఎలా వస్తది బాబూ, తమరు తెలవిచ్చిన ప్రకారం ఆ కాయితాన్ని పదారు ముక్కలు చేసి ఈ వారం రోజులూ రోజుకు రెండు ముక్కలు చొప్పున తింటిని గదా," అనడిగేడుట.

ఆ తరువాతకథ ఆ పత్రికలో రాలేదు. మనకు అనవసరం కూడా. కానీ, మన సామాన్యుడు ఎంత సహనశీలియో ఈ ఉదంతం మనకు తెలియ చెప్పటం లేదా. కనీసం గాలి- నీళ్ళు కూడా కాదు; కేవలం కాగితం ముక్కల్నే మందుగా సేవించి బాగుపడిపోగల సహనశీలత ఈ విశ్వంలో ఇంకెవరికున్నది చెప్పండి.

ఇందిరాజీయే మరో కఠోర సత్యాన్ని కూడా మన గరీబీలకు మొన్ననే గుర్తు చేశారు. ఏమని? "ఆర్థికంగా వచ్చే రెండు నెలలూ మరింత గడ్డుగా వుంటాయి," అని.



వైణిక సార్వభౌమ చిట్టిబాబుకి సన్మానం

విశ్వవిఖ్యాతి గాంచిన వైణిక విద్వాంసులు శ్రీ చిట్టిబాబుకు ఇటీవల ఆయన స్వగ్రామమైన పిఠాపురంలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యాన క్లబ్ ప్రెసిడెంట్ శ్రీ పి. రంగారావు, సెక్రటరీ శ్రీ పి. హెచ్. వి. ప్రభాకరంల సారథ్యంలో ఘన సన్మానం జరిగింది. శ్రీ చిట్టిబాబు ఇటీవలే తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన విద్వాంసుడిగా నియమించబడి గౌరవించబడ్డారు. త్వరలోనే తన అద్భుత వీణావాద్య ప్రతిభను ప్రదర్శించేందుకు మూడు నెలలపాటు విదేశ పర్యటన జరుపబోతున్నారు శ్రీ చిట్టిబాబు.

ఈ మాత్రం బోడి నిజాన్ని తమరు శ్రమ దీసుకుని తెలివ్వాలా, ఆ గడ్డు రోజుల్ని ఎదుర్కొనేందుకు తమరు చేసే దేమిటో ఉద్ఘాటించండి," అని మన నక్సలైట్ కుర్రాళ్ళు నోరు పారేసుకోవచ్చు.

తప్పు, తప్పు. అలా పిలదీయగూడదు. అసలాగడ్డురోజులు రానున్నాయని ఏలిన వారు గుర్తించారంటేనే దానర్థం వాటిని ఎదుర్కొని పోరాడేందుకు కూడా సిద్ధమవుతున్నారనే. మనల్నేలే టోపీదాసుల సంఘం వారు ఇందులో అనుభవజ్ఞులు. వారి యుద్ధపాటవాన్ని మన మహాకవి గురజాడ అప్పారావు అరవయ్యయిదేళ్ళ నాడే గుర్తించి కీర్తించేరు, ఆ నాడు మద్రాసులో జరిగిన కాంగ్రెసు మహాసభల తీరు తెన్నుల్ని తిలకించి ముగ్ధుడైన మహాకవి ప్రేమతో కొన్ని సర్టిఫికేట్లను కవితాత్మకంగా కాంగ్రెసు వారికి రాసిచ్చేరు.

"కాంగ్రెస్ యుద్ధం-రూల్సు ప్రకారం కాగితాలతో నామకార్థం," అని ఆయన రాసింది హేళన చేసేందుకుగాదు. భవిష్యత్‌లో గడీల రోగాల్ని కాగితం ముక్కలతో కాంగ్రెసువారు వదల గొట్టగలరని ఊహించబట్టే. ఎంతైనా మహాకవి గదా! మహాకవులకు దివ్య దృష్టి వుంటుంది గదండీ.

"పాదకోయ్ ఒకపీ! కాంగ్రెస్ ఒకభజన సమాజం మాత్రమే అనీ!" కూడా మహాకవిగారు హెచ్చరించేరు, నిజమే. మార్పు కనపడుతూనే ఉంది కదండీ. పూర్వం అయితే ప్రణాళికల్ని గురించీ, కట్టబోయే ప్రాజక్టుల్ని గురించీ వారు అదే పనిగా భజన చేసేవారు వాటిలో కొన్ని చతికిల బడ్డాక, మరికొన్ని ముక్కుతూ, మూలుగుతూ లేస్తున్న తరుణంలోనయినా రానున్న గడ్డు రోజుల్ని గుర్తిస్తున్నారు గదా. అంతవరకూ నయినా వారు మెలకువగా ఉన్నట్లే గదా!

కనుక, "ప్రతినిధులంతా నిద్రపోయినా భవనం క్రిక్కిరిసిన సత్రమే సుమీ!" అన్న మహాకవి మాటలు కూడా ఆలోచించదగ్గవే. అందరూ కాదు, కొందరే నిద్రపోతూండవచ్చు. మిగిలిన వారు "అడపా దడపా అంతఃకలహం! అయితే బిల్‌కుల్ అహింసాత్మకం" అన్న కవితా పాదాల్ని గుర్తు చేసుకుని ఆంధ్రోద్యమం లాంటి అంతఃకలహాల్ని రెచ్చగొట్టి, తీరా జనం తమ టోపీల్ని పాతిపెట్టమవేసరికి తెలివిగా అహింసా పాఠాలు వల్లించి సదరు సామాన్యులకే టోపీలు వేసి ఉద్రసు దొరక్కుండా మాయం కావచ్చు.

కనుక మన టోపీ దాసుల సంఘం ఓ మయసభలాంటిది. సామాన్యుడందులో అడుగెడితే తివాచీ అనుకుని ఏ మురిగ్గుంటలోనో మునిగి పోగలడు. ఆ భ్రమలు సృష్టించటంలో ఏలిన వారు అపర బ్రహ్మలు. "మిత వాదుల వేర్వే గుణపాఠం, ఏయే మొండల కాయా గొడుగులు!" అని మహాకవిగారే తెలవిచ్చారు! ఒక్కో ఎలక్షన్ సైనుకు వారు ఏ చైనా గొడుగో, ఏ పాకిస్తాన్ గొడుగో సంపాదిస్తూనే వున్నారు. టోపీల్ని, వాటిల్లోని తురాయిల్ని కాపాడుకుంటూనే ఉన్నారు. సామాన్యుడిని జోకొట్టగలుగుతూనే ఉన్నారు అతని సహనశీలతను అమోఘంగా పెంచగలుగుతూనే వున్నారు

"మరయితే ప్రతి పక్షాల వారేం చేస్తున్నారూ!" అని కొందరు అమాయకులడగవచ్చు. అదికూడా మహాకవిగారే తెలవిచ్చేరు.

"కాదని బరిదిగి తిరగబడేవో ద్వీపాంతరమే! లేదిక తిరుగుడు! కావున జోరుగ కంఠశోషగా ఉపన్యసిస్తూ మంచుందాం! అస్తమానమూ లాభం చూడక, రాజభక్తితో పొంచుందాం!" మహాకవి వాక్కుల్ని అక్షరాలా పాటిస్తున్నారు. టోపీ దాసులకు వ్యతిరేకంగా మనకోపం కంకణం కట్టుకున్న వాన్ టోపీ దాసులు.

మరి సామాన్యుడి గతేమిటంటారా! ఆ సంగతి ఘనమైన ఏలినవారే చూసుకోగలరు! ముందున్నది మునక్క పండగ. అని వారే తెలవిచ్చారు గదా. ఆ పండగ వచ్చాక మనవాడికి జోకొట్టేటందుకు కాగితం ముక్కలు కూడా దొరకవు. ఆ రహస్యం గ్రహించినవాడతడే సామాన్యుడవుతాడు. మనకే పాఠాలు నేర్పగలడు.

*

టీ కప్పులో తుఫాను

వింధ్యవాసిని



ఆ ఇంట్లో నివసించే మెంబర్ల సంఖ్య ఆరు. ఒక భార్య-ఒక భర్త, వాళ్ళ పిల్లలిద్దరు, ఇంకా భార్యగారి తమ్ముడూ, భర్తగారి చెల్లెలూను. వాళ్ళపేర్లు వరుసగ్గా చెప్పాలంటే సీతమ్మ-రంగారావూ, బాబు-బేబీ, రాజూ-రాణీను.

ఒకానొక రోజు రాత్రి ఒక్క రాజు తప్ప ఇంట్లో వాళ్ళందరూ, ఆ గృహంలో ఉండుకున్న చిన్న డైనింగు రూములో భోజనాలకి ఆసీనులై వున్నారు.

ముందు హాల్లోంచి రేడియోలోంచి పాట వినిపిస్తోంది సన్నగా—"ము ము ము ము ముద్దంటే చేదా!...." అంటూ

రంగారావు వూరుకోకుండా, 'ఒరే! బాబీ మంచి పాటొస్తోంది గానీ, వాల్యూమ్ పెంచరా వెళ్ళి. మరీ సన్నగా వినిపిస్తోంది.' అన్నాడు పుత్రరత్నాన్ని ఉద్దేశించి.

బాబీ అని పిలవడే ఈ ఆరేళ్ళ కుర్రాడి అసలు పేరు మనకి తెలీదు. (అనవసరం). వీడు ఈ యేడే స్కూల్లో చేరాడు. వీడు గొప్ప పితృ వాక్య పరిపాలకుడు. కానీ అమ్మంటే భయం. (భయానికీ, చెప్పింది చప్పున చేయటానికీ, తేడా ఉందనుకుంటాను) వాళ్ళమ్మ ఎప్పుడూ రేడియో సన్నగా పెట్టుకు వినటం వాడికి తెలుసు. అందుకే వడ్డిస్తూన్న సీతవైపు అదోలా చూశాడు. చాలా సీరియస్‌గా ఉందామె. రంగారావు ఈ గొడవ పసి కట్టాడు—"వెళ్ళరా బాబీ. మళ్ళీ అయిపోతుంది పాట!" అన్నాడు, ధైర్యం చెబుతోన్నట్టుగా. ఇంతకీ రేడియో వినటమంటే వాడికీ సరదాయే. మామూలుగా రేడియో ముట్టుకుంటే పాడుచేస్తావని అరుస్తారు. అందుకని వచ్చిన ఛాన్సు పోగొట్టుకోకుండా, బంతిలా వెళ్ళి నాలుగిళ్ళకి వినిపించగల వాల్యూమ్‌కి పెంచి వచ్చాడు.

తను ఉడుక్కునే కొద్దీ, రంగారావింకా అతిగా ఉడికించటం చేస్తాడని తెలుసు సీతకి. అందుకే ఏఫీలింగూ కనపరచకుండా ఉండిపోయింది.


"సీతా! ఇవాళ కాన్వెంటు బాస్కెట్ బాల్ టోర్నమెంట్ చూసొచ్చా. మీ తమ్ముడి టీమ్ వాళ్ళు భలేగా ఆడుతున్నారులే. ఫైనల్స్‌కి వచ్చారు. ఇవాళే ఆఖరి గేమ్." అన్నాడు రంగారావు.

"ఇంతకీ మీ తమ్ముడు బాగా ఆడుతున్నాడు" అన్లేదు మాట అనుకుని, "అయితే ఇవాళ ఏ అర్ధరాత్రికో గాబోలు వాడొచ్చేది. అంతవరకూ కాచుక్కూచోవాలన్నమాట" అంది సీత.

రంగారావుకి ఎదురుగుండా అతని చెల్లెలు రాణీ కూచునుంది. ఈ పిల్ల ఈ యేడే బియ్యేస్సీలో చేరింది. ఈ పిల్లకి వాళ్ళన్నయ్యకి వంతపాడే జబ్బుంది కొస్త.

"వదినా! రాజా చూశావా! చివరికీ రోజైనా నన్ను తీసుకెళ్ళలేదు టోర్నమెంటుకి. నాలుగు రోజుల్నుంచీ లాస్టుదే తీసుకెళ్తానని తప్పించుకున్నాడు. ఇవాళేమో, 'అక్కడంతా రష్షుగా ఉంటుంది! నేనేమో ఫీల్డులో ఉంటాను. నీకష్టం పడుతే,' అని వెళ్ళిపోయాడు ఇంతకీ తన ప్రతాపమంతా తన మాటల్లో [illegible]వే గానీ చూపించలేకపోయాడు." అంది.

సీత ఉడుక్కున్నట్లు కనిపించకుండా



"ఆ యొక్కువాట్టెందుకడిగావూ తీసికెళ్ళమని! మీ అన్నయ్య అడిగితే భుజాలెగురేస్తూ తీసికెళ్ళేవాడే!" అంది.

ఇక్కడంత అర్థం చేసుకున్న రాణి కిక్కురుమన్లేదు. రేడియో పెంచటానికి వెళ్ళినప్పుడు ఏదో మాగజైన్‌లో చించిన కాగితం ఒకటి పట్టుకొచ్చి, దానిమీదున్న బొమ్మనిదీక్షగా చూస్తున్నాడు బాబు

రంగారావది గమనించి, "ఏవిటా! అంతగా చూస్తున్నావ్? అన్నం తినకుండా" అన్నాడు.

"నానా! ఇదేం బొమ్మా? ఇందులో కుక్క బొమ్మ లేదు - పిల్లి లేదు - మరి పాపాయి బొమ్మకాదు. ఇదేమిటి నానా?" అన్నాడు.

"ఏదీ, ఇలాతే!" అని అప్పించుకు చూశాడు రంగారావు. వ్యంగ్యంగా నవ్వుతూ "దీన్ని మోడర్న్ ఆర్ట్ అంటార్రా. నువ్వు కూడా గియ్యొచ్చు కావలిస్తే ఇట్లాంటి బొమ్మలు. మాడర్న్ ఆర్టంటే పిచ్చి గీతలన్నమాట. పిచ్చిగా నాలుగు గీతలు గీసి, దాంట్లో ఓ బొమ్మ ఉందనుకోటం!"

"భలే భలే అయితే నేనూ వేస్తా నానా!" అన్నాడు బాబు కిల్లింతచేసుకుని.

ఇంతకీ రంగారావు ఆ బొమ్మ గురించి, దాని కారణంగా మాడర్న్ ఆర్ట్ గురించి అంత ఫ్లాట్‌గా డిస్మిస్ చెయ్యడం సీతకి నచ్చలేదు. దీనికి కారణం లేకపోలేదు. ఆమెకి చిన్నప్పట్నుంచీ ఏవైనా బొమ్మలు అప్పుడప్పుడు వేస్తోండటం అలవాటు. పెన్సిల్ స్కెచ్‌లాంటివి, ఏదైనా ఫోటోని చూసి బాగా వెయ్యగలదు. తను గొప్పగా వెయ్యలేకపోయినా ఆర్ట్ అన్నా ఆర్టిస్టులన్నా కాస్త అభిమానం. యుద్ధానికి సన్నద్ధం అవుతూ అంది



బహుముఖ ప్రజ్ఞావంతురాలు, తెలుగు చిత్ర సీమలో తనకో గణనీయమైన స్థానాన్ని సుస్థిరం చేసుకొన్న పద్మశ్రీ భానుమతి_ తన అద్భుత నటనా కౌశల్యంతో 'అరంగేట్రం' చిత్రం ద్వారా ఆ చిత్రాన్ని చూసిన ప్రతి

అయినా ఆర్ట్ అనగానే మీరంత తీసి పారేసి మాట్లాడటం ఎందుకో నాకర్థం కాదు."

"పాపం క్షమించుగాక! అయామ్ టాకింగ్ ఎబౌట్ మోడర్న్ ఆర్ట్ ఓన్లీ మేడమ్"

"ఏదైనా అవనీండి. మోడర్న్ ఆర్టు ఆర్టేగదా? మీకర్థం కానంత మాత్రాన తీసిపారేయటం ఎందుకు?

"అదికాదు సీతా! నేనే కాదు. చాలా మంది అంటున్న మాటే ఇది. అందరూ అంటున్నదే నేనూ అంటున్నాను! అసలు పన్నుదిగితే నలుగురికీ అర్థంకాకుండా పోయాక ఏ ఆర్టయినా ఎందుకూ? నెత్తి మీదేసి కొట్టుకోటానికా?"

'అదే పొరపాటు. ఎవ్వరికీ అర్థం కాలేదనుకోటమే ఫూలిష్‌నెస్. ఎవరో కొందరు అర్థం అయినవాళ్లుంటారు తప్పకుండా. తమాషా అనుకుంటున్నారేమో! పెద్ద పేరు తెచ్చుకున్న పికాసో లాంటి ఆర్టిస్టులంతా పిచ్చివాళ్ళనా మీ అభిప్రాయం? ఎవరూ ఎంజాయ్ చెయ్యకపోయినా, తను వేస్తుందేమిటో వేసే వాడికి తెలుసు, ఆ ఆనందం ఆ వ్యక్తి యెలాగూ అనుభవిస్తాడు. అర్థంకాని వాళ్ళెవరో, పత్రికల్లో కార్టూన్లేసి వెక్కిరిస్తే, దాంతో ఇంప్రెస్ అయిపోయి మీలాంటి వాళ్ళంతా క్రిటిసైజ్ చెయ్యటం ఏమైనా బావుందా?" పెద్ద ఉపన్యాసం ఇచ్చిందావిడలా ఊపిరి పీల్చుకుంది సీత.

అసలింతకీ ఆర్టుమీదగానీ, మోడర్న్ ఆర్టుమీదగానీ, రంగారావుకి పెర్సనల్

[illegible]
కూడా 'విచిత్ర వివాహం'' అనే [illegible]

మాకేం అంతా ఏమీ లేదు. తమాషాగా లేతో అన్నీ నియ్యావి తే కాస్త తెలిగ్గా మాట్లాడేను. అసలు విషయాన్ని కాస్త తేలికగా తీసుకుంటేనో, లేకుంటే ఏదో అనిపించినా అంతే నవ్వేసి ఉంటేనో అంత కంటే ప్రాధాన్యం దేనికీ ఇవ్వను. అల్లాగే అందరూ నాలాగే, కాకపోతే కనీసం అయినట్టు ఏ విషయాన్నయినా స్వతంత్రాభిప్రాయం అంటూ లేకుండా ఎవరో ఏదో చెబితే వింటూ ఏదో తెలిసినట్టు మాట్లాడే వారికి కాస్త కోపం వచ్చింది.

"ఒకటేంటి, నా మొహంలేదా" అతగా డెవరుతున్నా [illegible] ఏదో ఒకరకం బొమ్మలా చేయగల్గ [illegible] పోయారు. అసలు మోహన్ [illegible] తెలా...

హా! తెలిస్తే చెప్పకూడదంట!" అన్నాడు కోపంగా.

"నాకు బాగా తెలుసునని నేనన్నానా అసలేదు. కానీ తెలీని వాటిని గురించి నేనెప్పుడూ క్రిటిసైజ్ చెయ్యను. ఏదైనా సమస్యంటేముందు ఆ విషయం గురించి మనకెంతమాత్రం తెలుసో చూసుకోవాలి."

"అప్పట్లే ఈ లోకంలో తమరికున్నంత జ్ఞానం, వివక్షణా ఎవరికుంటాయ్! మా లాంటి వాళ్ళు సామాన్యులు. మీలా మహామహులము కాం. అందుకే మేం సామాన్యంగానే మాట్లాడుతాము. మాట స్వాంతీవియస్ లియాషన్......అయితే నాకే మెప్పుడు [illegible] గనుక ప్రతి విషయంలో నూ నేను చెప్పిందల్లా అపోజ్ చెయ్యటమే నీ పంతు అంతే గదా! ఇంతకీ నీతో మాట్లాడటానికి నాకు బుద్ధి లేదసలు. అంతే!" అని గబగబా చెయ్యి కడుక్కుని వెళ్ళిపోయాడు రంగారావు.

ఈ ఇంట్లో ఇలా టీ కప్పులో తుఫాన్ల లాంటి పోట్లాటలు చాలా మామూలు విషయాలు. అంతమాత్రాన ఆ భార్యాభర్త లిద్దరి మధ్యను ప్రేమ లేదు అనుకో వడానికి లేదు— అనుకోకుండా తొందరపాటు రంగారావు సీతని లవ్ మ్యారేజీ చేసుకున్నాడు. తనంత తెలిసి, తనంత చదువుకున్న అమ్మాయితోనే జత కలిపాడు. ఆమెకి తనతోపాటు సర్వాధికారాలూ ఇచ్చేశాడు. తనకంటే దైవం లాగ్ [illegible]

పూజించాలి—అనే ప్రిన్సిపుల్స్ తనకి నచ్చవనీ—ఇద్దరం స్నేహితుల్లా ఉందాం అనీ మొదటి రాత్రే చెప్పేశాడు సీతకి. అలాగని సీత కూడా రంగారావు నెత్తినేమీ ఎక్కి కూచోలేదు. అతనికి జీతం లేని పెర్సనల్ అసిస్టెంటుగా మారిపోయింది. (వాళ్ళిద్దరిమధ్యా ప్రేమా, అండర్ స్టాండింగూ ఉన్నాయో లేదో తెలుసుకోవటానికి ఇంతకంటే ఎక్కువగా చెప్పక్కర లేదనుకుంటాను)

మరవుతే వాళ్ళ గొడవల్లా ఎక్కడొస్తుందంటే— ఒక విషయాన్ని గురించి ఆర్గ్యుమెంట్ మొదలుపెట్టినప్పుడు. ఇద్దరిలో ఏ ఒక్కరూ ఎమోషన్ లేకుండా, లాజిగ్గా ఆర్గ్యూ చెయ్యలేరు. ఏదో అన్యాయం జరిగిపోతున్నట్లుగా రూడ్‌గా మాట్లాడటం మొదలుపెడతారు. దాంతో వస్తుంది చిక్కు. దాని రిజల్టు కోల్డ్‌వార్ కాక మానదు.

ఇంతకీ ఇప్పటి పోట్లాటలో ఉన్న ప్రత్యేకత ఏమిటంటే, గొడవంతా డైనింగు టేబిలు దగ్గర జరగటమే. మామూలుగా అయితే, వాళ్ళు పోట్లాడి కోల్డువార్ సాగిస్తే, ఇంట్లో వాళ్ళకి అసలు గొడవేమిటో అర్థమయ్యేది కాదు.

ఈసారి డైనింగు టేబిలు దగ్గరున్న ముగ్గురూ విన్నారు వాళ్ళ గొడవ. (అంటే వాళ్ళు ముగ్గురికీ అర్థమయిందని కాదు!) "అమ్మేమిటి ఇంతగా గుడ్లెర్రజేసి మాట్లాడ్తోంది" అనుకుందేమో, సీత చంకలో ఉండి తైతక్కలాడుతున్న చంటిది, భయంతో బిగుసుకుపోయి, అరున్నొక్క రాగం ఆలపించటానికి రెడీ అయింది.

బాబుగాడికి అసలు విషయం ఏమిటో తెలీకపోయినా, అమ్మా నాన్నా పోట్లాడుకుంటున్నారని అర్థమయింది. చక్కగా డ్రామా చూస్తోన్నట్టుగా చూసి, వాళ్ళ నాన్నలా వెళ్ళిపోగానే, అమ్మకి తెలీకుండా మెల్లిగా, వొంగి, "అత్తా, అమ్మా నాన్నా కొట్లాడుకున్నారుకదూ?" అన్నాడు రాణీ చెవిలో.

అసలే మొగుడి కోపంతో, ఆర్గ్యుమెంట్లో విసుగ్గా ఉంది సీత. అలాంటప్పుడు ఎవరైనా గట్టిగా గాదేస్తే హాయిగా ఉంటుందామెకి. బాబిగాడిలా అత్త చెవిలో గొణగడం చూసి, ఇదే సమయమన్నట్లు "వెధవా! అన్నం తినకుండా ఏమిటా వెధవ్వేషాలు. గంట నేపట్నుంచీ ప్లేట్లో అన్నమేమైనా తరిగిందా అసలు!" అని వీపుమీదొక్కటి అంటించింది. కానీ ఆ దెబ్బకి సీత చంకలో నున్న పాప బెదురుతుని, గట్టిగా ఏడవటం మొదలుపెట్టింది.

దాంతో సీత కోపం క్లైమాక్స్ చేరుకుంది. "ధరిద్రపు మొహమా! నీకేం రోగమే! ముయ్యి నోరు. [illegible] అరుస్తోంది" అంటూ చంపమీదొకటి అంటించింది. దాంతో చంటిది వాల్యూమ్ పెంచిందేగానీ, తగ్గే సూచనలేవీ కన్పించలేదు. ఏడ్చేటప్పుడు తంతే అదింకా గట్టిగా ఏడుస్తుందేగానీ ఆపదని సీతకు తెలుసు. కానీ

ఆదాయం పన్ను చెల్లింపు దారులారా!

(ఆదాయం పన్ను శాఖ) ఒక

శాశ్వత ఖాతా నంబరు

పన్ను చెల్లించే ప్రతి
ఒకరికి కేటాయించింది.
చలానీలు, రిటర్నులు ఇతర
ప్రత్యుత్తరాలను తగిన విధంగా
రికార్డుచేసి, ఫైలు చేసేందుకు
దీనివల్ల వీలవుతుంది.
ఒకవేళ పొరపాటున
రెండు శాశ్వత ఖాతా నంబర్లు
మీకు కేటాయించి ఉన్నా లేదా బొత్తిగా కేటాయించక పోయినా
మీ రెండు నంబర్లలో ఒకదానిని రద్దు చేయాలని లేదా మీకు నంబరు
కేటాయించాలని మీ ఆదాయం పన్ను అధికారిని/ఆదాయం పన్ను
కమిషనర్‌ను కోరండి.

మీ రిటర్నులు, చలానీలు, మొ॥ వాటిమీద మీ [illegible]
శాశ్వత ఖాతా నంబరు ఉండాలని గుర్తుంచుకోండి.
దీని వల్ల ఆదాయం పన్ను శాఖ
మీకు ఇతోధికంగా సేవ
చేయగలుగుతుంది.

జారీచేసినవారు:
ది డైరెక్టరేట్ ఆఫ్
ఇన్స్పెక్షన్
(రిసెర్చి, స్టాటిస్టిక్స్ అండ్
పబ్లికేషన్),
న్యూ ఢిల్లీ.

అలా అని ఏమీ అనకుండా ఉండాలంటే తన కోపం తీరటం ఎల్లాగు!

పడగ్గదిలో మంచంమీద పడుకుని సిగరెట్ కాల్చుకుంటూ, ఆలోచిస్తూన్న రంగారావు ఆలోచనలకి చంటి దాని ఏడుపు అంతరాయం కలిగించింది. "ఆ రాక్షసి ముండనెవరలా ఏడిపించారు? అరలా కొట్టుకుంటుంటే ఇంట్లోవాళ్ళంతా బొమ్మలాట చూస్తున్నారా?" అని గట్టిగా అరచి "ఛీ ఛీ! వెధవ సంత!" అని గొణుక్కున్నాడు.

ఇంతదాకా అన్నా వదినల పోట్లాటని కనుల పండుగగా కాంచి, కోడలి రాగాలన్నీ వీనుల విందుగా విని, ఆనందిస్తున్న రాణి అన్నయ్య కేక విని వ్యవహారం దూరం వెళుతోందని గబుక్కున చెయ్యి కడిగేసుకుని, వదిన చంకలోని చంటిదాన్ని లాక్కుని అవతలి గదిలోకి తీసికెళ్ళింది.

"ఇక్కడే ఉంటే ఇంకా బాదెయ్యగలదురా బాబూ ఈ మహాతల్లి" అనుకున్నాదేమో, బాబిగాడు కూడా మెల్లిగా జారుకుని వెళ్ళి అత్త పక్కన చేరాడు.

ఈ కథలో లాస్టు మెంబరైన రాజా అనే కుర్రాడు బియ్యే ఫైనలియర్ చదువుతున్నాడు. బాస్కెట్ బాల్ బాగా ఆడతాడు. "తానెల్లా ఆడతాడో బావకి సరిగ్గా తెలీదు. అయినా ఎలాగైనా మెప్పు పొందాలి" అనే ఓ ఎయిము ఉందా అబ్బాయికి. అదృష్ట కొద్దీ ఫైనల్స్ రోజుకి వాళ్ళ టీము లీడరు పుల్లయ్యతో వరిసగెత్తుతూ కిందపడి కాలు విరగ్గొట్టుకున్నాడు. ఆ దెబ్బతో ఫైనల్ గేములో రాజా లీడర్‌గా టీము నడిపించాడు. రాజా లీడర్ షిప్‌వల్లో, మిగతా వాళ్ళు బాగా ఆడటంవల్లో, [illegible] టీమే గెల్చింది.

"ఈ దెబ్బతో బావకి తనెంత బాగా ఆడుతాడో తెలుస్తుంది" అనుకుంటూ సైకిలు అనబడే తన పుష్పక విమానంలో ఇల్లు చేరుకున్న ఆ చిన్నవాడు. గాలి దుమారంలా హాల్లోకి వచ్చి పడ్డాడు— పైగా సరిగ్గా జరిగిన అరగంట తరవాత.

హాల్లో ఇంగ్లీషు న్యూస్ వింటూ కూచుని ఉన్నాడు బావ—అది ఎక్స్‌పెక్ట్ చేసే ఇంట్లోకొచ్చిన రాజాకి మరెక్కడ లేని ఉత్సాహం వచ్చింది. లేకపోతే పైగా ఉన్న కుర్చీలో రాణి కూచుని ఉంది. పక్కలో చంటిది నిద్రపోతూంది. పక్కనే ఉన్న సోఫాలో పడుకుని సీరియస్‌గా ఒకటో తరగతి పుస్తకం చదువుతున్నాడు బాబిగాడు!

ఎవరు ఎంతా వాన కాకపోయినా, ఆయనగారి చెల్లెలుందిగా, ఈ పిల్లకి తెలియాలి మన తడాఖా— అనుకుని "హాయ్! రాణీ. మా గానా మన ప్రతాపం! ఏమను కుంటున్నావో నేనంటే. మా టీము గెలిచిందోయ్! నీకు తెలుసా? శ్రీశ్రీ రాజా గారు మా రెడ్డిగాడి కాలిరిగిందిలే. ఫైనల్స్‌లో నేనే రాజాధిరాజా వ్యూహాన్ని ముస్తైదుగా నడిపించేశాలే! అసలు నువ్వు నాపసింకి రోజూ గేము చూట్టానికి

ఏం విజయం! ఏం విజయం! స్టేడియం పట్టలేదనుకో. గేము అవగానే మా స్నేహితులంతా కలసి, ఆకాశమంత ఎత్తుకి ఎత్తేశార్లే....”

ఇంత దాకా వచ్చాక, ఆ అబ్బాయికి డౌటు వచ్చింది—అసలు ఈ పిల్ల చెప్పేంది వింటోందా లేదా? అని. ఎందుకంటే ఆ అమ్మాయి ఎప్పుడూ తన్ని అంతసేపు వాగనివ్వదు. మధ్యలో ఏదో ఒకటి మాట్లాడి ఖండించి నోరు మూస్తుంది. అందుకే ఆశ్చర్యంగా రాణీ ముఖంలోకి చూశాడు ఏమి కనిపిస్తుందానీ!

“అయిందా నీ ఉపన్యాసం?” అంది.

“ఏం?” అన్నాడు రాజా తెల్లముఖం వేసుకుని.

“ఏంలేదుగానీ నువ్వింత గట్టిగా అరిస్తే ఈ మహాతల్లి లేచి గొంతుపట్టుకుంటుంది. ఇప్పుడే పడుకుంది”

“ఈ పాటికి వాళ్ళ నాన్న బొజ్జెక్కి కబుర్లు చెప్పాల్సింది అప్పుడే నిద్రపోతుందేమిటీ ఇదీ?” అంటూ, కాస్తంత ఎర్రగా ఉన్న దాని బుగ్గ చూసి, “దాని బుగ్గలా రోజ్ పౌడర్ రాసుకున్నట్లుందేం?” అన్నాడు.


“వాళ్ళమ్మ చంప పగలగొట్టింది!”—నిర్వికారంగా వచ్చింది జవాబు.

“ఎందుకూ?” అంటూ సోఫామీదున్న బాబిగాణ్ని చూసి. వాడేమిటి ఎమ్మే పరీక్షకెళ్ళేవాడిలా చదివేస్తున్నాడు?”

“వాడికి నీకంటే కాస్త బుర్ర ఎక్కువుంది. వాళ్ళమ్మా నాన్న సీరియస్‌గా ఉన్నారని గ్రహించుకొని కిక్కురు మనకుండా చదువుతున్నాడు.’

“ఇదిగో అమ్మాయ్! అనవసరంగా నోరు పారేసుకోకు .... సర్లేగానీ ఇంతకీ విషయమేమిటి వాటీజ్ ది మేటర్? మళ్ళీ ఏదైనా గొడవా? కోల్డ్‌వార్ చేస్తున్నారేమిటి? వీళ్ళమ్మా నాన్న!”

‘కోల్డ్‌వారో హాట్ వారోగానీ—మధ్యంగా నువ్విక్కడే లెక్చరిస్తూ కూర్చున్నావంటే మీ అక్కయ్య నీ చెవులు పిండటం ఖాయం. నీకోపనేమీ కామనక్కా చుందా ఏమి........”



అనాదిగా స్త్రీ వల్ల కలహాలు సంభవించడమేగాక, పెద్ద పెద్ద యుద్ధాలకు దారితీసిన సంఘటనలూ ఉన్నాయి, తన కారణంగానే అయివుండొచ్చు కొడవు సింగాల్లా

ఇంతలో వినిపించనే వినిపించింది సీతమ్మ కేక." ఒరే రాజా! ఇంత రాత్రి ఇంటికొచ్చింది చాలక ఇంకా కబుర్లేసుక్కూర్చున్నావా? అన్నం కావాలనుకుంటే తొరగావచ్చి కాళ్ళు కడుక్కో. లేదంటే పస్తుండు. నాకు నిద్దరొస్తూంది ' అంది గట్టిగా.

కిక్కురు మనకుండా లోపలికెళ్లాడు. రాజా.

భోంచేసి వెళ్ళి పడుకున్నప్పట్నుంచీ ఆలోచిస్తున్నాడు రంగారావు. రాజా ఆలస్యంగా ఇంటికి రావటం—జాగా ఆలోచించుకోవటానికి అవకాశాన్నిచ్చింది అతనికి

"హూ సీతకి నేనే అలుసిచ్చాను. నెత్తి నెక్కి కూచుంది. భార్యతో అర్గ్యుమెంట్ చేయటంవంత పూలిష్‌నెస్ ఉండదువేరే. ఏదో తమాషాకి అన్నదాన్ని పట్టుకుని ఎవరో ఆ దరిద్రపు-వెధవలు-మోడర్న్ ఆర్టిస్టులవైపు తానేదో వకాల్తా పుచ్చుకున్నట్టు మాట్లాడి తన్నో వెధవంటుందా!' అనుకుని విసుగ్గా సిగిరెట్టుమీద సిగిరెట్టు కాలుస్తున్నాడు,

మూడు సిగిరెట్లు అయిపోయేసరికి రంగారావు మనస్సు స్థిమితపడింది. బుర్ర కాస్త ప్రశాంతంగా ఆలోచించటం మొదలు పెట్టింది. మరుక్షణమే పశ్చాత్తాపంలాంటి భావం కలిగింది "నేనేంటి అలా మాట్లాడేను! ఎవడో బొత్తిగా సంస్కారం లేని వెధవలా ఆర్టుని గూర్చి అసహ్యంగా మాట్లాడ్డమేమిటి! నా ర్థంకానప్పుడు, సీతక్కాస్త ప్రవేశముందని తెలిసీ, ఆమెవలా

> ఒకరినొకరు ద్వేషించుకుంటున్న కృష్ణ, కృష్ణంరాజుల మధ్య కలహాన్ని జమునను చూపించే ఈ చిత్రం కృష్ణ కిశోర్ ప్రొడక్షన్స్ వారి "మమత" లోనిది. నిర్మాత శేఖర్ బాబే స్వయంగా వ్రాసిన రసవత్తరమైన కథకు రంజితమైన చిత్రరూపకల్పన జరిగిన ఈ చిత్రం సెప్టెంబరు ఆఖరున విడుదలవుతుంది.

విమర్శించటం ఏంబాగుంది? అని నా పాలిం సీత విస్మితం పేరయింది. 'మనకి తెలీని విషయాల్ని గూర్చి పాపం అసహ్యంగా మాట్లాడకూడదు' అని, అది విజయ్ అని ఆ కి తెలీదూ. ఆ మాటల తన ఉద్దేశాలు ఎక్స్ప్రెస్ చేసే అవకాశం సీతకివ్వకపోతే నా దెంతా మూర్ఖత్వం పెద్ద ప్రేమించి పెళ్లి చేసుకుంటే, ఇద్దరి సమానంగా లీడ్ చేస్తే ... అనుకున్నాడు. అనవసరంగా ఏ ... సీత కొట్టి వేగుతో దినాన్ని ... ఏ రంగారావు ఆలోచనను సీత ఆలోచించి రాగానే దగ్గిరికి తీసుకుని, "సారీ సీతా, నిన్ను ... అని అడగదా మనుకున్నాడు.

ఇటువైపు డైనింగు టేబులు ముందు కొన్ని

కూచుని ఉన్న సీత కూడా ఆలోచనా తరంగాల్లో కొట్టుకుపోతూంది.

"అసలెందుకిన్ని మాటలన్నా నే. తనెంత పూలిష్‌గా మాట్లాడినా తాను తిక్కగా పెళ్లాడకుండా నామిని. అలాంటప్పుడు ఏమీ తెలియని ఓ పల్లెటూరి మొద్దుని కట్టుకుని ఉండాలిసింది; కిక్కురు మనకుండా పడుండేది. నేనెప్పుడూ తనకే ఏకీభవించలేదు. హుం! ఎన్నిసార్లు ఎన్ని విషయాల్లో నేనాయనతో ఏకీభవించలేదూ! ఇంతకీ ఇప్పుడు తెలుస్తోంది, పెళ్లాడిందీ మొగుడు వాగే వాగుడంతా పేషంటుగా వినాల్సింది గానీ, అపోజ్ చేస్తే ప్రయోజనం లేదూ, పైగా అలా చెయ్యటం కూడా నేరం అని........."

ఆలోచిస్తూ ఉండగానే, అలా వంటరిగా కూచుని ఉండటలో లోన్లీగా ఫీలయింది సీత. "ఛ, నేనిట్లా దానికేను పిల్లల్ని పాపం బెదురుకుని ఈ ఛాయలకి రాకుండా వెళ్లిపోయారు. ... రాత్రి అనే అందిమా ... న్నేను." అనుకుని జాలిగా మెల్లిగా వెళ్లి హాల్లోకి తొంగి చూసింది. ఒంటరిగా ... నిద్రపోతూంది బావిగా దేమో సోఫామీద సీరియస్‌గా ఏదో చదువుతూ కన్పించాడు. "వాడు ఎలాగే నిద్రపోతాళ్ళే, ఎలాగూ వాళ్ళత్త దగ్గిరగా పడుకునేది" అనుకుని లోపలికెళ్లి కూచుంది సీత.

... అలా ఒంటరిగా కూచునేసరికి ఆలోచనల్లో చుట్టుముట్టాయి మెని.

"నేను తప్పుగా మాట్లాడేనా?" అని ఆలోచించుకుంది.

"ఆయనకు తెలీదూ అర్థం గురించిగానీ మరేవిషయాన్ని గురించైనా అలా అసభ్యంగా మాట్లాడకూడదని. ఊరికే తమాషాకి అన్నారేమో! నేను సీరియస్‌గా తీసుకుని కప్పేసు దాల్చింది. ఛ నాకసలు సెన్సాఫ్ హ్యూమర్ లేదు. అనవసరంగా గొడవచేసి కోపం తెప్పించాను. నేను చేసే గొడవం దసారు కాని బొత్తిగా 'నువ్వో పెద్దప్పి. నీకేం తెలీదు. నోరు మూసుకో వోయ్' అంటే ఏమొగాడికైతే కోపం రాదు! ఛీ నేనెంత బుద్ధిలేనిదాన్ని! ఆయన్నెళ్లి అడిగేస్తాను. క్షమించండీ ప్లీజ్! ఇంకెప్పుడూ అలా మాట్లాడనని ఆయనకు మాటిస్తాను. అలా అడిగితే తప్పకుండా ప్రసన్నంగా ఆయన దగ్గరకి తీసుకుంటారు" అనుకుంది.

ఆ సమయంలోనే సీతకి రాజా..ణీ మాటలు ఒప్పందం జరిగింది. అందుకే తను ఇన్నాళ్లు ... భోజనం పెట్టేసి చటి దాన్ని ... వేసుకుని, రంగారావున్న దిక్కెళ్ళింది.

సీత వెళ్లేసరికి రంగారావు ఏదో ఆలోచిస్తున్నట్టుగా ఉన్నాడు. కళ్లు మూసుకుని పడుకుని ఉన్నాడు. సీత రావడం అలికిడి పట్టి గుర్తించినా, వచ్చి పడుకున్నాక, చెయ్యేస్తుంది చెయ్యేస్తుందని చూస్తున్నాడు.

[illegible] కళ్లు మూసుకుని ఉన్న రంగారావుని చూడగానే సీత మూడ్ మారిపోయింది. "ఇంత గొడవ జరిగినా ఎంత హాయిగా నిద్రపోతున్నారీయన! నాకేనా బాధంతా హుం!" అనుకుని విసురుగా రంగారావు మంచాన్ని ఆనివున్న తన మంచాన్ని గజం దూరానికి లాక్కుని పిల్లని పక్కనేసుకుని పడుకుంది.

ఇంతకూ క్షమించమని అడగాలనుకున్న రంగారావుకూడా సీతలా మంచాన్ని లాక్కునేసరికి మూడంతా మారిపోయింది "హుం! ఎంత నిర్లక్ష్యం!......... అయితే నాకేం?...." అనుకుని నిద్రపోదామని ప్రయత్నించాడు. ఎంతసేపు దొర్లినా ప్రయోజనం లేకపోయింది. "తనకు తెలీదూ తనమీద చెయ్యేసి పడుకోకపోతే నాకు నిద్రరాదని. కావాలనే ఇలా చేస్తోంది." అనుకున్నాడు.

అదే క్షణంలో నిద్రరాక అవస్థ పడుతోన్న సీతకూడా "ఆయనకు తెలీదూ, తను పక్కన ఉంటేగానీ నిద్రరాదని! హుం! కావాలనే ఇలా చేస్తున్నారు" అనుకుంది.

ఏ అర్ధరాత్రో నిద్రపోయారు వాళ్ళిద్దరూ. తెల్లవారి పాప ఏడుపుతో ఏ ఏడు గంటలకోగానీ మెలకువ రాలేదు. లేచేసరికి రాత్రి కోపమంతాపోయి ప్రశాంతంగా ఉంది సీత మనస్సు. అటు చూసింది. రంగారావుగారు మేలుకుని ఇంటి కప్పు వైపు చూస్తున్నారు. వెళ్ళి కాఫీ తీసుకొచ్చి

తన వెర్రితనానికి తనే నవ్వుకుంటూ మనసుని సాపనెత్తుకుని లోపలికెళ్ళింది. ఇంతకీ అప్పటికి రంగారావు లేచి అర్ధగంటయింది. సీతలేవగానే మాట్లాడిద్దామని చూస్తున్నాడు. కానీ ఆమె లేచిన వెంటనే, ఏమీ పట్టనట్లుగా, అలా వెళ్ళిపోయేసరికి నిరుత్సాహపడి, 'హు ఇవాళంతా ఇంతే కాబోలు. ఇలాగే ఏడిపిస్తుందేమో? అయినా నాకీ పనిష్మెంటు కావాల్సిందే." అనుకుని చలేస్తుంటే, దుప్పటి ముఖం మీదికి లాక్కుని పడుకున్నాడు.

కాఫీ తీసుకొచ్చిన సీత తను వస్తుందని తెలిసీ కావాలనే అతనలా చేస్తున్నాడనుకుని బాధ పడింది. "ఎప్పుడూ రానంత కోపమే నాకొచ్చింది. అయినా నాకీ శిక్ష కావల్సిందే. నేనే చేసిందానికి" అనుకుని కాఫీ నలా మంచం తల దగ్గిర ఉన్న షెల్ఫుమీద పెట్టేసి వెళ్ళిపోయింది.

ఇంక ఎంతసేపు పడుకున్నా నిద్దరేమీ రాదు లెమ్మని ముసుగు తీయకుండానే, "రాణీ, మీ వదిన్నడిగి కాఫీ పట్రావే!" అంటూ పిలిచాడు గట్టిగా. మామూలుగా "సీతా, కాఫీ" అని పిలిచేవాడల్లా 'రాణీ!' అని పిల్చేసరికి హాల్లో కూచుని చదువుకుంటున్న రాజా రాణీలు మొహమొహాలు చూసుకున్నారు. రాణీ లేచేలోగానే, లోపల్నించి సీత "రాణీ అక్కడే షెల్ఫు మీద పెట్టానని చెప్పమ్మా మీ అన్నయ్యకి" అని కేకేసింది.

లేచిపోతున్నది అలాగే కూచుంది రాణి కోల్డ్ వార్ ఇంకా సాగుతోనే ఉంది చూసి అన్నా సాశ్చర్యంగా చూసింది రాజావైపు.

"ఎంత గొడవ జరిగినా, పొద్దుటికి రాజీ పడుతూ ఉంటారనుకుంటే—ఇదేమిటబ్బా చాలా పెద్ద పోట్లాటే ఉన్నట్లుందే!' అని లోపల్లోపలే అనుకుని—రాణీ అడిగాడు రాజా, "ఏమిటి ఇంకా రాజీ పడినట్లులేదు అసలు గొడవేమిటి? అనడిగితే, చెప్పకుండా నోరు మూయిస్తుంది రాత్రి" అన్నాడు మెల్లిగా.

"మామూలుగా, ఏంలేదేమీ కాదురే" అంటూ ఒక్క మాట కూడా పొల్లు పోకుండా గొడవనంతా చెప్పి, చివరగా "అయినా వదినకి బొత్తిగా సెన్సాఫ్ హ్యూమర్ లేదు. అన్నయ్యేదో తమాషాకి అన్నాడేమో—అనవసరంగా గొడవచేసి కోపం తెప్పించింది" అని తన కామెంటు పడేసింది.

"సరే లెమ్మ మీ అన్నయ్యదేం తప్పులేనట్లు మాట్లాడుతావు నువ్వు. అక్కయ్యకి కాంటెస్టులో ప్రవేశముందని తెలిసీ అలా తీసేసి మాట్లాడటం ఎందుకు? ఆ కాంపిటీషన్లో నువ్వే ఉన్నా నిన్ను ఎగతాళి చెయ్యాలనే అలా అంటున్నాడని మా అక్కయ్యలాగే చేసుండేదానివి కాదూ?"

"........................"

"........................"

"సరేలేగానీ...........కాదనే పోటీషన్లో నేనుంటే ఇప్పుడే చేసేదాన్నో చెప్పనా?"

"........................" యాంగ్జయిటీతో

చూశాడు రాజా. అదే క్షణంలో మంచం మీదినించి లేచి డైనింగు హాల్లోకొచ్చి కాక తాళీయంగా ముందు గదిలో జరుగుతున్న సంభాషణ వింటున్న రంగారావూ, ఏదో పని మీద వంటింట్లోంచి బయటకొచ్చిన సీత కూడా యాంగ్జయిటీతో చూస్తున్నారు ఏం చెబుతుందో చూద్దామని.

"చూడండీ భర్తగారూ, మీరన్నదాన్ని ఖండించానని మీకంత కోపమొచ్చిందే. శాస్త్రాలూ స్త్రీ ప్రవేశమున్న ఆర్ట్ని తేలిక పరిస్తే నాకోపం రావటమూ సహజమే కదా? బాగానే ఉంది. అయినా ప్రతి విషయంలోనూ మొగుడూ పెళ్ళాలే నేర్పి ఏకీభవించి తీరాలనే రూలెక్కడుంది? భార్యాభర్తలంటూ, ఇద్దరు సెపరేట్ ఇండివిడ్యువల్స్ అయినప్పుడు, రెండు రకాల భావాలుండటం అసహజం కాదు. అలాంటప్పుడు అనవసరంగా ఆర్గ్యూ చేసుకుని ఏకీభవించలేకపోయామని ఒకరిమీదొకరు మాటలు పారేసుకోవటం ఎందుకు? తర్వాత మళ్ళీ రాజీ కుదరక దూరంగా ఉంటూ అవస్థపడటం ఎందుకు– అందుకని ఇప్పట్నించీ నేనేదైనా ఆర్గ్యూ చేస్తే, భరించటం మీరు నేర్చుకోండి. మీరు ఆర్గ్యూ చేసినా కోపం తెచ్చుకోకుండా నవ్వుతూ మాట్లాడటం నేను నేర్చుకుంటా. సరేనా? అనేదాన్ని"

"కరెక్ట్. భలే చెప్పావు. భార్యాభర్తలన్నాక ఏకీభవించి సర్దుకుపోవాల్సిన విషయాలెన్నో ఉంచుకుని. మోడర్న్ ఆర్ట్ గురించీ, పట్టి గడ్డ గురించీ వాదులాడుకుని అనవసరంగా బాధపడటం ఎంత ఫూలిష్‌నెస్?"

సంభాషణంతా విన్న శ్రోతలిద్దరూ, తప్పు చేసిన వాళ్ళకి మల్లే తలలు వంచుకుని ఉండిపోయారు కాస్సేపు–వాళ్ళిద్దరికీ తట్టిన పట్టుకు, ఏడేళ్ళయి కాపురం చేస్తున్న మాకు తోచలేదే అని.

ఆ వేళ ఆదివారం. మధ్యాహ్నం రాజా, రాణీ ఏదో హిందీ సినిమా మాట్నీకి వెళ్ళినప్పుడు, బాబిగాడూ, పాపా నిద్రపోయినప్పుడు, రంగారావూ, సీతా రాజీ పడ్డామనే విషయం నేరుగా చెప్పనవసరం లేదు.

కాస్సేపిద్దరూ క్షమాపణలతో గడిపారు "నీకోపం పోయిందా" అని రంగారావడిగితే, "మీకో?" అని సీతడిగింది.

అయినా ఏమో అనుకున్నాగానీ మీ చెల్లి భలే తెలివైందండీ! ఎంత బాగా చెప్పింది మనిద్దరి పొరపాటును గురించి."

"చెప్పింది కరెక్టే అనుకో, కానీ మాటలు చెప్పటం సులభమే లెద్దూ. ఇంత ఈజీగా మన గొడవని గురించి చర్చించుకున్నారు కదూ కుర్ర సన్నాసులు రేపొద్దున వీళ్ళిద్దరికే పెళ్ళిచేస్తే రోజుకొక్కసారయినా పోట్లాడుకు తీరుతారు. చూడు" అన్నాడు రంగారావు నవ్వుతూ

అసే మానవ నైజం మనం చేసింది తప్పని తెలిసినా, మనలాగే వాళ్ళందరూ ఇలాంటి తప్పులే చేస్తుంటారని సమర్థించుకోటంతో సంతృప్తి పడతాం.

సరాగమాల పోటీ 12

రూ 1260-00 ల బహుమతులు

ప్రసాద్ ఆర్టు పిక్చర్స్ — పల్లెటూరి బావ

పది బహుమతులు	480-00
నగదు బహుమతులు	150-00

జయప్రదా ఆర్టు పిక్చర్స్ — గాంధి పుట్టిన దేశం

పది బహుమతులు	480-00
నగదు బహుమతులు	150-00

ప్రవేశ రుసుము లేదు. టిక్కెట్లుముక్కలు, కత్తిరించిన కూపన్లు పంపనవసరం లేదు.

అతి సులభం, సినిమా సంగీతంపై మీ అమూల్య అభిప్రాయాలు నిర్మాతల దృష్టికి తీసుకు వస్తూ చక్కని బహుమతులు గెల్చుకొనటానికి మరొక అవకాశం.

మూడే నిబంధనలు.

1. పాటలను ప్రత్యేకంగా గమనిస్తూ పై చిత్రాలను చూచి సంగీత సాహిత్య సన్నివేశాల దృష్ట్యా మీకు బాగా నచ్చిన పాటయేదో ఏమీ నచ్చని పాటయేదో నిర్దుష్టంగా నిరూపిస్తూ మీ విమర్శ ఇన్‌లాండ్ కవరులో ఒక ప్రక్కనే వ్రాయండి.

2. ఒక కవరులో ఒక సినిమా సంగీతం గురించి మాత్రమే వ్రాయాలి. కవరు పైన సినిమా పేరు. దిగువ విలాసం ఇంగ్లీషులో వ్రాసి గడువులోగా చేరేటట్లు పంపాలి. కవరు వెనుక మీ పూర్తిపేరు. విలాసం వ్రాయాలి (మీ పిన్‌కోడ్ నంబరుతోసహా.)

8. ఇన్‌లాండ్ కవరు రెండవ పేజీలో (అంటే కవరు ఒంటి పొరను ఉండగా అడ్రసు వ్రాసే చోటుకి యెడమ ప్రక్క ఉండే జాగాలో) మీరు యింతకు ముందు నేను నడిపిన ఏ యే పోటీలలో గెలుపొందారో ఆ చిత్రాల పేర్లు వ్రాయాలి. ఇలా వ్రాస్తే అందిన బహుమతులే తిరిగి అందకుండా చూసుకో గలము.

పై వాటిలో ఏ ఒక్క నిబంధనా అతిక్రమించగూడదు.

ముగింపు తేదీ అక్టోబరు అయిదు. అక్టోబరు 15 వ తేదీకంతా నగదు మనియార్డరు ద్వారా, తక్కిన బహుమతులు (రూ. 48 00 విలువచేయు పుస్తకాలు, రికార్డులు.) రిజిస్టర్ పోస్టులో విజేతల కందగలవు. నవంబరు సంచికలో విజేతల జాబితా చూడవచ్చు.

V. A. K. RANGA RAO
2, SIXTH MAIN ROAD,
BHAKTAVATSALU NAGAR
MADRAS-600020.

గ్రామఫోన్ రికార్డ్ రివ్యూ:

ఈ నెల విడుదలలు

ఇతర రికార్డు కంపెనీలు తమ రికార్డులు అమ్మటానికి చిత్ర విజయాలపై ఆధారపడితే, పాలిడార్ కంపెనీ వారు తమ రికార్డుల అమ్మకం చిత్ర విజయానికై తోడ్పడాలనే సదుద్దేశంతో ముందుకుసాగుతున్నారు. సంగీతం బాగుంటే శ్రోతలూ, యెలావున్నా రికార్డు డీలర్లూ, నిర్మాతలూ ప్రోత్సహించ దగిన ప్రయత్నమిది.

"జోషిలా"లో ఉన్న తొమ్మిది పాటల్లో ఎనిమిది పాటలు పాలిడార్ వారు ఒక యల్.పి. రెండు ఇ.పి లు నాలుగు యస్.పి లలో విడుదల చేశారు.

సాహిర్ సాహిత్యం, ఆర్. డి. సంగీతం గల యీ పాటలు ప్రజాదరణ పొందగలవని రికార్డు వినీ, కొనీ, బిల్లు వ్రాసి చెప్పవచ్చు. మూడు పాటలు నాకు భేషుగ్గా వున్నవి. ఆశా వత్తుగా హైపెక్కిస్తూ పాడుతుండగా దేవానంద్ మాటలు కలిపిన 'షర్మానాయూఁ' ఒకటి. ఆశా-కిషోర్ల ప్రేమగీతం 'కుఛ్ భీ కరోనా' వినేవారిని ఏమైనా చేసెయ్యగలదు అదొకటి. మరొకటి కిషోర్-ఆశా ఆటవిక బృందం వెనుకరాగా ఆలపించిన 'దిల్ మై జో'.

ఆశా పాడిన 'కాంప్ రహా'లో వాద్యగోష్ఠి ఒక వికటమైన ఉద్రేకంతో ఊగించేస్తుంది. అలాగే సోలోలు రెండు 'జో బాత్' 'మెహఫిల్ మే'. ఒక తీరైన తీక్షైన సొగసు వీటి సొమ్ము. 'సోనాయాపా' పాడుతూ ఆశా పిచ్చెక్కిస్తుంది.

ఏయే రికార్డుపైన ఏ పాటలున్నాయో తెలుసుకోవాలంటె క్రింది అడ్రసుకి స్టాంపు వేసిన కవరు పంపండి. పూర్తి వివరాలు గల చక్కని కరపత్రం వెంటనే పంపగలను.

పాలిడార్ కొత్త ఇ.పి. విడుదల "అంధీ జవానీ" లో నాలుగు పాటలు (E. P. 2241 092). వీటికి రచన అసాద్ భోపాలి, సంగీతం ఉషా ఖన్నా. కిషోర్ పాడిన 'ఖుర్ ఖురీ' పాటలో కిషోర్ కంఠమేకాక వాద్యగోష్ఠి గమ్మత్తులూ ఆకర్షణలూ. 'ప్యార్ కే హోంట్' ఆశా పాడగా ఏ చేదాహం తీరునో హెచ్చునో అది మీ మనస్తత్వంపై ఆధారపడును. రెండవప్రక్క 'హాయ్ ఘుంఘట్' "ఆయా సీల్ గగన్ కే" ఎక్కడో విన్నట్టు వుంటాయి. అదే ఆ పాటలు ప్రజాదరణ పొందడానికి దోహదకారి కాగలదు.

ఇక ఓడియన్ విడుదలలు చెప్పుకోతగినవి "అంకాల రాముడు" "దేవుడు చేసిన మనుషులు" ఎల్.పి లు త్వరలో (?) రానాయట. వచ్చిన ఎస్.పి లలో మెచ్చుకోదగినవి యివి.

"కీమత్" లో రెండు (B. O E. 2653-54) పీటిలోవున్న నాలుగు పాటల్లో యీమధ్య లక్ష్మీకాంత్-ప్యారేలాల్ సంగీతంలో వినిపించని కొత్తదనం, వాద్య గోష్టిలో మెత్తదనం వినిపిస్తున్నవి. భానుమతి "విచిత్ర వివాహం" లో పాడిన (B O E 5411) 'శాంతము లేక' అందరికీ బాగా వుండగా రెండవ ప్రక్కనున్న 'అబ్బాయిలు అమ్మాయిలు' కొందరికే బాగావుంటుంది. 'రాముడే దేవుడు' పద్యం చేసిన సంగీతం వలన మ్యూజికల్ హిట్ కాగలదని నా నమ్మకం. ఒకే తోటలోన' యుగళగీతం— బాల శీల, 'రామా ఓ రామ' భక్తిగీతం - శీల కాస్త విన్నవాటిలాగే వున్నా, వింటానికి హాయిగా తేలికగా వున్నవి. మరొక యుగళ గీతం, నా కన్నీటా నవ్వుంది యింకా రావాలి.

అబ్‌లాస్ట్ "జగమే మాయ" లో హిట్ సాంగ్ 'జగమే మాయ' ([illegible] రాజు — [illegible]) విడుదలైనది (BOEC [illegible]) ఆనాడే ఆంధ్రదే[illegible] [illegible].

నేషనల్ అవార్డు గెలుచుకున్న "జిందగీ జిందగీ" హిందీ చిత్రంలో ఎస్. డి. బర్మన్ సంగీతం ఓడియన్ రికార్డులపై దొరుకుతున్నది. బ్రహ్మాండం. పంచె [illegible] సంగీ[illegible]

— సిద్ధార్థబంధు
C/o జ్యోతి.



పల్లెటూరి బావ

తెలుగు చలన చిత్ర ప్రేక్షకులకు ఎన్నో మంచి చిత్రాలందించి—వారి ఆదరాభిమానాలకు పాత్రుడయిన నిర్మాత అనుమోలు వెంకట సుబ్బారావు నిర్మించిన కొత్త చిత్రం పల్లెటూరిబావ. ఆగష్టు 15, స్వాతంత్ర్య దినోత్సవం రోజున విడుదలై ప్రజాభిమానాన్ని చూరగొని విజయవంతంగా ప్రదర్శింపబడుతున్న యీ చిత్రంలో పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు కొత్త తరహాపాత్రను పోషించారు. నాగేశ్వరరావు సరసన [illegible] నటించిన కథానాయకి లక్ష్మితోపాటు మరో కీలకమైన పాత్రలో [illegible] నటించింది. పసందైన సంభాషణల[illegible] [illegible] పాట [illegible] మాటలతో, టి చలపతిరావు మధుర సంగీతంతో, నయనానందకరమైన రీతిలో చిత్రీకరింపబడ్డ [illegible] తనంతో, ప్రేక్షకులనలరిస్తున్న యీ చిత్రానికి దర్శకులు కె. ప్రత్యగాత్మ.

జ్యోతి

మిష్టరీ

ఇద్దరూ వయసులో ఉన్నారు. ప్రేమించుకొన్నారు. పెళ్ళి చేసుకొన్నారు. అయితే వారి దాంపత్య జీవితం సుఖమయం కాలేదు, వారిద్దరి మధ్యా ఏ భేదాభిప్రాయాలో రావడం వల్ల ఇలా జరగకపోవడం విశేషం. ఇంతగా ప్రేమించి పెళ్ళి చేసుకొన్న భార్యకు శారీరకంగా దగ్గర కాలేకపోయాడు భర్త. అలా అని అతను నపుంసకుడేమీ కాడు. అదంతా ఓ మిస్టరీగా వుంది. ఆ మిస్టరీ ఏమిటో, ఆ కథ కమామీషూ అంతా న్యూవేవ్ చిత్రంగా పిలవదగ్గ శ్రీ కామేశ్వరీ ఎంటర్ ప్రైజెస్‌వారి చిత్రంద్వారా తెలుస్తుంది. 'వింతకథ'గా తయారవుతున్న యీ

జ్యోతి

చిత్రానికి యువదర్శకుడు పి. యస్. బోస్ దర్శకత్వం వహిస్తున్నారు. వి. చక్రధరరావు నిర్మించే యీ చిత్రంలో కృష్ణ వాణిశ్రీ నాయికానాయకులు. మాటలు ముళ్ళపూడి వెంకటరమణ, పాటలు ఆరుద్ర, వేపులపల్లి, సంగీతం పుహళేంది.

సాహసే లక్ష్మి

విజయం సాహసవంతుల్నే వరిస్తుంది. సాహసులకు ఎప్పటికీ [illegible]లేదు. ఏ రంగానికైనా యీ సత్యం వర్తిస్తుంది. చిత్రరంగానికైనా సరే. శేఖర్ కి దైన్స్ వారు [illegible] తప్పక [illegible] తారు. ప్రయోగాత్మక చిత్రమైన చేతనా (హిందీ) ఆధారంగా ఈ సంస్థ తీస్తున్న చిత్రం నిజంగానే ఓ సాహస ప్రయత్నమే.

కథను ప్రేక్షకులెలా స్వీకరిస్తారోనని ఆలోచించవలసినంత 'కాంట్రవర్షియల్'గా వున్న కథను ఎన్నుకోవడమేగాక కొత్త హీరోతో (ప్రసాద్ బాబు) తలపెట్టిన ఈ సాహస ప్రయత్నంలో భాగమే నటి లీలా రాణిని కథానాయిక పాత్రకు ఎన్నుకోవడం. యీ రచన, సాహస చిత్రానికి జి. కె. మూర్తి దర్శకులు. చిత్రం పేరు గీత.

ఊర్వశికి శారద ఓడదు.

ఊర్వశి శారదకు ఊర్వశి బిరుదు లభించింది మరోసారి, అయితే కౌముదీ దద్దిగారన్నట్టు ఇది ఊర్వశికే శారద ఓదు అని చెప్పదగినంత విశేష విషయం. అద్భుత నటనాకౌశల్యాన్ని నిండుగా కలిగివున్న శారదకు రెండోసారి ఊర్వశి బిరుదు లభించిన సందర్భంలో మద్రాసులోని సినిమా ప్రముఖులందరూ హృదయపూర్వకంగా అభినందించారు.

జర్నలిస్టు, మమతా క్రియేషన్స్ అధినేత వాసిరాజు ప్రకాశం ఆధ్వర్యంలో హీరో శోభన్‌బాబు అధ్యక్షతన సత్కార సభ సవేరా హోటల్‌లో జరిగింది, ఆ సభలో ప్రసంగించిన శారద ఆనందాతిరేకంతో కన్నీరు కార్చి, తన నింతగా అభిమానించి, అభినందిస్తున్న వారికి కృతజ్ఞతలు తెలిపింది.

ఊర్వశి ఊర్వశి శారదకు తెలుగు చలన చిత్ర నటీనట సమాఖ్య (తెలుగు ఫిలిం ఆర్టిస్ట్స్ అసోసియేషన్) వారు ఘన సన్మానం చేశారు. నటి శ్రీమతి సావిత్రి

జ్యోతి

అధ్యక్షతన జరిగిన యీ సభను నిర్వహించిన బాధ్యత పూర్తిగా నటీమణులే స్వీకరించటం విశేషం. ఒకరి తర్వాత ఒకరుగా ఊర్వశి శారద మరోసారి ఊర్వశి కాందటం ఖాయమన్న ఆశాభావాన్ని వ్యక్తపరుస్తూ, శారద సాధించిన విజయాన్ని శ్లాఘిస్తూ ప్రసంగించారు. ఆ సందర్భంలో ప్రసంగించిన నటి చంద్రకళ మళయాళ చిత్ర నిర్మాతలు పెట్టుబడి పుష్కలంగా లేని కారణాన, వారు మొరడు మనయోగించి చిత్రాలు తియ్యటం వల్లనే వారికీ అవార్డుల విజయాలు లభిస్తున్నాయేమో అనిపిస్తుంది.' అన్నారు.

'నటినిగాని నటుడ్నిగాని వారికిగల గొప్పతనాన్ని వారు తెచ్చుకొన్న ఎవార్డులతో కొలవకూడదు. ఈ ఊర్వశి ఎవార్డు భారత్ ఎవార్డులు ఎప్పుడో ప్రారంభమై వుంటే, నాటి కళాకారులు, నన్నింకగా అభినందిస్తున్న యీ నటీ నటులలో అందరికీ తప్పక వచ్చి వుండేవి అంటూ ఊర్వశి శారద తనకు జరిగిన సన్మానానికి సమాధానం చెబుతూ, తన విజయానికి ముఖ్య కారకులయిన తన తల్లికి, తన భర్త హీరో చలంగారికీ కృతజ్ఞతలు తెలుపుకుంది సందర్భంలో శ్రీమతి శారద.

ఆనాటి సమమంలు మారాలిలో శారద పాత్రను మరిచిపోని ఈనాటి 'శారద'లో శారద పాత్రను మరవలేని ప్రేక్షకులూ అనుకొంటున్నారు శారద 'ఊర్వశి' జ్యోతి



ఊర్వశి శారద

సాధించడం 'లక్ ఆఫ్ స్ట్రోక్' కాదూ- తనకున్న టాలెంటే తప్ప అదృష్టకారణం మనీ, రెండో సారి ఊర్వశి బిరుదు పొందిన శారద మరోసా. యీ విజయాన్ని సాధించడం మాత్రం ఏమిటి విశేషం? అని

నష్ట జాతకిలా?

సంఘాన్ని పట్టి పీడిస్తున్న మూఢాచారాల కారణంగా ఎన్ని జీవితాలు బలి అవుతున్నాయో, ఎంతమంది వ్యక్తులు చిత్రహింసలకు గురి అవుతున్నారో లెక్క లేదు. మంచి మనసుతో ఇతరులకు మంచే తలపెట్టినా వారిచేత యీసడించబడే వ్యక్తులు నిజంగా ఎంత దురదృష్టవంతులు? అటువంటి దురదృష్టవంతురాలే 'విశాలి' దేవీశంకర్ పిక్చర్ వారి నిర్మించబడ్డ విశాలి' చిత్రంలో కథానాయికగా రెండు సార్లు ఊర్వశి శారద నటిస్తోంది. కష్టంగా, బలహీనత, ఉమ్మాప్రభ,



"మాయదారి మల్లిగాడు'లో
మంజుల, కృష్ణ

నీ వరలక్ష్మిలతోపాటు కొత్త హీరో శ్రీధర్ కూడా యీ చిత్రంలో వున్నారు కమిరిశ జానకి నవల 'ఏకాలి' ఆధారంగా, ఆత్రేయ (మాటలు పాటలు) పుహళేంది (సంగీతం) ఒకిటినేని సంజీవి (ఎడిటింగ్ దర్శకత్వం) తెరవెనుక తారలుగా ఉన్న యీ చిత్రానికి నిర్మాతలు కె రామమోహనరావు, వి అప్పారావు నిర్వహణ ఉత్తికొండ గోపాలరావు, తారకరామా వారు పంపిణీదారులు

ఇదీ లోకం

మానవుల్లో పై పై నాగరికతలు పెరుగుతున్నకొలదీ మానసికంగా అనాగరికులవుతున్నారు సింపిల్ లివింగ్ అండ్ హైథింకింగ్ కావాలనుకొని విజ్ఞులు కోరుకొంటుంటే అసాధారణమైన జీవన విధానాల్లో, సంకుచిత మనస్తత్వం పెరిగిపోతోంది మానవుల్లో స్వార్థం పెచ్చు పెరిగి, మనిషిలో మానవత్వం సమాధి అవుతోంది ఈ లోకాన్ని అవలోకిస్తే 'ఇదా లోకం' అనేంత ఆశ్చర్యకరంగా, భయం కల్గించే విధంగా మార్పు చెందుతోన్నట్లు కన్పిస్తోంది అలా కన్పించేదాన్నే ఇదిగో ఇదీ లోకం' అని చూపుతున్నారు 'ఇదా లోకం' నిర్మాతలు వి ఆర్ యాశేంద్ర, పి భక్తరావులు వారి ప్రయత్నానికి శోభన్‌బాబు నాగభూషణం, చంద్రమోహన్, అల్లు రామలింగయ్య, శారద ఆరతి సుమ- కె యస్ ప్రకాశరావు (దర్శకత్వం) ఆదివిష్ణు (మాటలు), చక్రవర్తి (సంగీతం), భట్జీ (కథ, నిర్వహణ) లక్ష్మీఫిలిమ్స్ (పంపిణీదారులు) చేయూతనిస్తున్నారు

శారద చిత్రం శత దినోత్సవం

మదరాసు అశోకా హోటల్ లాన్స్‌లో అతి వైభవంగా జరుపబడిన శారద' శత దినోత్సవానికి జస్టిస్ రాంప్రసాద్ అధ్యక్షత వహించారు ఆ చిత్రంలోని నటి

జ్యోతి

టులూ, షెక్స్‌పియర్లు వేదిక నలంకరించిన ఆ ఉత్సవంలో కళాకారులకు నటి శిరోమణి సావిత్రి "మోమెంటోస్" అందజేశారు. చమత్కారంగా చలోక్తులు విసురుతూ డా. సి. నారాయణరెడ్డి నిర్వహించిన ఈ కార్యక్రమంలో వక్తల ప్రసంగాల పిమ్మట నిర్మాతలు రాఘవరావు, క్రాంతి కుమార్‌లు చిత్రం విజయవంతం కావడానికి సహకరించిన వారందరికీ తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

తెలుగువారి హిందీ చిత్రాలు

తెలుగు, తమిళ భాషల్లో విజయ ఢంకా మోగించిన "ప్రేమనగర్" చిత్రాన్ని హిందీలో నిర్మిస్తున్నారు నిర్మాత రామానాయుడు. రాజేష్‌ఖన్నా, హేమమాలిని హీరోహీరోయిన్లుగా నటించే యీ చిత్రం చిత్రీకరణ ఇటీవలే ప్రారంభమయింది.

పింజల నాగేశ్వరరావు, పి యస్ ఆర్ పిక్చర్స్ పతాకం క్రింద "దోంగ్ దోరాస్తే" చిత్రాన్ని కె యస్ ఆర్ దాస్ దర్శకత్వంలో నిర్మిస్తున్నారు. అనిల్ ధవన్, అరుణాఇరానీ నటిస్తున్న యీ చిత్రంలో తెలుగు తారలు జ్యోతిలక్ష్మి, రమాప్రభ ఉన్నారు. ఈ హిందీ చిత్రానికి సంగీతం తెలుగు సత్యం.

వారసురాలు

హరికృష్ణా ఫిలింస్ విజయనిర్మల, రామకృష్ణ, ఎస్ వి రంగారావు, నాగేష్, త్యాగరాజు, ధూళిపాళ, రావికొండలరావు,



"అందాల రాముడు"లో నాగేశ్వరరావు లత

జూ॥ కాంచన మొదలగు వారి సహకారంతో ఎడిటర్ బి హరినారాయణ దర్శకత్వంలో నిర్మించిన చక్కని సాంఘిక చిత్రం 'వారసురాలు' త్వరలో విడుదల కాబోతుంది. మాటలు, పాటలు గోపి, సంగీతం యం యస్ శ్రీరాం, కర్త, నిర్మాత బి వి కృష్ణమూర్తి.

సంక్షిప్త సమాచారమ్

- శ్రీరామకృష్ణా ఫిలింస్ కృష్ణంరాజు, శారద నాయకి నాయకులుగా నిర్మి



"మైనరు బాబు"లో లీలారాణి, అంజలి, వాణిశ్రీ.

స్త్రీ చిత్రా కి పూనా ఫిలిం అండ్ టెలివిజన్ ఇన్స్టిట్యూట్‌లో శిక్షణ పొందిన శ్రీ రామిరెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. నిర్మాతలు యమ్. రామకృష్ణారెడ్డి, బి. నరసింహారావు.

ముకుంద్ మూవీస్ పతాకం క్రింద జి. వి. సంజీవరావు, వి. నరసింహారావులు "బాబులు" అనే బాలుడు కథానాయకుడిగా ఓ బాల భక్తుని చరిత్ర గాథను తెరకెక్కిస్తున్నారు.

టి. కృష్ణ నిర్మించే "మనుషులు మట్టి బొమ్మలు" చిత్రానికి టి. భాస్కర్ దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రాంజలి పిక్చర్స్ బ్యానర్ పై నిర్మించబడుతున్న యీ చిత్రంలో హీరో కృష్ణ, హీరోయిన్ జమున. జూలై పదమూడున ప్రారంభమైన యీ చిత్రం ఇరవైమూడు రోజుల్లో పదమూడు రీళ్ళ (మూడు పాటలతోసహా) తయారైంది.

• ప్రముఖ నిర్మాత దర్శకుడు తాతినేని ప్రకాశరావు, కథ స్క్రీన్‌ప్లే తనే చేపట్టి కృష్ణ విజయనిర్మలలు ప్రధాన పాత్రలో అనిల్ ఆర్ట్స్ పతాకం క్రింద నిర్మించే చిత్రంలో రంగారావు గుమ్మడి, సావిత్రి కూడా ఉన్నారు. సంగీతం టి. చలపతిరావు.

తొలి చిత్రంతో బాక్సాఫీస్ దర్శకు

జ్యోతి



"ఇంటి దొంగలు" లో జమున, కృష్ణ రాజా.

పేరు పొందిన దాశరథి నారాయణరావు కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం చేపట్టి, బాల్సాపిస నిర్మిత రాఘవ ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ నిర్మించే "సంసార-సాగరం" చిత్రాన్ని రసభరితంగా తయారు చేస్తున్నారు. ఆక్టోబరు నాటికి విడుదల చేయడానికి సిద్ధం చేయబడుతున్న చిత్రమిది.

పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు, మంజుల ప్రధాన పాత్రలలో మాధవీ కంబైన్స్ నిర్మాతలు రాజేంద్రప్రసాద్, సుబ్బారావులు నిర్మించే నూతన చిత్రానికి తాతినేని రామారావు దర్శకుడు.

మనువు - మనీ - మనిషి

డబ్బుకి మనిషికీ మధ్యగల అంతరం పెరిగిపోయి కలిసిన నిండు మనసుల మనుషుల మధ్య మనువు జరగటానికి సాధ్యపడని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మనిషికీ, మనిషికీ, డబ్బుకీ మధ్య ఏర్పడిన సంఘటనలతో ఓ రసవత్తరమైన కథ ఎంచి దర్శక నిర్మాత ఒప్పించడి. మనువు - మనసు పేర సౌందర్యశ్రీ ప్రొడక్షన్స్, ప్రకాష్, చంద్రమోహన్, రెంగి, రమణారెడ్డి, చంద్రకళ, కృష్ణకుమారి, విజయలలిత, అనితలతో నిర్మించబడి విడుదలకు సిద్ధమౌతున్న ఈ చిత్ర నిర్మాత పి. శ్రీనివాసరావు.

పుస్తక సమీక్ష:

మళ్ళీ వెలుగు

(వచన కవితా కావ్యం)

రచన: శీలావీర్రాజు

సాహిత్యంలో నూతన ప్రయోగాలు రావాలి. ఎప్పటికప్పుడు 'రీసెర్చ్' చేస్తూ పోవాలి రచయితలు. 'ఎన్నాళ్ళీ ఒకేరకపు' అనే భావం పాఠకులలో రాకముందే కొత్త ప్రయోగాలతో పాఠకులను చేరుకోవాలి. ఈ ధ్యేయంతోనే పుట్టిన వచన కవితనెందరో చేపట్టారు. అయితే పదిహేనేళ్ళ క్రితం వచన కవితలో వచ్చినన్ని ప్రయోగాలు ఇప్పుడు రాకపోవడంవల్లనే ఈ సాహిత్య ప్రక్రియ బహుముఖ వికాసం పొందడం జరగలేదంటారు 'మళ్ళీ వెలుగు' రచయిత (కవి). 'హైడ్ పార్క్' ఉపన్యాసంగా కాక తను స్వయంగా ప్రయోగాత్మకంగా ఒక కావ్యం రాసి ఆ కావ్యానికి ముందుమాటలో ఈ అభిప్రాయాన్ని వ్యక్తపరచడం గమనార్హం, అయినను కావ్య శూరుడిగా చెప్పవచ్చు. అంతేగాదు ఈ రచనతో రచయిత కావ్యశూరుడు కూడా అయ్యారు.

ఒకరోజులో పట్టణంలో వివిధ రకాలైన వ్యక్తుల సాంఘిక జీవనం, కరకలపత్తు(?) ఎన్నో వ్యక్తుల ప్రవృత్తులు, వారివారి సరదాలు, వారివారి కష్టాలు, ఇంకా ఇంకా ఎన్నో... వేయి కళ్ళతో వెతికిపట్టి వ్యక్త రూపంలో పెట్టి చూపించారు రచయిత.

ఉషస్సు ఉత్సాహానికీ, ఉదయం చైతన్యానికీ, సాయంత్రం ఆకర్షణకు, సంధ్య పతనానికీ, రాత్రి పాపానికీ, అర్ధరాత్రి జడత్వానికీ చిహ్నాలుగా వర్ణించిన యీ కావ్య రచయిత వ్యక్తీకరించిన అభిప్రాయాలన్నిటితోనూ అందరూ ఏకీభవించలేకపోవచ్చు. కాని అన్నిటితో ఎక్కువమందీ, కొన్నిటితో అందరూ ఏకీభవించగలరు.

అయితే ఉన్న కఠోర పరిస్థితులు కళ్ళముందు కరిగి చివరన పరిస్థితులు మారతాయనీ, ఇక్కడ మళ్ళీ వెలుగు వస్తుందనీ, చైతన్యం నిండుగా పొర్లి ప్రవహిస్తుందనీ 'ఆశ' పడుతున్న రచయిత శీలా వీర్రాజుగారిని 'టూమచ్ ఆప్టిమిస్ట్' అనాలి. సముద్రం మధ్యలో ఉండి గట్టును చూసే ప్రయత్నం చేస్తున్నారాయన. విపరీతంగా ఎల్లెడలా విస్తరించిన ఈ సమాజంలో మంచి మానవత్వం కనిపించడం ఎండమావులకోసం పరుగెత్తడం వంటిదనయినా.... రచయిత పాఠకులలో 'నిరుత్సాహాన్ని' ఇంజెక్ట్ చేయకూడదు గనుక కూడు లేక చస్తున్న ప్రజలకు పరిస్థితులు బాగుపడతాయని శతాబ్దాల తరబడి పదునుగా వాగ్దానం చెయ్యగల రాజకీయ నాయకుడి పాత్రనే వహించారేమో.

['మళ్ళీ వెలుగు' ప్రచురణ. యువభారతి 5, కింగ్స్ వే, సికింద్రాబాదు. వెల: 4 రూపాయలు]

—సత్యం

Edited & Published by V. Leelavaty Raghavaiah, 7-A, Sivaii Street Madras-17 and Printed by B. V. Narasimha Rao, at Sri Krishna Chitra Printers 7, Nageswara Rao Road, Madras-17

Regd No. 86



RADHA OFFSET PRESS, Madras 13